



మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162






ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 298 | శనివారం 25 -10 -2025 | పేజీలు : 12 | వెల-3






# మృత్యు (బస్సు) జ్వాల

## గాఢ నిద్రలోనే 20 మంది సజీవ దహనం

కర్నూలు కంట కన్నీరు - 'వేమూరి కావేరి' ట్రావెల్స్‌లో ఘోరం - అగ్ని కీలల్లో కుటుంబాలు చిక్కు!

అర్ధరాత్రి హఠాత్తుగా మంటలు - 21 మంది క్షేమం డ్రైవర్‌పై నిర్లక్ష్యం కేసు



నందిపత్రిక కర్నూలు బ్యూరో

వివరాలు 2లో

## త్వరలోనే ఫ్రీహోల్డ్‌కు స్వేచ్ఛ



నిషేధం నుంచి భూములకు విముక్తి

మంత్రివర్గ ఉపసంఘం కీలక చర్చ

వచ్చే సమావేశంలో

అధికారిక నిర్ణయం

భూ కేటాయింపు విధానంలో

కీలక మార్పులు

ఇకపై ఇచ్చేది లీజు ప్రాతిపదికనే


వక్ఫ్‌అధికారులపై మంత్రుల ఆగ్రహం

భూములు అమ్మాలన్న ప్రతిపాదన

తిరస్కరణ

2లో

# తెలుగు జాతిని ప్రపంచంలో నెంబర్ 1 చేస్తా..



యూఏఈ పర్యటనలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, గల్ఫ్ దేశాల్లోని తెలుగు ప్రజలతో ఆత్మీయంగా సమావేశమయ్యారు. తన పర్యటనలో చివరి కార్యక్రమంగా దుబాయ్‌లోని లీ మెరిడియన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన 'తెలుగు డయాస్పోరా' సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. యూఏఈ, సౌదీ అరేబియా, కువైట్, ఓమన్, బహ్రెయిన్, ఖతార్ వంటి గల్ఫ్ దేశాల నుంచి ప్రవాసాంధ్రులు, తెలుగు ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సభకు మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డి, ఏపీ ఎన్నార్టీ చైర్మన్ వేమూరి రవి తదితరులు హాజరయ్యారు. అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. "ప్రపంచంలో తెలుగు జాతికి తిరుగే లేదు.

దుబాయ్‌లో ఘనంగా తెలుగు డయాస్పోరా కార్యక్రమం

భారీగా తరలివచ్చిన గల్ఫ్ దేశాల ప్రవాసాంధ్రులు

తెలుగు జాతిని ప్రపంచంలోనే నెంబర్ 1గా నిలుపుతామన్న చంద్రబాబు

గతంలో హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్.. ఇప్పుడు విశాఖకు గూగుల్ అని వెల్లడి

ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే లక్ష్యమని ఉద్ఘాటన

2లో



## పవన్ కల్యాణ్‌తో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమావేశం

మంగళగిరిలోని క్యాంప్ కార్యాలయంలో భేటీ

2లో

దాదాపు రెండు గంటల పాటు సమావేశమైన పవన్, రంగనాథ్

మర్యాదపూర్వక భేటీ అని పవన్ కల్యాణ్ కార్యాలయం ప్రకటన



## ఏపీకి తుపాను ముప్పు...



బంగాళాఖాతంలో అల్పపీడనం

సోమవారానికి తుపానుగా మార్పు

సన్నద్ధతపై అధికారులతో

హోంమంత్రి వంగలపూడి అనిత

ఉన్నతస్థాయి సమీక్ష

రానున్న రోజుల్లో ఏపీకి అతి భారీ

నుంచి అత్యంత భారీ వర్షాల

హెచ్చరిక ప్రాణనష్టం జరగకుండా

పటిష్ట చర్యలు చేపట్టాలని

అధికారులకు ఆదేశం

2లో

## కిక్కు లక్కు ఎవరికో ?



- జిల్లాలో 1,381 దరఖాస్తుల ద్వారా ఆదాయం రూ.41.43 కోట్లు
- 2023-25లో 2,036 దరఖాస్తులు.. రూ.40.72 కోట్ల ఆదాయం
- రూ.3 లక్షల దరఖాస్తు ఫీజుతో సిండికేట్‌గా మారిన ఆశావహులు
- సిరిసిల్ల, వేములవాడ, ఎల్లారెడ్డిపేట వైన్స్‌లకుఅధిక దరఖాస్తులు

2లో

# మీ పెట్టుబడికి మాదీ పూచీ

ఒకసారి ఏపీతో చేతులు కలిపాక

మీ ప్రాజెక్టు మాదే: లోకేశ్

అన్ని దశల్లో నిరంతరం పర్యవేక్షిస్తాం

16 నెలల్లో పది లక్షల కోట్ల పెట్టుబడులు

2047కి గ్లోబల్ పవర్ హౌస్‌గా ఏపీ

వచ్చే జనవరి నుంచి అమరావతిలో

క్వాంటమ్ కంప్యూటర్ సేవలు

ఆస్ట్రేలియా పర్యటనలో మంత్రి వెల్లడి

ఆంధ్రప్రదేశ్ స్టార్టప్ రాష్ట్రమని మంత్రి లోకేశ్ అన్నారు. ఇక్కడ పెట్టుబడులు పెట్టేవారికి సంపూ ర? భరోసా ఇచ్చారు. పారిశ్రామికవేత్తలు ఒకసారి తమతో చేతులు కలిపాక.. ప్రాజెక్టు ప్రతిపాదనలు తమవిగా భావించి అనుమతులివ్వడం సహా.. ఉత్ప త్తి ప్రారంభమయ్యేదాకా సహకారం అందిస్తూ ఉం టామని భరోసా ఇచ్చారు.

-మిగతా2లో

# రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

మృతుల కుటుంబాలకు కేంద్రం పరిహారం రూ.2 లక్షలు

మరో 5 లక్షలు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

క్షతగాత్రులకు 2 లక్షల చొప్పున సహాయం



కర్నూలు బస్సు ప్రమాద ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, తెలంగాణ గవర్నర్ జిషు?దేవ్ వర్మ తీవ్ర దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు. 19 మంది సజీవ దహనమవడం అత్యంత బాధాకరమన్నారు. మ ృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాద మ ృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేలు అందజేయనున్నట్టు ప్రధానమంత్రి కార్యాలయం ప్రకటించింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులు కూడా ప్రమాదం పట్ల విచారం వ్యక్తం చేశారు. బస్సు ప్రమాద ఘటనలో మ ృతి చెందిన ఏపీకి చెందిన ఆరుగురికి సంబంధించి ఏపీ ప్రభుత్వం రూ.5లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది. క్షతగాత్రులకు రూ.2 లక్షలు ప్రకటించింది. అలాగే, తెలంగాణకు చెందిన మ ృతుల కుటుంబాలకు ఆ రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించనున్నట్లు ఆ రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. క్షతగాత్రులకు రూ.2 లక్షల పరిహారాన్ని అందించనున్నట్టు వెల్లడించారు.

# మృత్యు 'బస్సు' జ్వాల

## గాఢ నిద్రలోనే 20 మంది సజీవ దహనం







కర్నూలు జిల్లాలో శుక్రవారం తెల్లవారుజామున నిద్రలో ఉన్న ప్రయాణికులకు చితి మంటలు స్వాగతం పలికాయి. చిన్నటేకూరు వద్ద జాతీయ రహదారిపై జరిగిన ఘోర అగ్ని ప్రమాదం రాష్ట్రంలో పెను విషాదం నింపింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న 'వేమూరి కావేరి ట్రావెల్స్'కు చెందిన వోల్వో ఏసీ బస్సు మ ృత్యు జ్వాలల్లో చిక్కుకుని బూడిదైపోయింది. బస్సులో ప్రయాణిస్తున్న మొత్తం 41 మందిలో... 20 మంది ప్రయాణికులు గాఢ నిద్రలోనే సజీవ దహనమయ్యారు. ఈ హ ృదయ విదారక ఘటన యావత్ దేశాన్ని దిగ్ర్భాంతికి గురిచేసింది.

**ప్రమాదానికి దారి తీసిన ఆ ఒక్క నిమిషం!** తెల్లవారుజామున సుమారు 3.30 గంటల ప్రాంతంలో (బస్సు నెం: %బ్రా 2ౌ% 9490) బస్సు వేగంగా వస్తుండగా, చిన్నటేకూరు వద్ద ఒక్కసారిగా రహదారిపై ఉన్న బైక్‌ను ఢీకొట్టింది. ఈ ఢీకొన్న ప్రభావంతో బైక్ బస్సు ముందు భాగానికి, ఇంజిన్ కిందకు దూసుకెళ్లింది. ఫలితంగా డీజిల్ ట్యాంక్‌కు తగలడంతో క్షణాల్లో ఇంజిన్ భాగంలో మంటలు చెలరేగాయి. ఇది ఏసీ బస్సు కావడంతో, పక్కనే ఉన్న ఫోమ్, ఇతర వస్తువులకు మంటలు వేగంగా అంటుకుని, నిమిషాల వ్యవధిలోనే బస్సు అంతటా వ్యాపించాయి.

భయానకమైన ఈ సమయంలో బస్సులో ఉన్న ప్రయాణికులు ఆదమరిచి నిద్రిస్తున్నారు. వారికి అప్రమత్తం అయ్యే అవకాశం దక్కలేదు. బస్సు డోర్లు, కిటికీలు లాక్ అయి ఉండటం, వేగంగా పొగ కమ్ముకోవడంతో లోపల చిక్కుకుపోయిన వారు ప్రాణాల కోసం ఆర్తనాదాలు చేస్తూనే మృత్యువాత పడ్డారు.

**ఎమర్జెన్సీ డోర్ కాపాడింది: 21 మంది క్షేమం** ప్రమాదం జరిగిన వెంటనే మేల్కొన్న కొందరు ప్రయాణికులు, బస్సు డ్రైవర్, క్లీనర్ సహాయంతో ఎమర్జెన్సీ డోర్ ద్వారా బయటపడ్డారు. మరికొంత మంది సాహసించి కిటికీ అద్దాలు పగలగొట్టి మంటల నుంచి తప్పించుకున్నారు. ఈ విధంగా మొత్తం 21 మంది క్షేమంగా బయటపడగలిగారు. కర్నూలు కలెక్టర్, డీఐజీ కోయ ప్రవీణ్ ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. "క్షేమంగా బయటపడిన 21 మందిని వెంటనే కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాము. వారికి చికిత్స అందిస్తున్నాం" అని డీఐజీ తెలిపారు.

**గుర్తుపట్టలేనంతగా కాలిపోయిన మ ృతదేహాలు** అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేసరికి బస్సు ఉక్కు చట్రంలా మారింది. బస్సు నుంచి 20 మ ృతదేహాలను వెలికితీశారు. వీటిలో 14 మ ృతదేహాలను మాత్రమే ప్రాథమికంగా గుర్తించగలిగారు. మిగిలిన ఆరు మ ృతదేహాలు పూర్తిగా కాలిపోవడంతో వాటిని గుర్తించడం కష్టంగా మారింది.

**ఒకే కుటుంబంలో నలుగురు దుర్మరణం:** మ ృతులలో నెల్లూరు జిల్లా వింజమూరు ప్రాంతానికి చెందిన ఒకే కుటుంబంలోని నలుగురు (గొల్ల రమేష్, అనూష, మన్విత, మనీష్) ఉన్నట్లు బంధువులు గుర్తించి బోరున విలపించారు. ఈ ద ృశ్యం అక్కడి వారిని కలచివేసింది. క్ర.సం. ఎ ప్రయాణికుల పేరు ఎ వయస్సు ఎ

ఎ 1 ఎ గొల్ల రమేష్ ఎ 35 ఎ
ఎ 2 ఎ అనూష ఎ 30 ఎ
ఎ 3 ఎ మన్విత ఎ 10 ఎ
ఎ 4 ఎ మనీష్ ఎ 12 ఎ

**పోలీసుల దర్యాప్తు - నిర్లక్ష్యంపై కేసు** బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బస్సు డ్రైవర్, బైక్ డ్రైవర్ ఇద్దరూ మద్యం సేవించి ఉన్నారా అనే అంశాన్ని పరిశీలిస్తున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన బస్సు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేశారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స, మ ృతుల బంధువులకు వివరాల కోసం అధికారులు కంట్రోల్ రూమ్ నంబర్లను ఏర్పాటు చేశారు.

# మీ పెట్టుబడికి మాదీ పూచీ

శుక్రవారం ఆస్ట్రేలియా పర్యటన చివరి రోజు.. ఆరో రోజున ఆయన మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియా-ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులతో సీఐఐ పార్ట్‌నర్‌షిప్ సమిట్ రోడ్‌షో నిర్వహించారు. ఆస్ట్రేలియా ట్రేడ్ ఇన్వెస్టిమెంట్ కమిషన్ ఎగ్జిక్యూటివ్‌లతో సమావేశమయ్యారు. విశాఖలో వ చ్చే నెల 14, 15 తేదీల్లో నిర్వహించే పెట్టుబడుల భాగస్వామ్య సదస్సుకు తరలిరావాలని పారిశ్రామికవేత్తలకు పిలుపిచ్చారు. ఎడ్యుకేషన్‌పై జరిగిన రౌం డ్ టేబుల్ భేటీకీ హాజరయ్యారు. మెల్‌బోర్న్ క్రికెట్ స్టేడియంను సైతం సందర్శించి.. క్రికెట్ విక్టోరియా అసోసియేషన్ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఆయా సందరాభ్లో లోకేశ్ మాట్లాడారు. ఏదైనా సం స్థ నుంచి పరిశ్రమ ఏర్పాటుకు ప్రతిపాదన వచ్చిన వెంటనే ఒక వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేస్తామని.. ఆ ప్రాజెక్టుకు సంబంధించిన అధికారులు, నాయకుల తో ప్రతిరోజూ మెసేజ్‌ల ద్వారా సంప్రదింపులు జరుపుతూనే ఉంటామని తెలిపారు. ప్రాజెక్టు స్థితిగతుల ను అనుక్షణం తెలుసుకుంటామన్నారు. ఉదాహరణకు ఆతిథ్య సేవల రంగంలో ఈ రోజు ఉదయం ఒ క కంపెనీకి భూ కేటాయించాల్సి ఉంటే.. సంబంధిత ఫైలు ఎక్కడ ఉంది.. క్లియరెన్సుకు ఎంత సమయం పడుతుంది.. అనే వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటామని వెల్లడించారు. నిర్దేశించిన సమయం కంటే ముందుగానే అనుమతులన్నింటినీ ఇచ్చేస్తామ ని చెప్పారు. ఇచ్చిన హామీని అమలు చేయడం తమకు చాలా ముఖ్యమని స్పష్టం చేశారు. 16 నెలల్లోనే రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. సుదీర్ఘ పాలనానుభవం కలిగిన సీఎం చంద్రబాబు నాయకత్వం వల్లే ఇది సాధ్యమైందని తెలిపారు. రాజధాని అమరావతిలో క్వాం టమ్ కంప్యూటర్ సేవలు వచ్చే ఏడాది జనవరి నుంచి అందుబాటులోకి వస్తాయని ప్రకటించారు.

**విజనరీ నేత ృత్వంలో..** విజనరీ సీఎం చంద్రబాబు సారథ్యంలో ఏపీ అభివ ృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. ఇక్కడ ఏరోస్పేస్, రక్షణ, రేవులు, ఫార్మా, బయోటెక్నాలజీ, పర్యాటకం వంటి రంగాల్లో పెట్టుబడులకు మంచి అవకాశాలున్నాయి. విశాఖ ఇన్నోవేషన్ డేటా హబ్‌గా తయారవుతోంది. భారత్‌లో పెట్టుబడుల గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకోండి. దీనికి 3 కారణాలున్నాయి. మా రాష్ట్రంలో అనుభవం కలిగిన దార్శనిక నాయకత్వం ఉంది. కేంద్రం సహకారం కూడా ఉం ది. ఏపీలో 50 శాతం మంది ఎమ్మెల్యేలు కొత్తగా ఎన్నికైనవారే. 25 మంది మంత్రుల్లో 17 మంది కొత్తవారు. రాష్ట్రాన్ని అగ్రపథాన నిలిపేందుకు మేమంతా కష్టపడుతున్నాం. క్రికెట్ విక్టోరియా ఏపీలోనూ క్రికె ట్ అకాడమీని నెలకొల్పాలి. ఉమ్మడి శిక్షణ శిబిరాలు, మ్యాచ్‌ల నిర్వహణపై ద ృష్టి సారించాలి.

**గూగుల్ రాక వెనుక..13 నెలల కష్టం**

**సంస్థ ప్రతినిధులు వచ్చినప్పుడు నేనే స్వయంగా వెళ్లి స్థలం చూపించా: లోకేశ్** విశాఖకు గూగుల్ డేటా సెంటర్ రావడం వెనుక 13 నెలల కష్టం దాగి ఉందని మంత్రి లోకేశ్ వెల్లడించారు. గూగుల్ సంస్థ ప్రతినిధులు రాష్ట్ర పర్యటనకు వచ్చినప్పుడు.. తానే స్వయంగా వెళ్లి ప్రాజెక్టు స్థలాన్ని చూపించానని సీఐఐ రోడ్‌షోలో చెప్పారు. 'నేను వారి కార్పొరేట్ కార్యాలయానికి వెళ్లి.. ఎందుకు రాష్ట్రంలో గూగుల్ డేటా సెంటర్ పెట్టాలో వివరణాత్మకంగా తెలియజేసి నచ్చజెప్పాను. తర్వాత గూగుల్ నాయకత్వం సీఎం చంద్రబాబుతో సమావేశమైంది. ఈ సందరరేగా కేంద్ర ప్రభుత్వ విధానాల్లో కొన్ని మార్పుచేర్పులు సూచించింది. వెంటనే చంద్రబాబు వాటిపై ప్రధాని మోదీతో, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో, కేంద్ర ఐటీ-ఎలక్ట్రానిక్స్ మంత్రి అశ్వినీ వైష?వ్‌తో చర్చించారు. సదరు మార్పులు చేయడానికి కేంద్రం సానుకూలంగా స్పందించింది.

గూగుల్ సెంటర్ ఏర్పాటు దిశగా విధివిధానాలను సవరించింది. ఈ ప్రక్రియతో గూగుల్ డేటా సెంటర్ రావడమే గాకుండా.. భారతదేశంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపే ఐటీ కంపెనీలన్నింటికీ ప్రయోజనం కలిగింది. భారత్ గ్లోబల్ ఐటీ సెంటర్‌గా ఎదిగేందుకు కేంద్ర నిర?యం దోహదపడింది. ఇలా గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖకు తీసుకొచ్చేందుకు 13 నెలలు అహర్నిశలూ కష్టపడ్డాం. అయితే చెప్పిన సమయం కంటే ఒక నెల ఆలస్యమైనందుకు ఇప్పటికీ బాధపడుతున్నాం' అని లోకేశ్ వివరించారు. ఆస్ట్రేలియాలో ఆర్రోజుల పర్యటన ముగించుకున్న ఆయన శనివారం హైదరాబాద్‌కు రానున్నారు.

# త్వరలోనే ఫ్రీహోల్డ్‌కు స్వేచ్ఛ

అసైన్డ్ భూముల ఫ్రీహోల్డ్‌పై ఉన్న నిషేధం త్వరలో తొలగిపోనుంది. ఈ మేరకు మంత్రివర్గ ఉపసంఘం నిర?యం వెలువరించనుంది. అతి త్వరలో రాష్ట్ర ప్రజలకు తీపి కబురు చెబుతామని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు. శుక్రవారం అమరావతి సచివాలయంలో ఆయన నేత ృత్వంలో ఉపసంఘం సమావేశమైంది. మంత్రులు ఎన్ఎండీ ఫరూక్, పయ్యావుల కేశవ్, పి.నారాయణ, కె.పార్థసారథి తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ భూముల చట్టం-1977లో చేసిన చట్టసవరణ, నిబంధనలకు లోబడి ఉన్న భూములకు పూర్తి స్వేఛ్ఛ కల్పించాలని రెవెన్యూ శాఖ ప్రతిపాదించింది. నిబంధనలు ఉల్లంఘించిన కేసుల్లో అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరింది. అలాగే జిల్లా స్థాయి కమిటీలు ఇచ్చిన నివేదికల్లోని పలు అంశాలపై కూడా కీలక ప్రతిపాదనలు చేసింది. వాటన్నిటికీ ఉపసంఘం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అయితే ఫ్రీహోల్డ్ కింద కొన్ని రకాల భూములను అనుమతించ కూడదని ఆ శాఖ చేసిన ప్రతిపాదనలపై వచ్చే సమావేశంలో చర్చించి అధికారికంగా నిర?యం తీసుకోవాలని మంత్రులు ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలిసింది.

**నాడు 13.59 లక్షల ఎకరాలు ఫ్రీహోల్డ్** అసైన్డ్ భూమి కేటాయించి 20 ఏళ్లు పూర్తయి, లబ్ధిదారుల చేతుల్లోనే భూమి ఉంటే వాటిని నిషేధ జాబితా 22ఏ నుంచి తొలగించాలని, ఆ తర్వాత రైతులకు ఆ భూములపై శాశ్వత హక్కులు కల్పించాలని జగన్ ప్రభుత్వం 2023లో అసైన్డ్ చట్టాన్ని సవరించింది. ఈ విధానం అమలుకు 2023 డిసెంబరులో జీవో 596 తీసుకొచ్చింది. అయితే నాటి ప్రభుత్వ పెద్దలు, వైసీపీ నేతలు కుమ్మక్కై.. 13.59 లక్షల ఎకరాలను ఫ్రీహోల్డ్ చేశారు. కూటమి ప్రభుత్వం రాగానే విచారణ చేయించింది. జగన్ సర్కారు 5.74 లక్షల ఎకరాలను అక్రమంగా, చట్టవిరుద్ధంగా నిషేధ బాబితా నుంచి తీసేసినట్లు తేలింది. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకుని గత ఏడాది ఆగస్టులోనే ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్‌పై నిషేధం విధించింది. ఈ సమస్య తేలేవరకు నిషేధం పొడిగిస్తూ వస్తోంది.. సమస్య పరిష్కారానికి ఈ ఏడాది మార్చిలో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసింది. చర్చోపచర్చలు సాగినా అది కూడా సత్వర నిర?యం తీసుకోలేకపోయింది. దీనిపై విమర్శలు వెల్లువెత్తడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు జోక్యం చేసుకున్నారు. వీలైనంత త్వరగా ఫ్రీహోల్డ్ భూములపై నివేదిక ఇవ్వాలని ఆదేశించడంతో గత రెండు సమావేశాల్లో ఉపసంఘం కీలక అంశాలపై చర్చలు జరిపింది. అసైన్డ్ చట్టం పరిధిలో ఉండి.. జీవో 596 మార్గదర్శకాల ప్రకారం అర్హత సాధించిన 7.85 లక్షల ఎకరాల భూమిని ఫ్రీహోల్డ్‌కు అనుమతించాలని రెవెన్యూ శాఖ తాజాగా ప్రతిపాదించింది. భూమి లబ్ధిదారు చేతిలోనే ఉండి సాగు చేసుకుంటుంటే.. అలాంటి వాస్తవికమైన కేసుల్లో ఫ్రీహోల్డ్ జరిగేలా చూడాలని సూచించింది. ఇందుకు మంత్రులు సానుకూలంగా స్పందించారు. పోరంబోకు, షరతుగల పట్టాలున్న భూములు, చుక్కల భూములు, సర్వీస్ ఇనాం (దేవదాయ) భూములపై వచ్చే సమావేశంలో చ ర్చించి నిర?యం తీసుకోవాలని నిర?యించారు. నిబంధనలకు విరుద్ధంగా నిషేధ జాబితా నుంచి తొలగించిన 5.74 లక్షల ఎకరాల భూములను తిరిగి 22ఏలో చేర్చాలన్న ప్రతిపాదనను కూడా సబ్‌కమిటీ ఆమోదించింది. అలాగే పరిశ్రమలు, కంపెనీలు, సంస్థలు మొదలైనవాటికి ఇకపై లీజు ప్రాతిపదికనే కేటాయించాల్సింది గా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని నిర?యించింది.

## తెలుగు జాతిని ప్రపంచంలో నెంబర్ వన్ చేస్తా...





ప్రపంచంలో తెలుగు జాతిని నెంబర్ వన్ గా నిలబెట్టడమే నా లక్ష్యం. ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా తెలుగువారు ఉన్నత స్థాయిలో ఉండాలని నేను మనసూర్తిగా ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు. 30 ఏళ్ల క్రితం తాను ఐటీకి పునాదులు వేయడం వల్లే నేడు తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా టెక్ నిపుణులుగా రాణిస్తున్నారని గుర్తుచేశారు. మైక్రోసాఫ్ట్ సీఈఓగా సత్య నాదెళ్ల వంటి వారు తెలుగువారి సత్తాను ప్రపంచానికి చాటుతున్నారని కొనియాడారు. 2024 ఎన్నికల్లో కూటమి గెలుపు కోసం ప్రవాసాంధ్రులు ఎంతో తపించారని, వారి మద్దతు మరువలేనిదని క ృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ అభివ ృద్ధికి తన వద్ద స్పష్టమైన ప్రణాళిక ఉందని చంద్రబాబు వివరించారు. "గతంలో హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్‌ను తీసుకొచ్చాను. ఇప్పుడు అదే సూర్తితో విశాఖపట్నానికి గూగుల్ తీసుకువస్తున్నాం. సుమారు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ సంస్థ విశాఖలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయబోతోంది'' అని ప్రకటించారు. దేశంలోనే 'క్వాంటం వ్యాలీ' ఉన్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని గర్వంగా చెప్పారు. "ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే లక్ష్యంతో ముందుకెళుతున్నాం. ఐటీ, కమ్యూనికేషన్ల రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను అందిపుచ్చుకుంటున్నాం" అని తెలిపారు. పాలనలో సాంకేతికతను జోడిస్తూ వాట్సప్ ద్వారా 730కి పైగా పౌర సేవలను అందిస్తున్నామని, 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని చంద్రబాబు వివరించారు. అబుదాబీ, దుబాయ్ నగరాలు ఆయిల్ ఎకానమీ నుంచి పర్యాటకం, నాలెడ్జి ఎకానమీ వైపు ఎలా పయనిస్తున్నాయో సూర్తిగా తీసుకోవాలన్నారు. లక్షన్నర హోటల్ రూములతో దుబాయ్ ఆతిథ్య రంగంలో అదుతేలు స ృష్టిస్తోందని, అదే తరహా అభివ ృద్ధిని ఏపీలో సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## పవన్ కల్యాణ్‌తో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమావేశం

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో హైడ్రా కమిషనర్ ఏ.వీ. రంగనాథ్ సమావేశమయ్యారు. మంగళగిరిలోని ఉప ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీస్‌లో ఆయన మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. దాదాపు రెండు గంటల పాటు ఈ సమావేశం జరిగింది. హైదరాబాద్‌లో చెరువులు, ప్రభుత్వ భూముల రక్షణకు హైడ్రా క ృషి చేస్తోన్న విషయం తెలిసిందే. హైడ్రా హైదరాబాద్ నగరంలో కోట్లాది రూపాయల విలువ చేసే భూములను పరిరక్షించింది. ఈ నేపథ్యంలో వీరి మధ్య రెండు గంటల పాటు సమావేశం జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. హైదరాబాద్ నగరంలో హైడ్రా పనితీరు తదితర అంశాలపై వారి మధ్య చర్చ జరిగినట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. అయితే, ఈ భేటీ మర్యాదపూర్వకంగా జరిగిందని పవన్ కల్యాణ్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

# కిక్కు 'లక్కు' ఎవరికో..?

మద్యం దుకాణాల లైసెన్స్ దరఖాస్తుల స్వీకరణ గడువు ముగిసింది. ఈనెల 27న నిర్వహించే డ్రాలో కిక్కు లక్కు ఎవరికి దొరుకుతుంది..? ఎవరికి నిరాశ మిగులుతుంది..? అనే ఉత్కంఠ మొదలైంది. మద్యం దుకాణాల టెండర్ల నోటిఫికేషన్ ప్రకారం ఈనెల 18న గడువు ముగిసిన అనుకున్న స్థాయిలో దరఖాస్తులు రాలేదు. బీసీ జేఏసీ బంద్, బ్యాంక్ సెలవుల వంటి కారణాలతో దరఖాస్తుల గడువును 23వ తేదీ వరకు పొడిగించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో దరఖాస్తులు గత లైసెన్స్ పీరియడ్ కంటే తక్కువ వచినా పెరిగిన లైసెన్స్ ఫీజుతో ఎక్సైజ్ శాఖకు ఆదాయం మాత్రం సమకూరింది.

**పెరిగిన ఆదాయం** రాజన్న సిరిసిల్ల జిల్లాలో 48 మద్యం దుకాణాలకు దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేశారు. గడువు పెంచిన గతంలో కంటే దరఖాస్తులు తగ్గిన ఈసారి ప్రభుత్వం దరఖాస్తు ఫీజు రూ.3లక్షలు చేయడంతో ఆదాయం మాత్రం పెరిగింది. 2023-25 సంవత్సరానికి సంబంధించిన లైసెన్స్ కోసం2031 దరఖాస్తుల ద్వారా రూ.40.72 కోట్లు ఆదాయం సమకూరింది. ప్రస్తుతం 2025-27 సంవత్సరానికి సంబంధించి జిల్లాలో 1381 దరఖాస్తులు వచ్చాయి. దీని ద్వారా రూ 41.43 కోట్ల ఆదాయం సమకూరింది. జిల్లాలో 1381 మద్యం దుకాణాల టెండర్ల దరఖాస్తుల్లో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలటీలతో పాటు ఎల్లారెడ్డిపేట మండలంలో అత్యధిక దరఖాస్తులు వచ్చాయి. సిరిసిల్లలో 598 దరఖాస్తులు రాగా, వేములవాడలో 354, ఎల్లారెడ్డిపేటలో 354 దరఖాస్తులు వచ్చాయి. జనరల్ కేటగిరిలోని 11వ నంబర్ దుకాణానికి అత్యధికంగా 53 దరఖాస్తులు సమర్పించారు.

**27న డ్రా కోసం ఏర్పాట్లు..** ప్రభుత్వం ఈసారి కొత్త ఎక్సైజ్ పాలసీని తీసుకువచ్చింది. ఈనెల 27న లక్కీ డ్రా ద్వారా దుకాణాల కేటాయింపు తర్వాత కొత్త పాలసీ అమల్లోకి వస్తుంది. ఇందులో భాగంగా టెండర్ దరఖాస్తుల ఫీజు రూ.లక్ష పెంచింది. సిరిసిల్ల జిల్లాలో 48 మద్యం దుకాణాలకు సంబంధించిన టెండర్ల ప్రక్రియలో ఆశావహులు పెరిగిన దరఖాస్తు ఫీజులు ద ృష్టిలో పెట్టుకొని సిండికేట్‌గా మారి దరఖాస్తులను సమర్పించారు. దరఖాస్తు ఫీజు రూ.3 లక్షలు కావడంతో మొదట్లో దరఖాస్తులు కూడా తక్కువ రావడంతో ఎక్సైజ్ అధికారులు టెండర్లు వేసే విధంగా విస్త ృతంగా ప్రచారం చేశారు. వాట్సాప్‌లో మెస్సెజ్, బ్యానర్ల ద్వారా ప్రచారం చేస్తూ దరఖాస్తులను పెంచే విధంగా శ్రమించారని చెప్పుకోవచ్చు. అయినప్పటికీ గత లైసెన్స్ పీరియడ్‌కంటే 655 దరఖాస్తులు తక్కువ వచ్చాయి. వ్యాపారులు సిండికేట్‌గా మారి జిల్లాలో డిమాండ్ ఉన్న షాపులకు అధికంగా దరఖాస్తులను సమర్పించారు.

## ఏపీకి తుపాను ముప్పు...

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రానున్న 48 గంటల్లో తుపానుగా బలపడనుందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపానును ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యలపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత శుక్రవారం ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్, ఈడీ దీపక్ తో పాటు ఇతర కీలక అధికారులు పాల్గొన్నారు. తుపాను సన్నద్ధత, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై హోంమంత్రి అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందరరేగా విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ప్రస్తుత పరిస్థితిని హోంమంత్రికి వివరించారు. నైరుతి, పశ్చిమ-మధ్య బంగాళాఖాతంలో కేంద్రీక ృతమైన అల్పపీడనం సోమవారానికి తుపానుగా బలపడే అవకాశం ఉందని తెలిపారు. దీని ప్రభావంతో రాష్ట్రంలో శనివారం భారీ వర్షాలు, ఆదివారం అతి భారీ వర్షాలు, సోమ, మంగళవారాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఈ నేపథ్యంలో తుపాను తీవ్రతను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, ప్రభావితమయ్యే జిల్లాల యంత్రాంగాన్ని తక్షణమే అప్రమత్తం చేయాలని హోంమంత్రి అనిత ఆదేశించారు. "తుపాను కారణంగా ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా చూడటమే మన ప్రథమ కర్తవ్యం. ఇందుకోసం ముందస్తు సహాయక చర్యలను పటిష్టంగా అమలు చేయాలి" అని హోంమంత్రి స్పష్టం చేశారు. సహాయక చర్యల నిమిత్తం ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ బ ృందాలను అవసరమైన ప్రాంతాలకు వెంటనే తరలించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ, పోలీస్, ఇతర శాఖల అధికారులు మరింత అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లా కేంద్రాల్లో 24/7 పనిచేసేలా కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని, తుపాను సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు, అధికారులకు చేరవేయాలని తెలిపారు. ముందస్తు జాగ్రత్తగా శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి, అక్కడ నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని హోంమంత్రి ఆదేశించారు.

# త్రయంబకేశ్వర ఆలయ విశిష్టత



మంత్రాలయం అక్టోబరు24 (నందిదినపత్రిక ప్రతినిధి) మహారాష్ట్ర రాష్ట్రంలోని నాసిక్ జిల్లాలో గోదావరి నదితీరంలో ఉన్న త్రయంబకేశ్వర స్వామి వారి ఆలయం హిందువులకు అత్యంత పవిత్రమైన జ్యోతిర్లింగ క్షేత్రాలలో ఒకటి. పన్నెండు జ్యోతిర్లింగాలలో ఇది మూడవది. ఈఆలయం గోదావరి నది ఆవిరావే స్థలంగా కూడా ప్రసిద్ధి పొందింది. ఆలయ చరిత్ర పురాణాల ప్రకారం ఈక్షేత్రం గౌతమ మహర్షితో సన్నిహితంగా అనుసంధానమై ఉంది. గౌతముడీ ప్రాంతంలో యజ్ఞాలు, తపస్సులు చేస్తూ జీవించేవాడు. దేవతలు ఆయన తపస్సును చూసి అసూయపడి పాపం రాకుండా ఒక గోవు రూపంలోదుష్టాత్మను ఆయన ఆశ్రమంలోకిపంపారు. గౌతముడు అనుకోకుండా ఆగోవును తోసేయడంతో అది మరణించింది. బ్రహ్మహత్య పాపం అతనిని పట్టుకుంది. దాని నివారణకోసం ఆయన పరమశివుని ప్రార్థించగా, శివుడు సంతోషించి గోదావరి నదిని అవతరింపజేశాడు. ఆనది స్నానంతో గౌతమ మహర్షి పాపవిముక్తుడు అయ్యాడు. అప్పటినుండి ఆప్రదేశం 'త్రయంబకేశ్వర క్షేత్రంగా' ప్రసిద్ధి చెందింది. జ్యోతిర్లింగ మహిమ పన్నెండు జ్యోతిర్లింగాలలో త్రయంబ కేశ్వరుడు ఒకరు. శివ పురాణంలో ఇలాచెప్పబడింది త్రయంబకం జ్యోతిర్లింగం నాసిక్యే గౌతమాశ్రమే,'గోదావరీ తటే రామ్యే త్రయంబకేశ్వరో మహాన్' త్రయంబకేశ్వర లింగం ప్రత్యేకత ఏమిటంటే ఇది మూడు ముఖాలతో (త్రిముఖ రూపంలో) ఉంటుంది, అవి బ్రహ్మ, విష?, మహేశ్వరులను సూచిస్తాయి. ఇది ప్రపంచంలోనే అరుదైన లింగరూపం. గరగుడిలోఉండే లింగం లోపల గుహారూపంలో దర్శనమిస్తుంది. గోదావరి నది జన్మస్థానం ఈఆలయం గోదావరినది పుట్టుక స్థలం. గౌతమ మహర్షి తపస్సుతో గంగాదేవి ఇక్కడ అవతరించి గోదావరిగా ప్రసరించిందని పురాణం చెబుతోంది. ఇక్కడ గోదావరి ఉదవించే ప్రదేశాన్ని కుశావర్త తీర్థం అంటారు. ఈతీర్థంలో స్నానం చేస్తే పాపాలు నశిస్తాయని నమ్మకం ఉంది. అందుకే భక్తులు త్రయంబకేశ్వర యాత్రలో కుశావర్త స్నానాన్ని అత్యంత పవిత్రంగా భావిస్తారు. ఆలయ నిర్మాణం:- త్రయంబకేశ్వర ఆలయం నిర్మాణం 18వ శతాబ్దంలో మరాఠా పాలకుడు నానాసాహెబ్ పేష్వా ఆధ్వర్యంలో జరిగింది. ఆలయం నల్లరాతితో నిర్మించబడింది. నాగర శైలిలో గంభీరంగా రూపుదిద్దుకున్న ఈఆలయం గోపురం శివలింగ ఆకారంలో ఉంటుంది. ఆలయ గరగేడి వద్ద గోముఖం అనే రాతి నిర్మాణం ఉంది. అక్కడి నుంచి గోదావరి జలధార ఎప్పుడూ ప్రవహిస్తూనే ఉంటుంది. ఇది దేవతా సాక్షాత్కారానికి సంకేతమని భక్తులు భావిస్తారు. ఆలయంలో జరిగే ముఖ్య పూజలు:-త్రయంబకేశ్వర ఆలయంలో ప్రతిరోజు అనేక విశేష పూజలు జరుగుతాయి: 1.రుద్రాభిషేకం :-శివుని ప్రసన్నం చేయడానికి అత్యంత పవిత్రమైన పూజ. 2.లఘు రుద్రం, మహారుద్రం భక్తుల శాంతి, సంపద కోసం. 3.నాగబలి, నారాయణబలి పూజలు, పిత ృదోష నివారణ, వంశశాంతి కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తారు. 4.మహాశివరాత్రి ఉత్సవం భక్తులతో నిండి పోయే ప్రధాన వేడుక. 5.కల్యాణోత్సవం, రథోత్సవం ప్రతి సంవత్సరం వైభవంగా జరుగుతాయి. ఆధ్యాత్మిక ప్రాముఖ్యత.త్రయంబ కేశ్వరక్షేత్రం శైవ, వైష?వ, యోగ తత్వాల సమ్మేళనం. "త్రయంబక" అంటే మూడు నేత్రాలున్న శివుడు. ఆ మూడు నేత్రాలు జ్ఞానం, సత్యం, కరుణలకు ప్రతీకలు. ఈక్షేత్రం యోగులకు తపోవనంగా నిలిచింది. ఇక్కడ స్నానం చేసి, లింగారాధన చేసినవారు పాప విముక్తులవుతారని విశ్వాసం. భక్తి, శ్రద్ధలతో త్రయంబకేశ్వర దర్శనం చేయడం ద్వారా మోక్షఫలితం



లభిస్తుందని పురాణాలు అంటున్నాయి.త్రయంబకేశ్వర యాత్ర విశేషాలు,భారతదేశం నలుమూలల నుండి భక్తులు ఇక్కడకు వస్తారు. ప్రధానంగా, కుశావర్త తీర్థ స్నానం..పాప విమోచనానికి. నాగబలిపూజ, పిత ృదోష నివారణకు. మహాశివరాత్రి ఉత్సవంలో లక్షలాది భక్తులు పాల్గొంటారు.

**సింహస్థ కుంభమేళా**:- ప్రతి 12 సంవత్సరాలకు నాసిక్, త్రయంబకేశ్వర ప్రాంతాల్లో జరిగే ప్రపంచ ప్రఖ్యాత మహోత్సవం అమోఘం.

**త్రయంబకేశ్వర దర్శనఫలాలు**

**పురాణాల్లో చెప్పబడింది**

**త్రయంబకేశ్వర దర్శనం 'పాపనాశనం భవేత్?** స్నానంచ గోదావర్యాం మోక్షదం స్మృతం' అంటే త్రయంబకేశ్వర దర్శనం పాపాలను తొలగించి, గోదావరిలోస్నానం మోక్షాన్ని ఇస్తుందని అర్థం. ఇక్కడి జలస్నానం, లింగదర్శనం, భక్తి పూజద్వారా జీవితంలోని ప్రతికూలతలు తొలగి శాంతి, ఆరోగ్యం, సంపద లభిస్తాయని నమ్మకముంది. ముగింపు:- నాసిక త్రయంబకేశ్వరస్వామి ఆలయం కేవలం ఒక దేవాలయం కాదు, అది భక్తి, విశ్వాసం, ఆధ్యాత్మికత కలయికగా నిలుస్తుంది. గోదావరి ఆవిరావేం, గౌతమ మహర్షి తపస్సు, శివుని కరుణ ఇవన్నీ ఈక్షేత్రాన్ని మహామహిమాన్వితంగా నిలబెట్టాయి. ప్రతి హిందువు జీవితంలో ఒకసారి అయినా త్రయంబకేశ్వర యాత్ర చేయడం పాప విమోచనం, పితృశాంతి, మోక్ష ప్రాప్తికి మార్గంగా భక్తులు భావిస్తారు.

## ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

### ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు డిమాండ్



పోరుమామిళ్ల, అక్టోబర్ 24 నంది పత్రిక ): పోరుమామిళ్ల మండలం, రంగసముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్, మైదుకూరు రైస్ మిల్లు సమీపంలోని బద్వేల్ రోడ్ సింగం ఫ్యాషన్ మెయిన్ రోడ్డుపై ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా చెరువులా నీరు నిల్వవుతోందని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు తెలిపారు. వర్షపు నీరు వెళ్ళేందుకు 40 అడుగుల వెడల్పుతో ఉండవలసిన కాలువలు, డ్రైనేజీలు పూర్తిగా ఆక్రమించబడిన కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్ గారు తక్షణమే పరిష్కరించాలని, సంబంధిత అధికారుల ద్వారా శాశ్వత చర్యలు తీసుకోవాలని, ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ముత్యాల ప్రసాద్ రావు డిమాండ్ చేశారు. ప్రజల సౌకర్యార్థం రోడ్డు పైన ఉన్న నీరు తొలగించి, డ్రైనేజీ మార్గాలను పునరుద్ధరించి, శాశ్వత పరిష్కారం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పూర్వజన్మ ఉంటుందా...? నిజమేనా....?



మంత్రాలయం అక్టోబరు24 (నందిదినపత్రిక ప్రతినిధి) మాల్ కి తీసుకెళ్ళాడు మమ్మల్ని. మొదటి సారి బయిటకు వెడుతున్నాం కదాఅని నాభార్య పట్టుచీర కట్టుకుని, పెద్ద కుంకుమబొట్టు పెట్టుకుని, ఓగడ్డి పువ్వు కూడా తలలో పెట్టుకుంది. కారు దిగి మేము లోపలికి వెడుతూంటే ఓతల్లీ కూతురూ నుంచుని ఉన్నారుప్రక్కగా ఆఅమ్మాయికి 9 నుంచి10 ఏళ్ళుంటాయి. నిండుగా బట్టలు వేసుకుని ఉంది. మావైపే చూస్తూ చిరు నవ్వు నవ్వుతూ ఉన్నట్లుగా అనిపించింది నాకు. లోపలికి వెళ్ళిపోయాం. ఓఅరగంట తరువాత ఓచోట సరుకులు చూస్తూంటే ఆశ్చర్య కరంగా ఈతల్లీ కూతుళ్ళు కొంచెం దూరంగా నిలుచుని మమ్మల్నే చూస్తూ ఉన్నారు. మావాడితో వాళ్ళు ఏమయినా నీకు తెలిసిన వారేమో చూడంటే మావాడు అటుచూసి తెలియదన్నాడు.తరువాత మేము బిల్ కట్టేసి బయటకు వస్తూంటే అక్కడ మళ్ళీ ఆతల్లీకూతుళ్లు మా వంకే చిరునవ్వుతో చూస్తూ ఉన్నారు. మావాడు ఏమైనా చెప్పాలనుకుంటున్నాడా అన్నట్లు తల ఆడించగానే ఆ అమ్మాయి పరుగున వచ్చి మాఆవిడతో మీరు చాలా అందంగా ఉన్నారు, మీవస్త్ర ధారణ బాగుంది, నాకు చాలా చాలా నచ్చింది, బాగా సంతోషంగా ఉంది అని నవ్వుతూ చెప్పేసరికి మాకు ఆశ్చర్యం వేసింది. మాఆవిడ కూడా నీడ్రస్ కూడా చాలా బాగుంది, చాలాబాగున్నావు అనగానే ఆఅమ్మాయి కిలకిలా నవ్వుతూ వెళ్ళి పోయింది. వాళ్ళు రెండు గంటలుగా మమ్మల్ని అనుసరించినది ఈవిషయం చెప్పడానికన్న మాట. నేను మాఅబ్బాయి ఆశ్చర్యంగా ఉందంటే మా ఆవిడ దీనిలో ఆశ్చర్యం ఏముంది, క్రితం జన్మలో ఆ అమ్మాయి భారతీయురాలు. ఆవాసనలు అలాగే ఉంటాయి అంది. ఓపెన్ హైమర్ లాంటి వారు అందరూ కూడా తప్పకుండా క్రితం జన్మలో భారతీయులే. సందేహం అక్కరలేదు. ఎందరో బాల మేధావులను చూస్తూఉంటాం. అదుతేంగా పాడుతూంటారు, ఎన్నో కఠిన ప్రశ్నలకిజవాబులు చెప్పేస్తూ ఉంటారు. ఇవన్నీ గతజన్మ వాసనలే అని చెప్పవచ్చు, ఆవయస్సుకి ఈజన్మలో చేసిన సాధన సరిపోదు, క్రితంజన్మల సాధన కొనసాగింపుగానే భావించాలి.

# మోక్ష ప్రాప్తికై బోధించబడిన గ్రంథం భాగవతం..

### డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే గోపూజతో ఘనంగా ముగిసిన ధార్మిక కార్యక్రమాలు

జూపాడు బంగ్లా అక్టోబర్: 24 :(నంది పత్రిక) మోక్షప్రాప్తికై అవతరించిన గ్రంథమే భాగవతం అని, భాగవతాన్ని స్మరించడం, పటించడం, శ్రవణం చేయడం మోక్ష ప్రాప్తికి హేతువులని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో జూపాడుబంగ్లా మండలం, తూడిచెర్ల గ్రామంలోని శ్రీ రామాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. మూడు రోజులు శ్రీమద్రామాయణం మహాభారతం, భగవద్గీతలపై జయదేవానంద స్వామి చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలవించాయి. వేదపండితులు వద్దమాని వేంకట నాగశర్మ, వేంకట శ్రీనివాస కుమార శర్మ ఆధ్వర్యంలో భక్తులందరితో సామూహిక కుంకుమార్చన మరియు గోపూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండు బాల మద్దిలేటి, ఎంపిటిసి సభ్యులు దొడ్డా నాగమణి సుధాకర్, ఆలయ కమిటీ అధ్యక్షులు బి. పద్మనాభయ్య, శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం



ధర్మకర్త ఎ. రమణయ్య శెట్టి, ఎన్ రాముడు, ఎ.సత్యనారాయణ శ్రేష్టి,తి.తి.దే. ధర్మ ప్రచారం మండలి సభ్యులు పి. రామచంద్రుడు, ఎ. శివశంకర రెడ్డి, కుమ్మరి మధు, గండు బాలక ృష?, ఎ.నాగేంద్ర గౌడ్, డి.చిన్న నరసింహులు, శ్రీ సీతారామాంజనేయ స్వామి భజన బ ృందం, శ్రీ వేణుగోపాల స్వామి భజన బ ృందం, శ్రీ వేణుగోపాల స్వామి సేవా బ ృందం, శ్రీ రామాలయం కమిటీ సభ్యులతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులందరికీ పారిశ్రామికవేత్త బి. పద్మనాభయ్య ఆధ్వర్యంలో మహా ప్రసాదాన్ని అందించారు.

## నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు.

### -బేతంచెర్ల నగర పంచాయతి కమీషనర్ డి. హరిప్రసాద్.



బేతంచెర్ల అక్టోబర్ 24 ( నందిపత్రిక ). బేతంచెర్ల పట్టణంలోని మినరల్ ప్లాంట్ యజమానులతో నిర్వహించిన సమావేశం నందు,బేతంచెర్ల నగర పంచాయితి కమిషనర్ డి. హరి ప్రసాద్ పైవిధంగా తెలియజేశారు. బేతంచెర్ల నగర పంచాయతీ నందు శుక్రవారం మినరల్ వాటర్ ప్లాంట్ యజమానులతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించిన సమావేశంలో,మినరల్ ప్లాంట్ నిర్వాహకులు నీటి నాణ్యతను బట్టి,ఫిల్టర్లు మార్చుకోవాలని బోరు వాటర్ మరియు ఫిల్టర్ వాటర్ కు సంబంధించిన,ల్యాబ్ రిపోర్ట్ లు, ప్రతి మూడు నెలలకు ఒకసారి నగర పంచాయతి కార్యాలయం నందు అందజేయాలని తెలియజేశారు. ట్రేడ్ లైసెన్స్ మరియు యఫ్ఎఎస్ఎస్ఎఐ సర్టిఫికెట్లు తప్పనిసరిగా పొందాలని, పట్టణ ప్రజలకు నాసిరకమైన నీటిని సరఫరా చేయకుండా నిబంధనల మేరకు, క్లోరినేషన్ చేసిన నీటిని సరఫరా చేయాలని తెలియజేశారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహించే మినరల్ వాటర్ ప్లాంట్లను సీజ్ చేయబడునని హెచ్చరించడ మైనది. ఈ కార్యక్రమంలో నగర పంచాయితి మేనేజర్ సువర? లక్ష్మి , జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున, ఇన్చార్జి ఏఈ మధు తేజారెడ్డి, ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ మధు కుమార్ మరియు వాటర్ వర్క్స్ సిబ్బంది పాల్గొన్నారు.



## బస్ ప్రమాద ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన కోట్ల.

బేతంచెర్ల అక్టోబర్ 24 ( నందిపత్రిక ). కర్నూలు జిల్లాలో జరిగిన భయానక బస్సు ప్రమాదంపై గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గాఢమైన దిగ్రారేతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, మ ృతుల కుటుంబ సభ్యులకు తన హ ృదయపూర్వక సానుభూతిని తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. అదేవిధంగా, ప్రమాదంలో మ ృతులైన మరియు గాయపడిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించి, వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని తెలిపారు. ఇటువంటి విషాద ఘటనలు మళ్లీ జరగకుండా రవాణా శాఖ అధికారులు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రజల ప్రాణాలు అత్యంత విలువైనవని గుర్తుచేస్తూ, భద్రతా ప్రమానాలలో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని గౌరవనీయులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు.

### పోరుమామిళ్లలో భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు సహాయం చేయాలంటూ ఆయకట్టు ఛైర్మన్ విజ్ఞప్తి

పోరుమామిళ్ల అక్టోబర్ 24 (నంది పత్రిక): పోరుమామిళ్ళ మండలంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో పంటలు నీట మునిగిపో వడంతో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో పోరుమామిళ్ళ ఆయకట్టు ఛైర్మన్ తోట వెంకటయ్య మాట్లాడుతూ ు "అధిక వర్షపాతం కారణంగా పంటలు దెబ్బతిన్నాయి. కష్టపడిన రైతులు నష్టపోకుండా కూటమి ప్రభుత్వం తరపున తగిన సహాయం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాను" అన్నారు. రైతుల సమస్యలను గుర్తించి వెంటనే అధికారులు పంటల నష్టాన్ని అంచనా వేసి, ప్రతి రైతుకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.





## బస్సు ప్రమాద ఘటన ప్రాంతాన్ని పరిశీలించిన ఎంపీ బస్తిపాటి నాగరాజు

### బస్సులో సజీవ దహనమైన మ ృతదేహాలను చూసి తీవ్రంగా దిగ్భ్రాంతి కి గురైన ఎంపీ



కర్నూలు నంది పత్రిక..... కర్నూలు జిల్లా కల్లూరు మండలం చిన్న టెకూరు వద్ద ప్రైవేట్ బస్సు అగ్ని ప్రమాదానికి గురైన ప్రాంతాన్ని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పరిశీలించారు... ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైన బస్సును పరిశీలించిన ఆయన బస్సులో సజీవ దహనమైన ప్రయాణికుల మ ృతదేహాలను చేసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు... ప్రమాదం పై అక్కడ ఉన్న అధికారులు, స్థానికుల తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు.. అనంతరం ప్రమాదంలో గాయపడి కర్నూలు ప్రభుత్వాఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు... ఈ సందర్భంగా క్షతగ్రాతులకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ ని ఆదేశించారు.. బస్సు అగ్ని ప్రమాదానికి గురైన ఘటనలో ప్రయాణికులు మ ృతి చెందడం బాధాకరమన్న ఎంపీ నాగరాజు ఘటన పై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యుల పై చర్యలు తీసుకుంటామన్నారు.. ఇక ప్రమాదంలో మ ృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం తరపున ఆధుకుంటామని ఆయన తెలిపారు..



శనివారం 25 -10 -2025

# నంద్యాల డయాసిస్ బిషప్ సంతోష్ కి ఘన స్వాగతం

### బాల్య స్మృతులను గుర్తు చేసిన బిషప్

**కలసపాడు, అక్టోబర్ 24 (నంది పత్రిక ):** నంద్యాల డయాసిస్ బిషప్ సంతోష్ కి ఘన స్వాగతం. మండల కేంద్రమైన కలసపాడు కు చెందిన బిషప్ రైట్. రెవరెండ్.కామనూరి సంతోష్ ప్రసన్న రావు, జాస్మిన్ బ్యూలా గార్లకు, డయాసిస్ అధికారులకు చర్చి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక వైయస్సార్ సర్కిల్ నుండి కందుల రవి చెక్కభజనతో, వినోద్ బ్యాండ్ తో కలసపాడు పురవీధుల గుండా చర్చి వరకు ఘనంగా ఊరేగింపు కార్యక్రమం జరిగింది. బిషప్ సంతోష్ మాట్లాడుతూ తన బాల్యమంతా కలసపాడు గ్రామంలో కొనసాగింది అని బాల్య స్మృతులను గుర్తుకు చేశారు. బిషప్ తల్లిదండ్రులకు ఐదు మంది ఆడపిల్లలే పుట్టడంతో కొడుకును పుడితే దేవుని సేవకు సమర్పిస్తానని మొక్కుకుంది. దేవుని దయ, తల్లి ప్రార్ధనలే తనను గురువు చేశాయన్నారు. బిషప్ తన స్వగ్రామం కావడంతో పలువురు ఆత్మీయంగా పలకరించి, స్వాగతం పలికారు. మావూరి బాబన్న అనే గ్రామస్తులు ఇప్పుడు బిషప్ బాబన్న అని కొనియాడారు. తాను ఆరు జిల్లాల సిఎస్ఐ చర్చిలకు బిషప్ గా కొనసాగుతానని దేవుడు నాకు ఇచ్చిన ఆధిక్యత అని నంద్యాల డయాసిస్ ఆధ్యాత్మిక, ఆర్థిక అభివృద్ధికి పాటుపడతామన్నారు. కలసపాడు చర్చి అభివృద్ధి కి కృషి చేస్తానన్నారు. నేను వచ్చిన రెండు నెలల్లోనే గురువుల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి 20 లక్షలు జమ చేయడం జరిగిందన్నారు. నంద్యాల డయాసిస్ లోని పాఠశాలలు అభివృద్ధి కూడా చేస్తామన్నారు. కలసపాడు ప్రాంతంలో ఎంతో చరిత్ర కలిగిన, వేలాదిమంది విద్యావంతులను సమాజానికి అందించి మూసివేసిన ఎస్పిజి ప్రాథమికోన్నత పాఠశాల నందు ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రారంభిస్తామని తెలిపారు. నన్నెంతగానో ప్రేమించి, ఆదరించి ఘనంగా సన్మానించి నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎండీ విజయ జ్యోతి మాట్లాడుతూ అన్ని వృత్తులలో కన్నా పాస్టర్ వృత్తి మంచి గౌరవం ఉందన్నారు.బిషప్ సంతోష్ కి దేవునిదయ, ఓర్పు,సహనం ఉండడం వల్లే బిషప్ కావడం జరిగింది అన్నారు.కృష?వేణి మాట్లాడుతూ నా చిన్ననాటి మిత్రులు గొప్ప స్థితికి రావడం గర్వకారణం అన్నారు.పుష్పరాజ్ మాట్లాడుతూ చిన్న వయస్సులో బిషప్ అయ్యాడు.దేవుని చిత్తంలో ఉన్న వ్యక్తి.దేవుడేమైన



చేయగలడు కథ మొత్తం మార్చగలడు అనే పాటకు బిషప్ జీవితం సార్థకం అయ్యింది అన్నాడు.బి.ప్రవీణ్ కిరణాకర్ మాట్లాడుతూ బిషప్ మంచి వాలీబాల్ క్రీడాకారుడన్నారు.మంచి నాయకుడు అనేకమంది యవ్వనస్తులను దేవునివైపు నడిపించే నాయకుడన్నారు. కారు.జె.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని చర్చికి మార్పులు చేయాలని సూచించారు. మత సామరస్యానికి ప్రతీక గా వెలుగొందుతున్న ఈ చర్చికి ఆధునిక మౌలిక వసతులు కల్పించాలని కోరారు. డీనరి చైర్మన్ ఆనంద్ బాబు మాట్లాడుతూ బిషప్ సంతోష్, నేను ఆంధ్రవేదాంత కళాశాలలో చదివామన్నారు. ఆయన బిషప్ కావడం కలసపాడు కు గర్వకారణం అన్నారు. తర్వాత వైస్ ప్రెసిడెంట్ రాజేంద్ర, ట్రెజరర్ ఐజక్, సెక్రటరీ ప్రభుదాస్, దేవదత్తం,యాని ప్రతాప్ తదితరులు మాట్లాడారు. డిసి మద్దెల.ఆనంద్ కుమార్ బాబు మాట్లాడుతూ బిషప్ సభకు వచ్చిన కలసపాడు డీనరీ, కలసపాడు రూరల్ పాస్టరేట్, కలసపాడు కమిటీకి, సంఘ పెద్దలకు, సంఘ సభ్యులకు స్త్రీల మైత్రి సభ్యులకు, రెవరెండ్ ఆర్థర్ ఇన్మన్ యూత్ సభ్యులకు కలసపాడు పుర ప్రముఖులకు, నాయకులకు, తదితరులకు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికి కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డయాసిస్ అధికారులు వైస్ ప్రెసిడెంట్ మేకల రాజేంద్ర, ట్రెజరర్ నందం ఐజక్, సెక్రటరీ బైళ్ళ ప్రభుదాస్, అసోసియేట్ ట్రెజరర్ బండి శామ్యూల్, పిడిఓ నాగదాసరి ప్రతాప్, ఆర్సీఎం ఫాదర్ రెవరెండ్.కొత్తపల్లి మనోహర్ ,జిల్లా పిసిసి అధ్యక్షురాలు నీరుగట్టు విజయజ్యోతి గార్లను కమిటీ ఘనంగా సన్మానిం చారు. కమిటీ సభకు వచ్చిన అందరికీ భోజన ఏర్పాట్లు చేసింది.చర్చి కమిటీ సభ్యులు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బిషప్ చిన్ననాటి మిత్రులు డాన్స్, కులుకు భజనలలో నాట్యం చేసి హోరెత్తించారు. బిషప్ ను పలువురు పూలమాలలతో శాలువాలతో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో డీనరీ చైర్మన్ రెవరెండ్ మద్దెల ఆనంద్ కుమార్ రెవరెండ్ సింగమల ఆశీస్ గాబ్రియల్, బత్తుల వినయ్ దాస్, పెద్దిటి సైమన్ సత్యబాబు, కలసపాటి రత్నరాజు, పల్లవోలు కమలాకర్, కారు శకుంతలమ్మ, పబ్బతి ప్రసన్న కుమార్, నాగదాసరి రాహుల్, వరద మేరీ ప్రసన్న కుమారి, మేస సరళ సలోమి, సింగమల కీర్తికావేరి మరియు కూరపాటి మేరమ్మ పాల్గొన్నారు.

# పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ నీటమునిగిన దృశ్యం

## పూర్వం ఉన్న పంట కాలువల కబ్జాలే కారణం!





### చాపాటి లక్ష్మి నారాయణ రెడ్డి వైస్సార్సీపీ జిల్లా కార్యదర్శి.

**పోరుమామిళ్ల, అక్టోబర్ 24 (నంది పత్రిక ):** గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ మొత్తం నీటితో నిండిపోయింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి చపాటి లక్ష్మీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ఈ పరిస్థితికి కారణం పూర్వం ఈ ప్రాంతం మొత్తం వరి మగాని ఉండగా, ఇప్పుడు ఆ భూభాగంలో అనధికారికంగా నిర్మాణాలు చేసిన టీడీపీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెరుకూరి చెన్న రాయుడు. పూర్వం ఈ ప్రాంతం నుండి వర్షపు నీరు వెళ్లడానికి ఉన్న 22 అడుగుల వెడల్పైన పంట కాలువను కబ్జా చేసి, దాని మీద గదులు, కాంప్లెక్సులు నిర్మించడం వల్ల నీరు వెళ్లే మార్గం పూర్తిగా మూసుకుపోయింది. దీని కారణంగా రంగసముద్రం పంచాయతీ పరిధిలోని రెడ్డి నగర్, గిరి నగర్ మరియు పరిసర ప్రాంతాల నుండి వచ్చే వర్షపు నీరు ఇప్పుడు ఆర్టీసీ బస్టాండ్ వద్దే నిలిచిపోతోంది. గత ప్రభుత్వంలో ఎమ్మెల్సీ గోవింద రెడ్డి గారి చొరవతో, రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్తారవి ప్రకాష్ రెడ్డి గారి చొరవతో పెద్ద వర్షాల సమయంలో జెసిబి ఉపయోగించి కాలువలు శుభ్రపరిచి నీటిని చెరువులోకి మళ్లించే చర్యలు తీసుకున్నారు. ఇప్పుడేమో అలాంటి చర్యలు లేవు. కొన్ని నెలల క్రితం ఇదే సమస్యపై కడప కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ గారు మరియు ఆర్డీవో చంద్రమౌళి గారికి వినతిపత్రాలు అందజేసినా, ఎటువంటి స్పందన రాలేదు. ఇలాంటి పరిస్థితులు కొనసాగితే ప్రజలు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని, తక్షణ చర్యలు తీసుకుని కాలువలను పునరుద్ధరించి, వర్షపు నీటి ప్రవాహానికి మార్గం కల్పించాలని అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ మానస పుత్రిక పెద్దమైనవాని లంక

**రూ.13.5 కోట్ల వ్యయంతో ఒక కిలోమీటర్ పరిధి సముద్రపు కోత నిరోధ అడ్డుకట్ట నిర్మాణం**

**సముద్రపు కోత నిరోధక అడ్డుకట్ట నిర్మాణాన్ని డిసెంబర్, 2025 నాటికి వేగవంతంగా పూర్తి చేయాలి.**

**నిర్మాణానికి ఏదైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలి**

**అడ్డుకట్ట నిర్మాణంపై ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సాగించాలి**

**తీవ్రవాయుగుండం దృష్ట్యా సముద్ర తీర ప్రాంతంలో ఎగసిపడుతున్న అలలు పరిశీలన..**

**మత్స్యకారులు సముద్రంలోనికి వేటకు వెళ్లరాదని హెచ్చరిక**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**





**నరసాపురం: (పి.ఎం లంక):చీఫ్ బ్యూరో అక్టోబర్ 24, నంది పత్రిక** కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ దత్తత గ్రామం పెద్దమైనవాని లంక గ్రామం సముద్రపు కోతకు గురి కాకుండా నిర్మిస్తున్న అడ్డుకట్టను డిసెంబర్, 2025 నాటికి యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత గుత్తేదారును ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పెద్దమైన వానిలంక గ్రామం వద్ద కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సమకూర్చిన సిఎస్ఆర్ నిధులు రూ.13.5 కోట్ల వ్యయంతో ఒక కిలోమీటర్ పరిధిలో నిర్మాణం చేపట్టిన సముద్రపు కోత నిరోధక కట్ట నిర్మాణం పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని ఏదైనా ఇబ్బందులు ఉంటే జిల్లా యంత్రాంగం దృష్టికి వెంటనే తీసుకురావాలని సూచించారు. తొలి విడతగా ప్రారంభించిన అడ్డుకట్ట నిర్మాణం పనులు 400 మీటర్ల పరిధిలో పురోగతిలో ఉన్నాయని, దీనిలో 60 మీటర్ల పరిధిలో జియో ట్యూబ్ ఏర్పాటు, 200 మీటర్ల పరిధిలో జియో వాల్ నిర్మాణం పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. మొత్తం పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేసే లక్ష్యంతో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అనంతరం తీవ్ర వాయుగుండం దృష్ట్యా సముద్ర తీర ప్రాంతంలో పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. మత్స్యకారులు వేటకు వెళ్ళవద్దని, ఇప్పటికే వేటకు వెళ్తే తిరిగి ఒడ్డుకు చేరుకోవాలని అక్కడకు చేరుకున్న మత్స్యకారులకు సూచించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల జిల్లా యంత్రాంగం, ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంలో నరసాపురం ఆర్డీవో దాసిరాజు, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి పిఆర్ఓ పి. మోహన రావు, ఇరిగేషన్ శాఖ. ఈఈ సత్యనారాయణ, ఇంచార్జ్ తహసిల్దార్ ఎన్ఎస్ఎస్వీ ప్రసాద్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, గుత్తేదారులు, తదితరులు ఉన్నారు



## ప్రజా ఉద్యమం ర్యాలీని విజయవంతం చేయండి

**-ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మా బున్నీ సా**



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 24. (నంది పత్రిక ):** రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచిన పిలుపు మేరకు ఈ నెల 28వ తేదీ నంద్యాల జిల్లా కేంద్రంలో ప్రజా ఉద్యమం నిరసన ర్యాలీని నిర్వహించనున్న నేపథ్యంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయ వంతం చేయాలని ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మా బున్నీ సా, వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి.పి నాగిరెడ్డి పిలుపు నిచ్చారు. ఈ మేరకు నేడు స్థానిక కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నేతృత్వంలో నేడు ప్రజా ఉద్యమం పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్, వైసీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి.పి నాగిరెడ్డి మరియు వైసీపీ నేతలు మాట్లాడుతూ... ప్రధానంగా విద్య, వైద్యానికి కూటమి ప్రభుత్వం తూట్లు పొడిచారని , మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర?యాన్ని వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 28వ తేదీ ప్రజా ఉద్యమం నిరసన ర్యాలీని నిర్వహించనున్న నేపథ్యంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని చంద్ర బాబు నాయుడు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం కేవలం దాచుకో.. దోచుకో అనే ఆలోచన తప్ప ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశం కొంతైనా లేదని విమర్శించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైద్య విద్యను పేద, మద్య తరగతి విద్యార్థులకు చేరువ చేసేందుకు రాష్ట్రంలో 17 కొత్త మెడికల్ కాలేజీలు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తే... వాటిని అమలు కాకుండా అడ్డుకుంటూ పిపిపి విధానానికి తెరలేపడం దుర్మార్గమైన చర్యలని విమర్శించారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నామని తెలియజేసేందుకు కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రారంభించామని తెలిపారు. కోటి సంతకాల సేకరణ లేఖలను ... రాష్ట్ర గవర్నర్ కు వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో అందజేసి మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయాలన్న ఆలోచన వెనక్కి తీసుకోవాలని కోరడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ సాయినాథ్ రెడ్డి, నంద్యాల జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్, రాష్ట్ర మహిళా విభాగం జనరల్ శశికళ రెడ్డి, అంటే మేధావులు సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, అధికార ప్రతినిధిఅనిల్ అమృత రాజ్, క్రిస్టియన్ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు కారు రవి కుమార్, నంద్యాల జిల్లా వైసీపీ సెక్రెటరీ దేవనగర్ భాష, నంద్యాల జిల్లా మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు టైలర్ శివ నంద్యాల జిల్లా లీగల్ సెల్లుఅధ్యక్షుడు రామసుబ్బయ్య , జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు టివి రమణ, జిల్లా వైసీపీ సెక్రెటరీ హరి, కౌన్సిలర్స్ కృష?మోహన్ మేస చంద్రశేఖర్ చంద్రశేఖర్ రెడ్డి కలాం భాష, చింపింగ్ బషీద్ కో ఆప్షన్ సభ్యులు సలముల్లా, వైసిపి నాయకులు లక్ష్మీనారాయణ, కిరణ్, మునయ్య, సాయిరాం రెడ్డి జాకీర్ హుస్సేన్,తదితరులు రహమతుల్లా, ఎద్దు రవి, జిల్లా సెక్రెటరీ అశోక్ రెడ్డి,పార్థుడు, పైలట్, కుమ్మరి రాముడు, శంకర్ నాయక్,సితార శ్రీను పాల్గొన్నారు

## బస్సు ప్రమాదకర దుర్ఘటన చాలా బాధాకరం

## సిపిఐ తీవ్ర దిగ్భ్రాంతి.

**ఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలి**

**బాధ్యులపై కఠిన చర్యలు....**

**మృతుల కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున ఎక్స్గ్రేషియా చెల్లించాలి.**

**ఘటన ప్రదేశాన్ని పరిశీలించిన సిపిఐ జిల్లా బృందం.**



**కర్నూలు నంది పత్రిక......** కర్నూలు సమీపంలో చిన్నటేకూరు దగ్గర జరిగిన బస్సు ప్రమాద సంఘటన ప్రదేశాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్.మునెప్ప ఎన్.లెనిన్ బాబు,జిల్లా కార్యవర్గ సభ్యులు కె.జగన్నాథం సిపిఐ నగర సహాయ కార్యదర్శిలు సి మహేష్,డి శ్రీనివాసరావు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు లు పరిశీలించారు.ఈ ఘటనపై వారు మాట్లాడుతూ హైదరాబాదు నుండి బెంగళూరుకు పోతున్న కావేరి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కర్నూలు సమీపంలో చిన్నటేకూరు దగ్గర తెల్లవారుజామున 3 గంటల సమయంలో జరిగిన ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 19 మంది మరియు బస్సు ఢీ కొట్టిన మోటార్ సైకిల్ పై వెళుతున్న ఒక వ్యక్తి (మొత్తం 20 మంది) మరణించడం చాల బాధాకరమని సిపిఐ తరపున తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.ఈ సంఘటన కు డ్రైవర్ నిర్లక్ష్యం తో పాటు రవాణా అధికారుల నిర్లక్ష్యము స్పష్టంగా కనపడుతున్నదని కావేరి ట్రావెల్స్ యాజమాన్యం నిబంధనలను ఉల్లంఘించారని బస్సు రిజిస్ట్రేషన్ ఒరిస్సా రాష్ట్రంలో చేసి తెలంగాణ,ఆంధ్ర,కరా?టక రాష్ట్రాలలో బస్సు తిప్పుతున్నారని, బస్సులో స్లీపర్ ఏర్పాటు కు పర్మిషన్ లేకపోయినా ఏర్పాటు చేశారని రవాణా అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయకుండా నిర్లక్ష్యం వహించడంతో ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యం ఇష్టారాజ్యంగా మారిందని పూర్తిస్థాయిలో విచారణ చేసి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి 1 కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని దెబ్బలు తగిలిన వారికి 5 లక్షలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రమాదంలో మరణించిన వారి మృతికి ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ప్రభుత్వ వైద్యశాలల సేవలను వినియోగించుకోవాలి

ప్రభుత్వ వైద్యశాలల సేవలను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా వైద్యాధికారి వెంకటరమణ అన్నారు. శుక్రవారం గంగాధర పీహెచ్సీని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది హాజరు రిజిస్టర్, అవుట్ పేషేంట్ రిజిస్టర్ ఇతర రికార్డులను పరిశీలించారు. వ్యాధిగ్రస్తుల వివరాలను పరిశీలించారు. అవుట్ పేషంట్లతో మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో బీపీ, షుగర్ వ్యాధులకు ఉచితంగా మందులు అందిస్తున్నట్లు తెలిపారు. ఫార్మసీ స్టోర్లలో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందుల నిల్వలను పరిశీలించారు. పిల్లల వ్యాధి నిరోధక టీకాలు నిల్వ ఉంచే ఐఎల్ఆర్ను దాని రోజువారి టెంపరేచర్ రికార్డులను పరిశీలించారు. ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో మహిళల స్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ... నంద్యాలలో కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన






**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 24. (నంది పత్రిక ):**వైఎస్సార్సీపీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నాయకత్వంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ చేపడుతున్న కోటి సంతకాల సేకరణకు నంద్యాలలో విశేష స్పందన లభించింది. నేడు వైఎస్సార్సీపీ నాయకులు బొమ్మలసత్రంలో 21,22,28,29, 30,31,32,33 వార్డులలో చేపట్టిన కోటి సంతకాల సేకరణకు ప్రజలు స్వఛ్ఛందంగా ముందుకు వచ్చి కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు తీసుకున్న నిర?యాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలియజేస్తూ స్వఛ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాలతో మద్దతు తెలిపారు. ఈ మేరకు ఈ నెల 28వ తేదీ నంద్యాలలో చేపడుతున్న ప్రజా ఉద్యమం నిరసన ర్యాలీని విజయ వంతం చేయాలని వైసీపీ నేతలు కోరారు.ఈ సందరరేగా మాట్లాడుతూ కోటి సంతకాల సేకరణకు నంద్యాలలో విశేష స్పందన లభించిందని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం లో ప్రారంభించిన 5 మెడికల్ కాలేజీలు లేవని అసత్య ఆరోపణలు చేయడం ఎంతో హాస్యాస్పదం అన్నారు. ఐతే ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ రాష్ట్రంలో 60 పీజీ మెడికల్ సీట్లు మంజూరు అయ్యాయని పేర్కొన్నారని, అందులో 19 పీజీ సీట్లు నంద్యాల మెడికల్ కళాశాలకు కేటాయించారని వెల్లడించడం జరిగిందన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీ కరణ చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసు కున్న దుర్మార్గమైన నిర?యాన్ని వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా,వైసిపి జిల్లా అధికార ప్రతినిధి అనిల్ అమృతరాజ్, నంద్యాలజిల్లా వైసిపి సెక్రటరీ దేవ నగర్ బాషా,రాష్ట్ర మహిళా విభాగం

జనరల్ సెక్రటరీ శశికళ రెడ్డి, నంద్యాల అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు శ్రీనివాసులు, మరియు వార్డు వైసిపి నాయకులు పాల్గొన్నారు





## ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన... ఎంపీ బైరెడ్డిశబరి





**జూపాడుబంగ్లా అక్టోబర్: 24:( నంది పత్రిక)** మండల పరిధిలోని భాస్కరపురం గ్రామంలో ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను శుక్రవారం ఎంపీ బైరెడ్డి శబరి ప్రారంభించారు. మహిళలు హారతి ఇచ్చి ఎంపీ బైరెడ్డి శబరికి స్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ ను ఎంపీ బైరెడ్డి శబరి లాంఛనముగా ప్రారంభించారు. అనంతరం బిందెను నీటితో నింపి మహిళలకు అందజేశారు. గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా ఎంపీ నిధులతో శుద్ధ జల కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు ప్రజలు ఆర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జి మాధవి, జి. గోవిందు, తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో గోపిక ృష?, ఆర్డబ్ల్యూఏఈ నాగేంద్రబాబు, మండల టిడిపి నాయకులు పోతలపాడు శివానందరెడ్డి, షేక్ సరిపద్దీన్ , ఆర్. బాల నారాయణ గౌడ్, టిడిపి నాయకుడు వెంకటస్వామి, నాగేశ్వరరావు, వీఆర్వోలు, రెవిన్యూ సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు, టిడిపి నాయకులు కొణిదెల రామక ృష?, బోయ పరమేష్, నరసింహులు,గౌతమ్, బోయపుల్లన్న, ఈశ్వర్లు, ప్రాతకోట బోయ రాముడు, ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఐక్యరాజ్యసమితి దినోత్సవం





### -ప్రపంచ శాంతి స్థాపనలో ఐక్యరాజ్యసమితి కృషి విశిష్టమైనది: డాక్టర్ రవి కృష్ణ

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 24 . (నంది పత్రిక ):**నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక శారదా విద్యాపీఠం పాఠశాలలో ఐక్యరాజ్యసమితి దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి క ృష?, పాఠశాల కమిటీ అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. డాక్టర్ రవి క ృష్ణ,డాక్టర్ సహదేవుడు మాట్లాడుతూ రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రపంచాన్ని యుద్ధాల బారి నుండి తప్పించి, శాంతి స్థాపన కోసం ఐక్యరాజ్యసమితి ఆవిర్భవించిందని, వివిధ విభాగాల ద్వారా ప్రపంచ ప్రజల సమగ్ర అభివ ృద్ధికి,ఆరోగ్య రక్షణకు,బాలల సంరక్షణకు,మానవ హక్కుల పరిరక్షణకు, దేశాల మధ్య సమన్వయం కోసం ఐక్యరాజ్యసమితి చేసిన కృషి విశిష్టమైనదన్నారు. ఈ సందరరేగా "ప్రపంచ శాంతి కోసం ఐక్యరాజ్యసమితి కృషి" అన్న అంశంపై పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్త ృత్వపు పోటీల విజేతలకు లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యుడు కశెట్టి చంద్రశేఖర్ సౌజన్యంతో బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు,నంద్యాల లయన్స్ క్లబ్ కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర్ రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట క ృష?య్య, పాఠశాల కమిటీ ప్రతినిధులు చెన్నకేశవులు, వసుంధర, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

**విజేతల వివరాలు:** వ్యాసరచన పోటీలో మీనాక్షి,చందు,జగదీష్ వరసగా ప్రథమ,ద్వితీయ,త ృతీయ స్థానాలు సాధించగా,గౌరీ, మహమ్మద్ స్పెషల్ జ్యూరీ బహుమతులు అందుకున్నారు. వక్త ృత్వపు పోటీలో తరుణ్,శశాంక్,అష్రఫ్ వరుసగా ప్రథమ,ద్వితీయ, త ృతీయ బహుమతులు సాధించగా, స్పెషల్ జూరి బహుమతులు అఫాన్, మానస అందుకున్నారు.





## చూసి చూడనట్లు వదిలేస్తున్న ఆర్ అండ్ బి అధికారులు..!

### క్వాలిటీ లేని డ్రైనేజీ గోడ కూలిపోవడంతో ప్రజల్లో ఆగ్రహం!





**పోరుమామిళ్ల, అక్టోబర్ 24 (నంది పత్రిక):** పోరుమామిళ్ల ప్రభుత్వ కళాశాల క్లబ్ మధ్యలో నిర్మాణంలో ఉన్న డ్రైనేజీ కాలువలో నాణ్యతలేని పనులు జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిన్న రాత్రి పడిన వర్షానికి గోడ కూలిపోవడంతో స్థానిక ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ విషయంపై ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సెక్రటరీ ఫణి రావు ఆవేదన వ్యక్తం చేస్తూ ం "ఎటువంటి ఐరన్ రాడ్లు వేయకుండా గోడలు నిర్మించడం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటమే" అని వ్యాఖ్యానించారు. కాంట్రాక్టర్ తన పని తాను చేసుకుంటూ వెళ్లిపోతుండగా, అధికారులు మాత్రం చూసీ చూడనట్టు మౌనం వహిస్తున్నారని ఆయన విమర్శించారు ఆర్ అండ్ బి శాఖ అధికారులు క్వాలిటీ కంట్రోల్‌పై శ్రద్ధ చూపకుండా, ఆఫీసుల్లో కూర్చొని ఫైల్స్ మీద సంతకాలు చేసేవారుగా మారిపోయారని ఫణి రావు తీవ్రంగా ఎద్దేవా చేశారుప్రజలు ప్రస్తుతం "ఇకైనా జిల్లా కలెక్టర్ స్పందించి కాంట్రాక్టర్, అధికారులపై తగు చర్యలు తీసుకోవాలి" అని కోరుతున్నారు. అంబేద్కర్ చౌక్ నుంచి ప్రారంభమైన ఈ డ్రైనేజీ కాలువ నిర్మాణం కొంత దూరం వరకే సాగింది, కానీ అది కూడా ఏ స్థాయిలో నాణ్యతతో నిర్మించబడిందో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## అన్న క్యాంటీన్లను పకడ్బందీగా నిర్వహించాలి

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



**కర్నూలు నంది పత్రిక...** ...నగరంలోని అన్న క్యాంటీన్లను పకడ్బందీగా నిర్వహించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. క్యాంటీన్‌లో భోజన నాణ్యత, పరిశుభ్రత, బరువు, తదితర అంశాలను సమీక్షించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా చూడాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అన్న క్యాంటీన్లపై ఫిర్యాదులను రానియొద్దని, ప్రజలు సంత ృప్తి చెందే విధంగా సేవలు అందించాలని సూచించారు. పర్యవేక్షక నోడల్ అధికారులు, నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. అనంతరం కమిషనర్ గాయత్రీ ఎస్టేట్ కూడలి వద్ద కుదింపునకు ప్రతిపాదనలు ఉన్న ప్రాంతాన్ని పరిశీలించారు. రహదారి విస్తరణ, ట్రాఫిక్ సౌకర్యం, భద్రతా అంశాలపై అధికారులు చర్చించారు. కుదింపు ప్రక్రియలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈ మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నెరవేరుతున్న పేదవాడి సొంతింటి కల

ప్రజా ప్రభుత్వంలో పేదవాడి సొంతింటి కల నెరవేరుతుందని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీని వాస్ అన్నారు. మండలంలోని పోశెట్టి పల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన ఇందిరమ్మ ఇళ్ల గ ృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొ న్నారు. ఈసందరరేగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయాలకు అతీతంగా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసామన్నారు. వేములవాడ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు శరవేగంగా జరగుతున్నాయన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టిస్తామని మోసం చేసిందన్నారు. ప్రజా ప్రభుత్వంలో పేద వాడి ఇంటి నిర్మాణం కోసం 5లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నామ న్నారు. నిస్సహాయులకు సహాయాన్ని అందించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వ ర్యంలో ప్రభుత్వం ముందుకుపోతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశానికే ఒకరోల్ మాడల్‌గా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమి టీ చైర్మన్ రొండి రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వకులాభర ణం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో రాజకీయ పార్టీలకు అతీతంగా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నా మని, పేద ప్రజల భ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గుర్రంవానిపల్లిలో ఇందిరమ్మ ఇంటి గ ృహప్రవేశానికి హాజరై లబ్దిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందరరేగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పూరి గుడిసెల్లో, రేకుల షెడ్లల్లో నివసించే వారిని ప్రభుత్వం గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. పేద ప్రజలక గతంలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చామని, మళ్ళీ అధికారంలోకి వచ్చి ఇందిరమ్మ ఇల్లు ఇస్తున్నామని గుర్తు చేశారు. ఇల్లు లేని పేద ప్రజల కోసం ఆలోచించి ఇల్లు కట్టి ఇవ్వాలన్న ఆలో చన చేసిన మహోన్నత వ్యక్తి ఇందిరా గాంధీని



కొనియాడారు. ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షుడు పిల్లి కనుకయ్య, ఆగయ్య, సత్తయ్య, లింగయ్య ఉన్నారు.

# లింగాపురం గ్రామాన్ని సందర్శించిన మలేరియా అధికారులు



**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 24:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామంలో శుక్రవారం మలేరియా బృందం సందర్శించి యాంటీ లార్వా ఆపరేషన్ ను నిర్వహించారు. నంద్యాల సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి తోపాటు వైద్య సిబ్బంది గ్రామంలోని షెడ్యూల్ కులాలకు చెందిన కాలనీ ని సందర్శించారు. కాలనీలో యాంటీ లార్వా ఆపరేషన్ నిర్వహించి అబేటు ద్రావణాన్ని పిచికారి చేయించారు. మురుగు కాలువలను శుభ్రం చేయించారు. 50 ఇళ్లలో పవిత్రం ద్రావణాన్ని కూడా పిచికారి చేయించారు. రెండు రోజుల క్రితం ఇదే గ్రామానికి చెందిన మెట్ల కేశాలు అనే వ్యక్తి జ్వరంతో బాధపడుతూ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. మెట్ల కేశాలు అనే వ్యక్తి డెంగ్యూ వ్యాధి కారణంగా మృతి చెందాడని వదంతులు రావడంతో మలేరియా అధికారులు కలవడానికి గురయ్యారు. ఈ విషయంపై నంద్యాల కర్నూలు ప్రభుత్వాసుపత్రులలో కేశాలు మృతికి మృతిపైకేశాలు మృతికి మృతిపై గల కారణాలను విచారించారు. మెట్ల కేశాలకు తాగుడు అలవాటు ఉందని అతిగా తాగడం వల్ల లివర్తోపాటు, ఊపిరితిత్తులు కూడా బాగా దెబ్బతిన్నాయని గుర్తించారు. ఈ కారణంగానే అవయవాలు ఇనొక్షన్కు గురై జ్వరం రావడంతో ఆస్పత్రిలో చేరాడని మలేరియా అధికారుల విచారణ తేలింది. మెట్ల కేశాలకు జ్వరం రావడంతో నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో చేరాలని పరిస్థితి విషమించడంతో కర్నూలు ప్రభుత్వాసులకు శివారునంద్యాల ప్రభుత్వాసుపత్రిలో చేరాడ ని పరిస్థితి విషమించడంతో కర్నూలు ప్రభుత్వాసు పత్రికి సిఫారసు చేశారని అక్కడ కోలుకోలేక కార్డియాకరెస్టుకు గురై మృతి చెందాడని అక్కడి వైద్యులు నిర్ధారించారని జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర రావు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మలేరియా అధికారులు లింగాపురం గ్రామానికి సందర్శించి ఆ ప్రాంత ప్రజలకు వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సబ్ యూనిట్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి తో పాటు ఎంపీహెచ్ఈఓ వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు, హెల్త్ అసిస్టెంట్లు మోహన్ నాయక్,మౌలాలి ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

**దుర్గంధంగా ఎస్సీ కాలనీ వీధులు** మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామంలోని షెడ్యూల్ కులాలకు చెందిన కాలనీలో వీధులు దుర్గంధ భరితంగా మారాయి. కాలనీలో సిమెంటు రోడ్లు వేసినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతూ ఉంది. రోడ్లు వేసినప్పటికీ ఇరుపక్కల డ్రైనేజీ నిర్మాణాలు లేకపోవడంతో చిన్నపాటి వర్షాలు కురిసినప్పటికీ వర్షపు నీరంతా రోడ్లపైనే నిల్వ ఉండిపోతున్నాయి. దీనికి తోడు కొంత మంది వ్యక్తులు ఇరుపక్కల రోడ్లను ఆక్రమించుకొని గోడలు కట్టేశారు. మరి కొంతమంది ఇళ్ళ ముందర ముళ్ళకంపలను కూడా వేసి రోడ్డు ఆక్రమించుకున్నారు. దీనివల్ల రోడ్డు ఎక్కువగా మారడంతో పాటు రోడ్డుపై నీరు నిల్వ ఉండిపోయి దోమలు వ్యాప్తి చెంది వ్యాధులకు గురి అవుతున్నారు. ఈ వ్యాధులు ప్రబలడానికి తామే కారణమవుతున్నారన్న నగ్న సత్యాన్ని కాలనీవాసులు గుర్తించడం లేదు. రోడ్డును ఆక్రమించుకున్న వ్యక్తులపై చర్యలు చేపట్టి ఆక్రమణలను తొలగించాలని కాలనీవాసులు అధికారులకు విజ్ఞప్తి చేస్తూ ఉన్నారు.



# మొక్కజొన్న ధాన్యాన్ని పరిశీలించిన :ఏ వో - అమ్మిరున్నిసా బేగం



**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలం కేంద్రం, కొత్తపల్లి గ్రామాలలో శుక్రవారం మొక్కజొన్న ధాన్యన్ని మండల వ్యవసాయ అధికారి "అమీరున్నిసా బేగం" పరిశీలించారు. రైతులు ధాన్యం నిలువ చేసుకునేటప్పుడు ఎత్తు ప్రదేశాలలో ఆరబోసుకోవాలి అని తెలియచేసారు. రైతులు లోతట్టు ప్రదేశాలు లేక పొలాల్లో పంట ఆరబోసుకోవడం వల్ల వర్షము పడినప్పుడు ధాన్యం నీటిలో తడిచి మొలకలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటయని సూచించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం, విస్తరణ అధికారులు శ్రీనివాసులు, నాగశ్రీ, రైతు సేవా సిబ్బంది జావీద్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనా స్థలాన్ని పరిశీలించిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి




**కల్లూరు నంది పత్రిక....** కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనా స్థలాన్ని పరిశీలించిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మరియు కర్నూల్ నగర మేయర్ బి వై రామయ్య ఉలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నటేకూరు నాయకల్లు ఫ్లై ఓవర్ మధ్య హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న కావేరి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో 40 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు.. ఈరోజు తెల్లవారుజామున బైక్ ను డి కొనడంతో బస్సు నుండి ఇందనం లీక్ కావడంతో ప్రమాదం జరిగింది.. విషయం తెలుసుకున్న కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు.

# బద్వేల్ అభివృద్ధి కోసం కేటాయించిన 130 కోట్లు ఎక్కడ?

**కుంటుబడిన బద్వేల్ అభివృద్ధి పనులు.**
**నిద్రలో ఉన్న మున్సిపాలిటీ అధికారులు**
**తద్వారా ప్రజల ఇక్కట్లు.**
**సిపిఐ పట్టణ కార్యదర్శి పి బాలు**

**బద్వేల్,అక్టోబర్ 24 (నంది పత్రిక ):** బద్వేల్ మున్సిపాలిటీ చిన్నపాటి వర్షానికి ప్రధాన రహదారులు నిత్యం జనం తిరిగేటువంటి ప్రాంతం జలమయం అవుతుంటే పాలకులు, అధికారులు గుడ్లప్పగించుకొని చూస్తున్నారని అభివృద్ధికి నోచుకోని ఈ పరిస్థితిని ప్రజలు కూడా గమనిస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ కార్యదర్శి పి బాలు అన్నారు. బ్రహ్మంగారు చెప్పినట్టు బద్వేల్ బస్తి అవుతుంది కానీ అభివృద్ధికి నోచుకోలేదు. కొందరు పాలకులను అడ్డపెట్టుకొని భూకబ్జాలకు పాల్పడి వారి ఇష్టానుసారంగా బద్వేల్ చుట్టూ ఉన్న భూములు, స్థలాలు, వాగులు వంకలు కల్వర్టులు ప్రధాన రహదారుల సైతం కూడా ఆక్రమించుకొని సొమ్ము చేసుకున్నారు అన్నారు. వంకలో వాగులు ఆక్రమించిన వారికి నోటీసులు ఇచ్చిన కమిషనర్ మళ్ళీ వాళ్ళకి ఎలా పరిమిషన్ ఇచ్చారో ఆయన సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది గత ప్రభుత్వ హయాంలో స్వయాన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 130 కోట్లు బద్వేల్ మున్సిపాలిటీ అభివృద్ధికి ఖర్చు చేయాలని నిధులు విడుదల చేస్తే ఆ 130 కోట్ల నిధులు ఎక్కడ ఖర్చు పెట్టారు ఏం చేశారు అనేటువంటి దానిపైన మున్సిపల్ కమిషనర్ శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఆ డబ్బును డ్రైనేజీ వ్యవస్థకు గాని, రోడ్ల అభివృద్ధికి, వెనుకబడిన ఎస్సీ ,ఎస్టీ,ముస్లిం మైనారిటీ ప్రాంతాల అభివృద్ధికి శాశ్వతం పరిష్కారం చూపించకపోవడం దారుణమని అన్నారు. వర్షం వచ్చిన ప్రతిసారి ప్రధాన రహదారులు జలమయం అయిపోవడం ప్రజలు తీవ్రమైనటువంటి ఇబ్బందులతో పాటు రోగాల బారిన పడి అనారోగ్యంతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన రహదారులే ఇలా ఉంటే స్లమ్ ఏరియాలో ఎలా ఉన్నాయో కమిషనర్ గమనించాలి ఆ ఏరియాలో పర్యటన చేయాలి . వారి శాశ్వత సమస్యలకు పరిష్కారం చూపించాలని ఆయన అన్నారు పాలకులు చేసిన అన్యాయాలను ఎదిరించలేని దీనస్థితిలో అధికారులు ఉన్నారని. నామ మాత్రపు పనులతో కాలం వెళ్ళబుచ్చే పరిస్థితి దాపురించిందని అన్నారు. డ్రైనేజీ వ్యవస్థలను ప్రధాన రహదారుల్లో మురికి నీటిని ఒక ప్రత్యేక కాలువలను ఏర్పాటు చేసి తద్వారా ఆ నీటిని చెరువులకు తరలించే ప్రత్యామ్నాయ మార్గాలను ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చేయాలని ఈ సందరర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ పట్టణ సహాయ కార్యదర్శి పొంగూర్ నాగరాజు దివ్యాంగుల రాష్ట్ర సమితి అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు ఏరియా కార్యవర్గ సభ్యులు జివిల్ నరసింహ ఏఐవైఎఫ్ నాయకులు శీను పట్టణ నాయకులు వెంకటేష్ ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతనంగా వచ్చిన కర్నూలు జిల్లా జైలు శాఖ అధికారి



**కర్నూలు నంది పత్రిక.....** నూతనంగా వచ్చిన కర్నూలు జిల్లా శాఖ అధికారి జి. రామకృష? యాదవ్ మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛమిచ్చి కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్థి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి ను జిల్లా కోర్టు నందు కలిశారు.

# అబ్జర్వేషన్ హోమ్ ఫర్ బాయ్స్, కర్నూలు ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి



**కర్నూలు నంది పత్రిక.....** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్థి సూచనాల మేరకు కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి శుక్రవారం కర్నూలు నందు గల అబ్జర్వేషన్ హోమ్ ఫర్ బాయ్స్ ను తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించి పిల్లలకు అందిస్తున్న ఆహారం తనిఖీ చేశారు. అక్కడ ఉన్న పిల్లలకు ఎవరికైనా న్యాయ వాది లేకుంటే ఉచిత న్యాయ వాదిని నియమించి వారి కేసులను పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం ఆ కాంపౌండ్ లోనే గల చైల్డ్ వెలేరే కమిటీ చైల్డ్ వెలేరే కమిటీకార్యాలయం సందర్శించి రిజిస్టర్లను పరిశీలించారు.ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి చట్టంతో వివేదించబడిన బాలలకు సంబందించిన చట్టాలను, ఉచిత న్యాయ సహాయమును గురించి తెలియజేశారు. పిల్లలు లీగల్ సర్వీసెస్ ఆక్ట్ 1987 ద్వారా ఉచిత న్యాయ సహాయంను పొందుటకు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్జర్వేషన్ హోమ్ సూపరింటెండెంట్ హుస్సేన్ బాష, సిడబ్ల్యూసీ చైర్మన్ జుబేదాబేగం, జూవే నైల్ జస్టిస్ బోర్డు చైర్మన్ అపర?, మెంబెర్స్ సునీత మాధవి ఆయా సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గల్ఫ్ కి వెళ్లి మోసపోతున్న మహిళలకు అండగా శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటుకు చర్యలు



**ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలి**
**నైపుణ్య అభివృద్ధి శిక్షణ కోర్సులు నిర్వహణకు నరసాపురంలో భవనాన్ని పరిశీలించాలి**
**పెద్దమైన వాని లంక గ్రామస్తులకు పీఎంఏవైజి పథకం కింద 78 మంది లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలి**
**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**నరసాపురం(పి.ఏం లంక):చీఫ్ బ్యూరో అక్టోబర్ 24, నంది పత్రిక** జిల్లాలో చాలా మంది మహిళలు సరైన అవగాహన లేక గల్ఫ్ దేశాలకు వెళ్లి మోసపోతున్నారని, వారికి అండగా నిచ్చేందుకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని రూపొందించి అమలకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు

శుక్రవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పెద్దమైన వాని లంక డిజిటల్ భవనాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందరరేలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండి అండ్ సీఈవో గుమ్మల గణేష్ కుమార్ జిల్లా కలెక్టర్ ను కలిసి డిజిటల్ భవనంలో కొనసాగుతున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణలపై చర్చించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లా నుండి ఎంతోమంది మహిళలు సరైన అవగాహన లేక గల్ఫ్ దేశాలకు వెళ్లి మోసపోతున్నారని, వీరికి అండగా నిలిచేందుకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనికి సంబంధించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించి అమలకు చర్యలు తీసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిని ఆదేశించారు. గల్ఫ్ కి వెళ్లే ప్రతి ఒక్కరి పూర్తి వివరాలను రిజిస్టర్ చేయాలన్నారు. ఇలా చేయడం వల్ల మధ్యవర్తులు, ఏజెంట్లు బారిన పడకుండా నిరోధించడానికి వీలవుతుందన్నారు. సముద్రతీర ప్రాంతంలోని మత్స్యకార ఎస్ హెచ్ జి మహిళలకు సముద్రపు నాచు సాగుపై శిక్షణను అందించడం జరిగిందని, దీని ద్వారా అదనపు ఆదాయాన్ని అర్జించేందుకు అవకాశాన్ని కల్పించడం జరిగిందని స్కిల్ డెవలప్మెంట్ సీఈఓ కు వివరించారు. ఐటిఐ., పాలిటెక్నిక్ కోర్సులు పూర్తి చేయడం ద్వారా ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని ఈ దిశగా యువతను ప్రోత్సహించాలని సూచించారు. డిజిటల్ భవన్ లో శిక్షణా తరగతులు నిర్వహించినట్లే మరికొన్ని శిక్షణలను ఇచ్చేందుకు నరసాపురంలో అనువుగా ఉన్న భవనాన్ని పరిశీలించాలని ఆర్డీవోను ఆదేశించారు. పెద్దమైన వాని లంక గ్రామస్తులలో అర్హులైన 78 మంది లబ్ధిదారులను ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పథకం కింద రిజిస్టర్ చేసి ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని హౌసింగ్ పీడీని ఆదేశించారు. బ్రాకిష్ వాటర్ ఆక్వా సాగుదారులు సిఎఎ రిజిస్ట్రేషన్లు వెంటనే పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ట్రక్ షీట్ ను ఏర్పాటు చేసిందని, రిజిస్ట్రేషన్ లు చేయుటకు శిక్షణ పొందిన యువత దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పీఎం లంక పర్యటన ముగించుకొని తిరిగి వస్తున్న సమయంలో మార్గం మధ్యలో తూర్పుతాళ్ల లక్కవరం వద్ద కొంతమంది గ్రామస్తులు జిల్లా కలెక్టర్ కారుని ఆపి త్రాగునీటి పైపులో వర్షపు నీరు కలిసి వస్తున్నదని ఈ సమస్యను పరిష్కరించాలని కోరడంతో, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి రెండు రోజుల లోపుగా సమస్యను పరిష్కరించాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారిని ఆదేశించారు. ఈ సందరరేలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండి అండ్ సీఈవో గుమ్మాల గణేష్ కుమార్, నరసాపురం ఆర్డీవో దాసిరాజు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ లోకమాన్, జిల్లా గృహనిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి పిఆర్ఓ పి.మోహనరావు, తహసిల్దార్ ఎన్ఎస్ఎస్వీ ప్రసాద్, ఉన్నారు. .





# ఎల్ఆర్యస్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



**కర్నూలు నంది పత్రిక....** నగర పరిధిలోని అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్యస్) పథకానికి సంబంధించి వచ్చిన దరఖాస్తులను క్షుణ?ంగా పరిశీలించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు, ప్లానింగ్ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. అంతకుముందు "ఓపెన్ ఫోరం" కార్యక్రమంలో ప్రజల నుండి పలు ఫిర్యాదులను స్వీకరించి, సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. ఎల్ఆర్యస్ పథకం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ముగిసినందున, వచ్చిన 1,800 దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించాలని సూచించారు. అక్రమ నిర్మాణాలపై తీసుకున్న చర్యల వివరాలతో సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, డిసిసి వెంకటరమణ, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, సూపరింటెండెంట్ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు బస్సు ప్రమాదం దురదృష్టకరం

## ప్రమాదం పై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం రాష్ట్ర హోం శాఖా మంత్రి వంగలపూడి అనిత

కర్నూలు, నంది పత్రిక....కర్నూలు బస్సు ప్రమాదం దురదృష్టకరం అని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు..శుక్రవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ఉన్న వ్యాస్ ఆడిటోరియం లో చిన్నటేకూరు వద్ద జరిగిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనపై హోం శాఖ మంత్రి వర్యులు వంగలపూడి అనిత, రవాణా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రెస్ కానారేన్స్ నిర్వహించారు. ఈ సందఠరేగా హోం శాఖ మంత్రి మాట్లాడుతూ ప్రైవేట్ ట్రావెల్స్ కు చెందిన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్ నెంబర్ %ణఱ 01చీ% 9490 హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న సమయంలో తెల్లవారుజామున 3 గంటల నుండి 3.15 సమయంలో ప్రమాదానికి గురి అవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు... ప్రాథమిక సమాచారం మేరకు ఎదురుగా వస్తున్న బైక్ ను ఢీకొని, 15 నుండి 20 మీటర్ల దూరం వరకు అలాగే తీసుకొని వెళ్లడం ద్వారా వచ్చిన స్పార్క్ వల్ల మంటలు చెలరేగి 19 మంది చనిపోవడం జరిగిందన్నారు.. అందులో 17 మంది పెద్దవాళు 2 చిన్నపిల్లలు ఉన్నారని, వీరు చనిపోవడం చాలా దురదృష్టకరమైన విషయం అన్నారు.. ప్రమాద ఘటన తెల్లవారుజామున 3 గంటల నుండి 3.15 గంటల మధ్యలో జరిగిన తర్వాత 3.21 గంటలకు స్థానిక సిఐకు సమాచారం వచ్చిన వెంటనే పోలీస్, అగ్నిమాపక శాఖ వారు వెంటనే ప్రమాద ఘటన స్థలం వద్దకు వచ్చి రెస్క్యూ ఆపరేషన్ మొదలుపెట్టారన్నారు.. ప్రమాదఘటన గురించి సమాచారం వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, డీజీపీ, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులకు సమాచారం చేరవేశారన్నారు...ఘటన గురించి ప్రజా ప్రతినిధులకు తెలిసిన వెంటనే ఉదయం 6.30 గంటలకు ఘటన స్థలం వద్దకు చేరుకొని రెస్క్యూ ఆపరేషన్ కి సహాయ సహకారాలు అందించారన్నారు.. బస్సులో మొత్తం 39 మంది పెద్దవాళ్లు, 4 చిన్నపిల్లలు, ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఉన్నారన్నారు.. ఈ గుర్తు తెలియని వ్యక్తులు ఆరంగర్ చౌరస్తా దగ్గర ఎక్కడం జరిగిందని, అందులో ఒక్కరు దిగిపోయారన్నారు.. ప్రమాదం జరిగిన సమయంలో ఎక్స్ట్రా ఉన్న డ్రైవర్ వెనుక భాగంలో ఉన్న ఎగ్జిట్ డోర్ ను పగలగొట్టడం ద్వారా ప్రయాణికులు వారికి వారే రెస్క్యూ ఆపరేషన్ చేసుకొని కొంతమంది ప్రయాణికులు బయటికి రావడం జరిగిందన్నారు.. 23 మంది పెద్దవాళ్లు, 2 పిల్లలు, 2 డ్రైవర్లు మొత్తం కలిపి 27 మంది ప్రయాణికులు ప్రమాదం నుండి తప్పించుకొని సురక్షితంగా బయటికి రావడం జరిగిందన్నారు... గాయాలైన వారికి ట్రీట్మెంట్ అందిస్తున్నారన్నారు... అదే విధంగా 17 మంది పెద్దవాళ్లు, 2 చిన్నపిల్లలు మొత్తం కలిపి 19 మంది చనిపోయారన్నారు.. ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన వారు 6 మంది అని, వీరిలో బాపట్ల కి సంబంధించిన ధాత్రి, నెల్లూరు కి సంబంధించిన ఒక కుటుంబంలో



రమేష్, అనుజ మరియు వారి పిల్లలు శశాంక్, మౌనత లు , కోనసీమ నుండి శ్రీనివాసరెడ్డి లు అన్నారు.. తెలంగాణ రాష్ట్రం నుండి 6 మంది, ఒకరు ఒడిస్సా, ఒకరు బీహార్, ఇద్దరు తమిళనాడు, ఇద్దరు కరా?టక రాష్ట్రాల నుండి, ఒకరి మృత దేహం ఇంకా గుర్తించలేదన్నారు... డ్రైవర్ లను అదుపులోకి తీసుకొని వారు చెప్పిన ప్రాథమిక సమాచారం మేరకు ఎంక్వైరీ చేయడం జరుగుతోందన్నారు.. అదే విధంగా ప్రమాద సమయంలో మరణించిన బైకర్ పేరు శివ శంకర్, 24 ఏళ్ళు, తాండ్రపాడు గ్రామం అన్నారు.. చనిపోయిన వారి మృతదేహాలను గుర్తించేందుకుగాను ఫోరెన్సిక్ కి సంబంధించి 16 టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు... అందులో కేవలం డిఎన్ఏ పరీక్షలు చేసేందుకు గాను 10 టీం లు ఉన్నాయన్నారు.. 4 టీమ్ లు ఫిజికల్, బ్లాస్ట్ అనాలసిస్ చేసేందుకు ఉన్నాయన్నారు..2 టీం లు కెమికల్ అనాలసిస్ కొరకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.. ఇటువంటి ప్రమాద ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రమాదానికి కారణమైన వారి మీద తప్పకుండా చర్యలు తీసుకుంటామని కేసులు ఫైల్ కూడా చేయడం జరిగిందన్నారు.. ప్రమాదానికి గల కారణాలను అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామన్నారు.. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముఖ్యమంత్రితో మాట్లాడి ట్రాన్స్పోర్ట్, పోలీస్, రెవెన్యూ శాఖలతో కలిపి ఒక హైపవర్ కమిటీ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.. అదే విధంగా హైవే లో బస్సు లు ఎంత వేగంతో వెళ్లాలి అనే ఎస్ ఓ పి కూడా తయారు చేస్తామన్నారు..

**బస్సు ప్రమాద ఘటన హృదయ విదారకం**

**రవాణా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి** రవాణా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఘటన హృదయ విదారకమని పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన బస్ లకు అన్నిటిలోనూ ఆటోమేటిక్ గా ఫైర్ అలారం సిస్టం ఎనేబుల్ చేస్తున్నామని, తీసుకోవాల్సిన సేఫ్టీ మెజర్స్ అన్నీ తీసుకుంటున్నామన్నారు.. ప్రమాదానికి గురైన బస్సు 7 సంవత్సరాల బస్ కాబట్టి ఇందులో ఫైర్ అలారం సిస్టం లేదన్నారు.. హైవేల మీద ఈ విధంగా అగ్నికి సంబంధించి ఇది 3 వ ఇన్సిడెంట్ అన్నారు.. ఈ అంశం పై తెలంగాణ, కరా?టక రవాణా శాఖ మంత్రులతో నూతన గైడ్లైన్స్ వేసుకుని వచ్చే విధంగా చర్చించడం జరిగిందని,సెంట్రల్ వారితో కూడా మాట్లాడి ఇటువంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు.. బస్సులో వివిధ రకాల రాష్ట్రలకు సంబంధించిన వారు ప్రయాణం చేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెంది మరణించిన 6 మంది ప్రయాణికులకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా, క్షతగాత్రులకు 2 లక్షల రూపాయలను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ప్రకటించడం జరిగిందన్నారు.. అదే విధంగా కరా?టక తెలంగాణ రాష్ట్రాల మంత్రులతో మాట్లాడ్డం జరిగిందని వారు కూడా మనం ఇచ్చే విధంగానే ఎక్స్గ్రేషియా ప్రకటిస్తున్నారన్నారు... తమిళనాడు, ఒరిస్సా, బీహార్ రాష్ట్రాలకు సంబంధించిన వారికి కూడా ఇదేవిధంగా ఎక్స్గ్రేషియా వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.అంతకముందు కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనా స్థలాన్ని హోం శాఖ మంత్రి వర్యులు వంగలపూడి అనిత, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లు పరిశీలించారు..ప్రమాదం ఏ విధంగా జరిగిందని వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు... అనంతరం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో వైద్య చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు.. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రులు వైద్యులను ఆదేశించారు.... మంత్రుల వెంట డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ఆంధ్రప్రదేశ్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (%ఖీూా%) డైరెక్టర్ జి. పాల రాజు, కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ బాబు, టిటిడి బోర్డు మెంబర్ మల్లెల రాజశేఖర్, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎం గ్రీన్ ఎనర్జి సోలార్ ప్రాజెక్టుకు కేటాయించిన భూమిని పరిశీలించిన జెసి

నంద్యాల/పాణ్యం, అక్టోబర్ 24: పాణ్యం మండలం, కంది కాయలపల్లె గ్రామంలో నిర్మించే ఏఎం గ్రీన్ ఎనర్జీ సోలార్ ప్రాజెక్టు కు కేటాయించిన భూమిని శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్ల బత్తుల కార్తీక్ పరిశీలించారు. ఈ సందఠరేగా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మాట్లాడుతూ...



ఏఎం గ్రీన్ ఎనర్జి సోలార్ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి దాదాపు 68 ఎకరాల భూమి కేటాయించడం జరిగిందన్నారు. ఈ భూమికి సంబంధించి హద్దులు మ్యాపులను జెసి పరిశీలించి ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి పలు సూచనలు సలహాలను రెవెన్యూ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో విశ్వనాథ్, తహసిల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి, సోలార్ ప్రాజెక్టు ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ అక్షరాస్యత సాధిద్దాం.... ఎంపీడీవో భాగ్యలక్ష్మి

రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 24 (నంది పత్రిక) : సంపూర్ణ అక్షరాస్యత సాధించే దశగా ఉల్లాస్ అక్షరాస్యత వాలంటీర్లు కృషి చేయాలని ఎంపీడీవో భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమం పై వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో ఎంపీడీవో మాట్లాడుతూ రుద్రవరం మండలంలో దాదాపు 320 మంది ఉల్లాస్ వాలంటీర్లు ఎంపిక చేయడం జరిగిందన్నారు. వీరిలో ఒక్కొక్కరు 10మంది నిరక్షరాశులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు.15 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల లోపు ఉన్న చదువురాని వారిని గుర్తించి వారికి అక్షరాలు నేర్పాలన్నారు. సాయంత్రం సమయంలో 1 గంటపాటు చదువు నేర్పాలన్నారు. రుద్రవరం మండలంలో సంపూర? అక్షరాస్యత సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందఠరేగా వాలంటీర్లను కోరారు. కార్యక్రమంలో వెలుగు ఏపిఎం వసంతకుమారి, ఉపాధి ఈసీ సుబ్బన్న, వయోజన విద్య సూపర్వైజర్ ఫయాజ్ వెలుగు సీసీలు వాలంటీర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## పనుల్లో నాణ్యతలోపిస్తే చర్యలు తప్పవు

### - నంద్యాల ఆర్డబ్ల్యూ ఎస్ ఎస్ఈ శ్రీనివాసులు

కొత్తపల్లి - నంది పత్రిక : ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకు నిర్మాణ పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని నంద్యాల ఆర్డబ్ల్యూ ఎస్ ఎస్ఈ శ్రీనివాసులు సూచించారు. శుక్రవారం మండల కేంద్రం శివారుల్లో నిర్మిస్తున్న ఓవర్హెడ్ వాటర్ ట్యాంకు నిర్మాణ పనులను తనిఖీ చేశారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ. జలజీవన్ మిషన్ ద్వారా రూ.70 లక్షల వ్యయంతో ట్యాంకు నిర్మాణ పనులు చేపట్టామన్నారు. సుమారు 90 వేల లీటర్ల సామర్థ్యంతో కొత్తపల్లి, భ్రమరాంభగిరిజన గూడెంలోని ఇంటింటికి త్రాగునీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. నవంబర్ చివరిలోగా వాటర్ ట్యాంకు పనులు పూర్తిచేసి ప్రజలకు త్రాగునీటిని సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. పనులను నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే కాంట్రాక్టర్ లైసెన్సు రద్దుచేస్తామన్నారు. అధికారులు పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సక్రమంగా జరిగేలా చూడాలని చెప్పారు. ఆయన వెంట ఆర్డబ్ల్యూఎస్ డీఈఈ శ్రీనివాసరెడ్డి, ఏఈ జూబేర్, కాంట్రాక్టర్ ప్రశాంత్లు ఉన్నారు.



## ఓటర్లకు సౌక్యమంతంగా ఉండేలా పోలింగ్ కేంద్రాలు

### అదనంగా 60 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు

### కర్నూలు నియోజకవర్గ ఆర్వో, కమిషనర్ విశ్వనాథ్

కర్నూలు నంది పత్రిక..... నియోజకవర్గంలో ఓటర్లు సౌకర్యవంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా అందరికీ అందుబాటులో ఉండేలా అదనపు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం నగరపాలక



కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కర్నూలు నియోజకవర్గంలో ఇప్పటికీ ఉన్న 258 పోలింగ్ కేంద్రాలకు అదనంగా మరో 60 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు రూపొందించిన ప్రతిపాదనలపై ఆర్వో చర్చించారు. గతంలో ఓటర్ల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, ఒక్కో పోలింగ్ బూత్లో 1200 మంది వరకు ఓటర్లు ఉండేలా చూసుకొని అధికారులు, బిఎల్వోలు సంయుక్తంగా 60 పోలింగ్ బూత్లను గుర్తించామన్నారు. వీటిపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 27 లోపు తెలియజేయాలని సూచించారు. అందరి ఆమోదంతోనే ఎన్నికల సంఘానికి నూతన పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించండి

### జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్

నంద్యాల, నంది పత్రిక జిల్లా బ్యూరో,అక్టోబర్ 24 :- స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీ ప్రతినిధులు సహకరించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని డిఆర్ఓ ఛాంబర్ నందు ఓటర్ల జాబితా రూపకల్పనపై గుర్తింపు పొందిన



రాజకీయ పార్టీ ప్రతినిధులతో డిఆర్ఓ సమావేశం నిర్వహించారు. ఈ సందఠరేగా జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ మాట్లాడుతూ.... జిల్లాలో స్వఛమైన తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. ఓటర్ల జాబితాలో చనిపోయిన ఓటర్లు, మార్పులు, చేర్పులు, బూతు స్థాయి ఏజెంట్లతో పరిశీలించుకుని అభ్యంతరాలు ఉంటే ఈఆర్ఓ, ఏఆర్ఓలకు తెలియజేయాలని డిఆర్ఓ రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఒక పోలింగ్ స్టేషన్లో 12 వందల ఓటర్లు కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ బూతు నందు మరొక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజల నుంచి అందిన 6, 7, 8 ఫామ్స్ పెండింగ్ లేకుండా క్లియర్ చేయాలని ఎన్నికల విభాగం అధికారులకు తెలిపారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు సూచించిన అంశాలను ఎన్నికల సంఘానికి నివేదిస్తామని డిఆర్ఓ రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు బాల్యంలో చదువుకోవడమే తమ బాధ్యత: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



నరసాపురం (లక్ష్మణేశ్వరం)చీఫ్ బ్యూరో: అక్టోబర్ 24, నంది పత్రిక బాల్యంలో చదువుకోవడమే బాధ్యతగా మెలగాలి, ఆడపిల్లలు ఇతర వ్యాపకాలకు దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. శుక్రవారం నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం నక్కావారి పేటలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ తరగతి గదులను స్వయంగా పరిశీలించి విద్యార్థులతో కొద్ది సమయం ముచ్చటించారు. బాగా చదువుతున్నారా, సబ్జెక్టు టీచర్లు ఉన్నారా, పదవ తరగతి అనంతరం ఏ కోర్సు చేయాలనుకుంటున్నారు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యంలో చదువుకోవటం ఒక్కటే మీకు ఉన్న బాధ్యత అని, బాగా చదువుకోవాలన్నారు. ఇతర వ్యాపకాలకు దూరంగా ఉండాలని హితువు పలికారు. చదువుకునే వయస్సులో సెల్ ఫోన్లు చూసుకుంటూ సోషల్ మీడియాకు ఆకర్షితులయితే భవిష్యత్తు లక్ష్యాలను సాధించలేరని, ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదువుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే ఆడపిల్లలు తన కాళ్ళపై స్వశక్తితో నిలబడగలరని మంచి భవిష్యత్తును పొందగలరని సూచించారు. తల్లిదండ్రులకు మీపై ఎంతో ప్రేమ ఉండి మిమ్మల్ని దూరంగా వదిలి ఉండలేని పరిస్థితి ఉన్నాను మీకు మంచి భవిష్యత్తును కలుగజేయాలనే లక్ష్యంతో చదివించడానికి పంపిస్తున్నారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా ఫలితాలను సాధించి ప్రయోజకుల అవ్వాల్సిన బాధ్యత మీపై ఉందని ఉదొటించారు. పదో తరగతి అనంతరం డిప్లమా కోర్సులు అభ్యసించడం వలన మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, ఐటిఐ, పాలిటెక్నిక్, నర్సింగ్ కోర్సులు వంటిని వాటిని అభ్యసించి ఉద్యోగాల్లో స్థిరపడాలని సూచించారు. చిన్నారులు తయారుచేసిన హ్యాండీక్రాఫ్టును జిల్లా కలెక్టర్కు బహుమతిగా అందజేశారు. ఈ సందఠరేలో ఆర్డీవో దాసిరాజు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఏ.వి సూరిబాబు, బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్.కె శైలజ, తహసిల్దార్ ఎన్ ఎస్ ఎస్ వి ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## ప్రకృతి వ్యవసాయం రైతులకు ఎంతో మేలు

### పెట్టుబడి తక్కువ - ఆదాయం నిరంతరం

నంద్యాల, నంది పత్రిక జిల్లా బ్యూరో,అక్టోబర్ 24:- నంద్యాల జిల్లా ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు నిర్వాహణ విభాగం ఆధ్వర్యంలో జాతీయ ప్రాకృతి వ్యవసాయ విధానం నేపథ్యంలో "రైతు మాస్టర్ ట్రైనర్స్ గుర్తింపు శిక్షణ" కార్యక్రమం అక్టోబర్ 23 మరియు 24 తేదీలలో



విజయవంతంగా నిర్వహించబడింది. రెండవ రోజు శిక్షణ కార్యక్రమంలో, ఎంపిక చేసిన రైతు మాస్టర్ ట్రైనర్స్కు 6 నుండి 10 మంది ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ ను మ్యాప్ చేయడం జరిగింది. వీరు తమ స్వంత పొలాల్లో ప్రకృతి వ్యవసాయ మోడల్స్ ఏర్పాటు చేసి, నేర్చుకున్న పద్ధతులను ఇతర రైతులకు శిక్షణ రూపంలో అందించనున్నారు. అదనంగా, లీడ్ ఫార్మర్స్ను ఎంపిక చేసి, వారి పొలాల్లో కూడా మోడల్స్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రకృతి వ్యవసాయ మోడల్స్ సంఖ్యను పెంచే లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ సందఠరేగా డిపిఎం శ్రీనివాసులు మాట్లాడుతూ, "ప్రకృతి వ్యవసాయ విధానం రైతులకు తక్కువ పెట్టుబడితో స్థిరమైన మరియు నిరంతర ఆదాయం కల్పించడమే లక్ష్యం" అని పేర్కొన్నారు. అడిషనల్ డిపిఎం అబ్దుల్ సలాం మాట్లాడుతూ, "ప్రకృతి వ్యవసాయ విస్తరణలో మండల, గ్రామ సమాఖ్యలు కీలక పాత్ర పోషించాలనే దృష్టితో సప్తసూత్రాలను పాటించేలా చర్యలు తీసుకోవాలి. అవసరమైన ఆర్థిక సహాయాన్ని సెర్ప్ ద్వారా లోన్ రూపంలో పొందవచ్చని" తెలిపారు. అలాగే ప్రకృతి పద్ధతిలో సాగు చేసిన ఉత్పత్తులకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉండడం వల్ల రైతులు అధిక ఆదాయం పొందగలరని, ప్రతి మహిళ తమ ఇంటి పరిసరాల్లో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా రసాయన రహిత ఆహారం తీసుకుని ఆరోగ్యంగా జీవించవచ్చని సూచించారు. జిల్లా స్థాయి అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదం చాలా దురదృష్టకరం

### వైఎస్ఆర్సిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు మరియు కర్నూల్ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి



కర్నూలు నంది పత్రిక..... కల్లూరు మండలం చిన్నటేకూరు వద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనా స్థలాన్ని పరిశీలించిన వైఎస్ఆర్సిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు మరియు కర్నూల్ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి ఉలిందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నటేకూరు నాయకల్లు ఫ్లై ఓవర్ మధ్య హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న కావేరి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో 40 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు.. ఈరోజు తెల్లవారుజామున బైక్ ను డి కొనడంతో బస్సు నుండి ఇందనం లీక్ కావడంతో ప్రమాదం జరిగింది.. విషయం తెలుసుకున్న %వాఎ% మోహన్ రెడ్డి రెడ్డి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మరియు కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్ లో క్షతగాత్రులను పరామర్శించారు వారు మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో నరసింహులు యాదవ్,శీను,అంజి,భాష పాల్గొన్నారు.



# కలెక్టర్ అమ్మ... టీచరమ్మగా పాఠాలు నేర్పిన వేళ ... విద్యార్థులలో నూతన ఉత్సాహం



**నరసాపురంచీఫ్ బ్యూరో: అక్టోబర్ 24,నంది పత్రిక** ఆడపిల్లలు అబ్బాయిలు కన్నా మెండుగా చదువులో రాణించి, జీవితంలో స్థిరపడాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శుక్రవారం నరసాపురం ఎన్టీఆర్ కాలనీలోని బీసీ సంక్షేమ బాలికల వసతి గ ృహం, సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గ ృహాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా సందర్శించారు. జిల్లా కలెక్టర్ విద్యార్థుల రీడింగ్ రూమ్ ను సందర్శించి విద్యార్థినులతో ముచ్చటించారు. బాగా చదువుతున్నారా, వసతి గ ృహంలో మౌలిక వసతులు ఎలా ఉన్నాయి, భోజనం బాగుంటుందా, మీ తల్లిదండ్రులు స్థానికంగా ఉన్నారా, గల్ఫ్ లో ఉన్నారా తదితర ప్రశ్నలు అడిగి, వారి ప్రోగ్రెస్ పోర్టులను పరిశీలించారు. మార్కులు తక్కువగా వచ్చిన వారిని ప్రశ్నించారు. వారి సబ్జెక్టులపై పలు ప్రశ్నలను అడిగి సమాధానాలను రాబట్టారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అమ్మ, నాన్న విదేశాలకు వెళ్లి మిమ్మల్ని ఎందుకు చదివిస్తున్నారో విద్యార్థులు ఒకసారి ఆలోచన చేయాలన్నారు. మిమ్మల్ని వదిలి వెళ్ళడం ఎంతో కష్టమైనా, ఆర్థిక పరిస్థితులు ద ృష్ట్యా మిమ్మల్ని వదిలి వెళ్ళక తప్పని పరిస్థితి అని తెలిపారు. మీకు మంచి భవిష్యత్తు కల్పించాలనేదే వారి లక్ష్యం అని, వారి లక్ష్యానికి అనుగుణంగా మీరు చదివి ప్రయోజకులై వారికి చేదోడుగా నిలవాలన్నారు. అప్పుడు మీ వద్దనే మీ తల్లిదండ్రులు కూడా ఉంటారని అన్నారు. 8, 9 తరగతులలో బాగా చదువుకుంటే పదవ తరగతి మంచి మార్కులతో సులభంగా ఉత్తీర?త చెందడానికి తోడ్పడుతుందని తెలిపారు. వసతి గ ృహాల్లో మెరుగైన మౌలిక వసతులను సమకూర్చడం జరిగిందని, ఇందుకు తగిన విధంగా వసతి గ ృహాల్లో అనుకున్నంత చేరికలు ఎందుకు



లేవని వసతి గ ృహ సంక్షేమ అధికారులను నిలదీశారు. వసతి గ ృహాలు మౌలిక వసుతులపై తల్లిదండ్రులకు అవగాహన కలిగించి చేరికలను పెంచాలన్నారు. ఈ సందరరేలో ఆర్డీవో దాసిరాజు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఏ.వి సూరిబాబు, సహాయ బీసీ సంక్షేమ అధికారిని హుసునార బేగం, బీసీ వెలేరే హెచ్ డబ్ల్యూ ఓ ఖండవల్లి లీలా రాజేశ్వరి, సోషల్ వెలేరే హెచ్ డబ్ల్యు ఓ కనకదుర్గ, తహాసిల్దార్ ఎన్ ఎస్ ఎస్ వి ప్రసాద్, తదితరులు ఉన్నారు..

# మెడికల్ కళాశాల ల ప్రవేటీకరణ పై 28 న ర్యాలీ



**బనగానపల్లె అక్టోబరు 24 నందిపత్రిక** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 28న నిర్వహించబోయే ర్యాలీ లో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగ ఈ నెల 28వ తేదీన నిర్వహించబోయే ప్రజా ఉద్యమం ర్యాలీలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ప్రజా ఉద్యమం పోస్టర్ ను విడుదల చేశారు. వైయస్సార్ పార్టీ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపడుతున్న కోటి సంతకాల సేకరణకు ప్రజలనుండి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసిందన్నారు.25 లక్షల రూపాయల ఆరోగ్య శ్రీ పథకాన్ని అందించిన నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అయితే ఇప్పుడు ఆరోగ్యశ్రీ పథకం నిలుపుదలతో పేద రోగులు అవస్థలు పడుతున్నారని చంద్రబాబు మోసపో హామీలను నమ్మి ప్రజలు మోసపోయమంటున్నారని అన్నారు.కార్యక్రమం లో వైయస్సార్ పార్టీ రాష్ట్ర మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి అత్తర్ జాహిద్ హుస్సేన్, వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి అంబటి రవికుమార్ రెడ్డి, వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర ఎస్టీ విభాగం కార్యదర్శి ఈశ్వర్ నాయక్, జిల్లా వైఎస్ఆర్ పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, బనగానపల్లె మండల వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడు సన్నల జనార్దన్ రెడ్డి, వైఎస్ఆర్ పార్టీ నియోజకవర్గ మైనార్టీ విభాగం అధ్యక్షుడు అనిల్,యాగంటి దేవస్థానం మాజీ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, వైఎస్ఆర్ పార్టీ నాయకులు జిల్లెళ్ళ శంకర్ రెడ్డి, బండి బ్రహ్మనందరెడ్డి పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం మంచి ఉమ్మడి ప్రభుత్వ లక్ష్యం-ఎంపీ శబరి







**పాములపాడు అక్టోబర్ 24 (నంది పత్రిక)** పాములపాడు మండలంలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం చేసిన నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించారు. గ్రామంలో డాక్టర్ బైరెడ్డి శబరి అభివ ృద్ధి కార్యక్రమాలకు ముందడుగు వేస్తున్నారు. ఈ సందరరేగా లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ, సీఎం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం అన్నిరంగాల్లో ముందుకెలుతుందని, నంద్యాల జిల్లా సమగ్రాభివ ృద్ధికి ప్రణాళికా బద్ధంగా ముందుకు వెళుతున్నామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. మండల కేంద్రమైన పాములపాడు ఎస్. సి కాలనీలో రూ. 5 లక్షలతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సూపర్ సిక్స్ లో ఇచ్చినటువంటి హామీలను ప్రభుత్వం ప్రజలకు నెరవేరుతుందని అన్నారు. అలాగే రాష్ట్రాభివ ృద్ధికి దోహదపడే విధంగా సీఎం చంద్రబాబు పరిశ్రమల పై ప్రత్యేక ద ృష్టి సారించి గూగుల్ సంస్థను విశాఖకు తీసుకువస్తున్నారనీ, ప్రపంచ ప్రఖ్యాత టెక్ దిగ్గజాలతో భేటీ అయ్యి, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చి, స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు స ృష్టించి, అన్ని ప్రాంతాలు అభివ ృద్ధి చెందేలా చంద్రబాబు చేస్తున్న క ృషి ఫలితాలను ఇస్తున్నాయని ఆమె వివరించారు. విశాఖకు గూగుల్ రావడం రాష్ట్ర ప్రతిష్టను మరింత పెంచేలా ఉందనీ, దేశంలోనే అత్యుత్తమమైన 26 పాలసీలను రూపొందించి సంస్థల నిర్మాణానికి వేగంగా అనుమతులు, భూముల కేటాయింపు నుంచి పవర్ సప్లై వరకు ఒక్క అడ్డంకి లేకుండా సింగిల్ విండో క్లియరెన్స్ ఉమ్మడి ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన వాతావరణం కల్పించడం, సమర్థవంతమైన నాయకత్వం ఉండడంతో రాష్ట్రానికి గూగుల్, టీసీఎస్, ఆక్సెంచర్ వంటి టెక్ దిగ్గజాలు వస్తున్నాయని, గత వైసీపీ ప్రభుత్వం హయాంలో ఐదేళ్లలో వచ్చిన పెట్టుబడులు కంటే కూటమి ప్రభుత్వం ఏర్పడిని 16 నెలలోనే వచ్చిన పెట్టుబడులు అధికంగా రావడం జరిగిందిని, ఈ 16 నెలల్లో రాష్ట్రానికి . 11.20 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు 9.5 లక్షల ఉద్యోగావకాశాలు లభించాయని, గూగుల్ కంపెనీ రాకతో యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు యువతలో అందనున్నాయని, ఆత్మవిశ్వాసం పెంపొందించేలా, వారి అభివ ృద్ధికి బాటలు వేసేలా, యువతను ఒక బలమైన శక్తిగా మార్చేందుకు ఇటువంటి సంస్థలను రాష్ట్రానికి లోకేష్ సీఎం చంద్రబాబు, మంత్రి తీసుకువస్తున్నారని, అధునాతన టెక్నాలజీని విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు అందించాలని నైపుణ్య శిక్షణ కేంద్రాలతో పాటు వచ్చే విద్య సంవత్సరం నుండి పాఠ్యాంశాల్లో ఏఐ పాఠ్యాన్ని చేర్చనున్నారని, ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తూ మొన్న అమరావతికి క్వాంటం వ్యాలీని తీసుకువచ్చి, నేడు విశాఖకు గూగుల్ ను తీసుకురావడం జరిగిందని, ఇవి రాష్ట్రాభివ ృద్ధికి పెద్ద ఎత్తున దోహదపడతాయని, హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ రావడంతో టెక్ అభివ ృద్ధికి ఎలా గేమ్ చేంజర్ అయిందో, అలా ఇప్పుడు గూగుల్ విశాఖపట్నం కు రావడం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ అభివ ృద్ధికి గేమ్ చేంజర్ మారనుందని, రూ.55 వేల కోట్ల పెట్టుబడితో సౌత్ ఆశియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్ ను నిర్మించబోతోందనీ, రాష్ట్రాభివ ృద్ధిలో ఒక మైలురాయిగా నిలిచిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ ఎన్ ఎస్ టెలికామ్ సంస్థ సలహాకమిటీ సభ్యులు కురువ రమేష్, టైలర్ వెంకటస్వామి, పాములపాడు టీడీపీ నాయకులు గాండ్ల రవి, గాండ్ల సురేష్ ,కే వెంకటేశ్వర్లు, టేకూరి సాయి, అన్వర్ భాష,పాములపాడు సర్పంచ్ భాగ్యమ్మ,రాజశేఖర్, కురువ ఎల్లయ్య, సాయికుమార్, మిట్టకందాల చింతల కుమార్, బిజెపి మండల అధ్యక్షులు మురళీమోహన్, జనసేన రాము, తదితరులు పాల్గొన్నారు.

**ఘోర బస్సు ప్రమాదం ఘటనా స్థలంలో ఎంపీ బైరెడ్డి శబరి.. వివరాలు వెల్లడి..** కర్నూలు జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం చోటుచేసుకోవడం తెలిసిందే. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతున్న వేమూరి కావేరి ట్రావెల్స్‌కు చెందిన ప్రైవేట్ బస్సు అగ్నికి ఆహుతైంది. ఈ దురెటనలో 20 మందికి పైగా ప్రయాణికులు సజీవ దహనమయ్యారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో సుమారు 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. కర్నూలు సమీపంలోని చిన్నటేకూరు వద్ద ఎదురుగా వస్తున్న ఓ బైక్.. బస్సు ఫ్యూయల్ ట్యాంక్‌ను బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని ఎంపీ బైరెడ్డి శబరి తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఆమె ప్రమాద వివరాలను మీడియాకు వెల్లడించారు. ఇంధన ట్యాంక్‌ను బైక్ ఢీకొట్టడంతో క్షణాల్లో మంటలు వ్యాపించాయని, బస్సు 'బాంబులా పేలినట్లు' ఓ ప్రత్యక్ష సాక్షి చెప్పారని ఆమె వివరించారు. ప్రమాదం జరిగినప్పుడు చాలా మంది ప్రయాణికులు గాఢ నిద్రలో ఉన్నారు. అప్రమత్తమైన కొందరు వెంటనే బస్సు కిటికీల అద్దాలు పగలగొట్టి బయటకు దూకి ప్రాణాలు కాపాడుకున్నారు. మొత్తం 19 మందిని సురక్షితంగా బయటకు తీసుకురాగలిగామని ఎంపీ శబరి చెప్పారు. వీరిలో కొందరికి స్వల్ప గాయాలు, మరికొందరికి ఫ్రాక్చర్లు అయ్యాయని, అయితే ఎవరి పరిస్థితీ విషమంగా లేదని ఆమె స్పష్టం చేశారు. దురద ృష్టవశాత్తు, మిగిలిన వారి మ ృతదేహాలు పూర్తిగా కాలిపోయి గుర్తుపట్టలేని విధంగా ఉన్నాయని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. గంట, గంటన్నర వ్యవధిలో విచారణ పూర్తి చేసి, మ ృతుల వివరాలను వెల్లడిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ గారు వెంటనే స్పందించి బాధితులను అన్ని విధాలా ఆదుకోవాలని ఆదేశించారని బైరెడ్డి శబరి తెలిపారు.

**ఆరోగ్య కేంద్రము కొరకు వినతి పత్రం :** పాములపాడు 1 గ్రామ ఆరోగ్య కేంద్రము పునర్నిర్మాణము చేయుట ఆరోగ్య కర్త ఏఎన్ఎం ,మాధవి ఎంపీ బైరెడ్డి శబరి కి వినతి పత్రం సమర్పించారు. పాములపాడు విలేజ్ హెల్త్ సెంటర్ గత 3 సంవత్సరములుగా వుపయోగించుటకు వీలు కానీ పరిస్తులలో వుందిని ప్రజలకు అందించే సేవలకు తీవ్ర అంతరాయము ఏర్పడుతుందని గరవేతులకు మరియు చిన్న పిల్లలకు ప్రభత్వము వారి ద్వారా ఇచ్చే సేవలు గరవేతులను పరీక్ష చేయుటకు, పిల్లలకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకా ల వంటి కార్యక్రమమును నిర్వహించుటకు వీలు లేని పరిస్థితి నెలకొం దని అన్నారు. ప్రస్తుతము గ్రామ పెద్దలు ఇచ్చిన రూమ్ నందు కొన్ని రోజులు మా విధులు నిర్వహించాం, అయితే ఇప్పుడు ఇచ్చినటువంటి రూము ఖాళీ చేయాలని అన్నారు. వీటి ద్వారా నిర్వహణకు తీవ్ర అంతరాయము కలుగుతుంది, కాబట్టి దయచేసి ప్రభుత్వము వారి బిల్డింగ్ ను మరమ్మతులు చేయించి ఆరోగ్య ఉప కేంద్రాన్ని ప్రారంభంలోకి తీసుకు రావాలని ఆరోగ్య సిబ్బంది వినతి పత్రాన్ని అందించారు.

# కల్తీ మద్యం విక్రాయిస్తే కఠిన చర్యలు

## -నంద్యాల ఎక్సైజ్ సూపరెంట్ టాస్క్ ఫోర్స్ సి ఐ లక్ష్మణ్ దాసు



**కొత్తపల్లి - నంది పత్రిక :** గ్రామీణ ప్రాంతాల్లో కల్తీ మద్యం విక్రాయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నంద్యాల ఎక్సైజ్ సూపరెంట్ టాస్క్ ఫోర్స్ సి ఐ లక్ష్మణ్ దాసు తెలిపారు. శుక్రవారం కొత్తపల్లి మండలంలో ఎక్సైజ్ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఎర్రమఠం, శివపురం, దుద్యాల, కొక్కె రంచ గ్రామాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కల్తీ మద్యం లేకుండా చూడడమే లక్ష్యం అన్నారు. కల్తీ మద్యం వల్ల కుటుంబాలు నాశనం అవుతాయని కల్తీ మద్యం అరికట్టడానికి తనిఖీలు నిర్వహిస్తున్నా మన్నారు. అలాగే గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బెల్టు షాపులు నిర్వహిస్తున్న వారిపై ఎంతటి వారినైనా వదిలే ప్రసక్తి లేదన్నారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో బెల్టు అమ్ముతూ పట్టుబడితే జైలుకు పంపి బెయిల్ లేకుండా చేస్తామన్నారు. గ్రామాల్లో బెల్టు అమ్ముతున్న వారి సమాచారాన్ని అధికారులకు తెలిపి గ్రామాలను ప్రశాంతంగా ఉంచేందుకు ప్రజలు అధికారులకు సహకరించాలి అన్నారు. తనిఖీల్లో భాగంగా నలుగురిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఈ తనిఖీల్లో ఎస్సై రమేష్ బాబు హెడ్ కానిస్టేబుల్ రూప్ సింగ్ కానిస్టేబుల్ రవికుమార్ ఓబులేష్ పాములేటి నాగరాజు పలువురు ఉన్నారు.

# కచెరువు కట్ట వద్ద ఒరిగిన స్కూల్ బస్ 60 మంది స్కూల్ పిల్లలకు తప్పిన ప్రమాదం..



**గోపవరం, అక్టోబర్ 24 (నంది పత్రిక):** గోపవరం మండలం సంద్రపల్లి చెరువుకట్ట వద్ద 24/10/2025 న ఉదయం ఒక పెద్ద ప్రమాదం త ృటిలో తప్పింది. స్థానిక స్కూల్‌కు చెందిన విద్యార్థులను తరలిస్తున్న వ్యాన్ చెరువుకట్టపై సైడ్‌కు ఒరిగింది. పరిస్థితి గమనించిన డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి, తక్షణమే వాహనాన్ని ఆపి, స్థానికుల సహాయంతో విద్యార్థులను సురక్షితంగా కిందకు దించాడు. ప్రమాదం సంభవించిన సమయంలో బస్సులో దాదాపు 60 మంది విద్యార్థులు ఉన్నారని సమాచారం. కట్టపై వాహనం మరింత ఒరిగి ఉంటే విద్యార్థులంతా చెరువులో పడిపోయే ప్రమాదం తప్పేదని స్థానికులు తెలిపారు. అద ృష్టవశాత్తు ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. స్థానికులు డ్రైవర్ చాకచక్యాన్ని ప్రశంసించారు. ఈ ఘటనతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

# అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని వ్యక్తి మ ృతి.



**జూపాడుబంగ్లా అక్టోబర్ 24:( నంది పత్రిక)** మండల కేంద్రమైన జూపాడు బంగ్లాలో గుర్తుతెలియని వ్యక్తి అనుమానదాస్పద స్థితిలోమ ృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గురువారం రోడ్డుపై వెళు _న్న స్థానికులు వ్యక్తి మ ృతి చెందిన విషయం గమనించి జూపాడుబంగ్లా పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటన స్థలానికి ఏఎస్ఐ సంజీవ,కానిస్టేబుల్ మధు సంఘటన స్థలానికి చేరుకున్నారు. పరిసరాలను పరిశీలించగా మ ృతుడు కరా?టక ప్రాంతానికి చెందిన నారాయణస్వామి (51 ) ఆధార్ కార్డు ఆధారంగా పోలీసులు గుర్తించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక నందికొట్కూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మ ృతదేహాన్ని చూడడానికి స్థానిక ప్రజలు తరలివచ్చారు. వ్యక్తి మ ృతి పై విచారణ చేపట్టి న పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తున్నారు.

# అక్టోబర్ 27న తాడేపల్లిగూడెం మండలం ఆరుగోలనీలో ఖరీఫ్ సీజన్ కు తొలి దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం.



## జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

**తాడేపల్లిగూడెం చీఫ్ బ్యూరో అక్టోబర్ 24 నంది పత్రిక** తాడేపల్లిగూడెం ఆరుగొలను రైతు సేవా కేంద్రమును జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందరరేగా రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు ప్రారంభం ఏర్పాటుపై సిబ్బందితో సమీక్షించారు. టెక్నికల్ అసిస్టెంట్లు, సొసైటీ స్టాఫ్ తో మాట్లాడి శిక్షణ తరగతులు పూర్తయినవి లేనివి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతు సేవా కేంద్రం వద్ద కొనుగోలు కేంద్రాల గురించి అధికారులతో చర్చించారు. ప్రతి రైతు సేవా కేంద్రం వద్ద రైతులకు తెలిసే విధంగా వివరాలను డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు సంబంధించిన లావాదేవీలు, స్టాక్ రిజిస్టర్లు నిర్వహణ సంబంధించినవి పగడ్బందీగా ఉండాలని అన్నారు. రైతులకు అవసరమైన సలహాలు సూచనలు అందించాలన్నారు. తేమశాతం తెలిపే యంత్రాన్ని పరిశీలించారు. అనంతరం తాడేపల్లిగూడెం ఆర్డీవో కార్యాలయం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి సందర్శించారు ఆర్డీవో ఛాంబర్ లో సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులతో ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ 2025-26 ఖరీఫ్ సీజన్లో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయుటకు ఈనెల 27వ తేదీ సోమవారం ఆరుగోలను రైతు సేవా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్న ద ృష్ట్యా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి ఆర్ఎస్కేలో 50 శాతం గోనెసంచులు ఉండేలా చూడాలన్నారు. గోదాములలో సంచులను అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతులు వద్దనుండి ధాన్యం సేకరించడంలో ఎటువంటి అసౌకర్యము లేకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులు ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ ఎండి ఇబ్రహీం, డీఎస్ఓ ఎన్.సరోజ, ఏ ఎస్ ఓ ఎం.రవిశంకర్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్.గంగాధర్, ఎంఏఓ నారాయణరావు, తహసిల్దార్ ఎం.సునీల్ కుమార్, మండల వ్యవసాయ శాఖ అధికారి నారాయణరావు, ఎం ఎల్ ఓ లక్ష్మీకాంతం, జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు సామంతపూడి శ్రీరామరాజు, కార్యదర్శి కె.శ్రీనివాస్, ఆర్ఎస్కె సిబ్బంది, తదితరులు ఉన్నారు.



# దేశ భవిష్యత్తు బాలికలదే

## బాలికల పరిరక్షణకు కృషి చేయాలి



**మహానంది,అక్టోబర్ 24 (నంది పత్రిక):-** దేశ భవిష్యత్తు బాలికలదేనని,బాలికలు భావి భారత దీపికలని జిల్లా బాలల సంరక్షణ విభాగం కౌన్సిలర్ సునీల్ కుమార్ పేర్కొన్నారు.మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం ఐసీడీఎస్ సూపర్వైజర్ తోట కవిత ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలను ఏ దశలోనూ ప్రోత్సహించకూడదని చెప్పారు.బాలికల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. బాలికల హక్కుల పరిరక్షణ కుటుంబం నుండే ప్రారంభం కావాలన్నారు.చదువుకొనే స్వేఛ,ే నాణ్యమైన విద్య ,నైపుణ్యాలు బాలికలకు అందుబాటులో ఉన్నప్పుడే బాలికల భవిష్యత్తు అభివ ృద్ధి పథంలో చూడగలమని తెలిపారు.ఆడపిల్లల హక్కులు, నిత్యజీవితంలో వారు ఎదుర్కొంటున్న సవాళ్లు, సమస్యలు గురించి చర్చించి తగు చర్యలు తీసుకొనేందుకు ఏటా ఐక్య రాజ్య సమితి అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు.బాలికలకు సాధికారతతోపాటు సమానత్వ సాధనకు ఈ నినాదం ప్రోత్సహిస్తుందని చెప్పారు.అనంతరం విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హర్షిత,ఉపాధ్యాయలు,మహిళ పోలీసులు హరిత,షహనాజ్,అంగన్వాడి టీచర్లు పుష్పలత ,చంద్రలీల,సావిత్రి, లక్ష్మీదేవి ,హుస్సేన్ బీ పాల్గొన్నారు.

# నవంబర్ 17 18 తేదీలలో జరుగు సిఐటియు మూడవ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి.

## -సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు.

బేతంచెర్ల అక్టోబర్ 24 ( నందిపత్రిక ). నవంబర్ 17 ,18 తేదీలలో బేతంచర్ల మండల కేంద్రంలో జరుగు సిఐటియు మూడవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని సిఐటియు కార్యాలయం నందు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య అధ్యక్షతన ముఖ్య నాయకుల కార్యకర్తల సమావేశం శుక్రవారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ, ఆర్థిక అసమానతలు లేని నూతన సమాజం కోసం స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో 1970లో ఏర్పడిన సిఐటియు అనేక చారిత్రాత్మక ఉద్యమాలకు వేదిక అయిందని అన్నారు. దేశంలో 80 లక్షల మంది ఉద్యోగ కార్మికులకు సిఐటియు కార్మిక సంఘం ప్రాతినిధ్యం వహిస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంఘటిత అసంఘటిత కార్మికుల పట్ల నిరంకుశ ధోరణితో కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి పెట్టుబడుదారులు భూస్వాములకు బానిసలుగా మార్చడానికి కార్మిక చట్టాలను కేవలం నాలుగు లేబర్ కోడ్లు గా అమలు చేయడం దారుణమని అన్నారు. 2019 2020 సంవత్సరాలలో కరోనా సమయంలో సిఐటియు ఉద్యోగ కార్మికుల సహాయ సహకారాలతో అనేక రూపాలలో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది అని అన్నారు. పాలక ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన మన రాష్ట్రానికి గుండెకాయ లాంటి విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తుండగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, కూడా వత్తాసు పలకడం చాలా దారుణం అని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎన్నో పోరాడాలు చేసి సాధించుకున్న లక్షల కోట్ల విలువ చేసే పరిశ్రమలను అప్పనంగా అదాని ఫోక్సో కంపెనీలకు ఈ పాలకులు కట్ట పెట్టడం , అంతేకాకుండా లక్షల ఎకరాల వ్యవసాయ భూములను వివిధ రకాల పేర్లతో కార్పొరేట్ కంపెనీలకు అప్పగించడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. బ్రిటిష్ పరిపాలన కంటే ముందు కార్మికులు ఎనిమిది గంటల పని విధానాన్ని పోరాడి సాధించుకున్న ఈ చట్టాన్ని ప్రస్తుత పాలకులు 12 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టడం కార్మికుల కేవలం కట్టు బానిసలుగా చేయడానికి పన్నిన కుట్ర అని అన్నారు.




భవిష్యత్తులో సిఐటియు ఆధ్వర్యంలో వ్యవసాయ, రైతు, కార్మిక, ఉద్యోగ సంఘాలను కలుపుకొని కార్మికుల హక్కుల చట్టాలను కాపాడుకోవడానికి సిఐటియు మూడవ జిల్లా మహాసభలు కార్యరూపం దాల్చి భవిష్యత్ కర్తవ్యాలపై కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని వారన్నారు. ఈ సమావేశంలో సిఐటియు సీనియర్ నాయకులు ఎస్ సాధిక్ హుస్సేన్,

జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, సిఐటియు మండల ఉపాధ్యక్షులు బి రామాంజనేయులు, వేణుగోపాల్, మోటార్ వర్కర్ సీనియర్ నాయకులు ఎస్ కాజా బాషా, రామక ృష?, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్ కే భాష, రాజబాబు, శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగు పై రైతులకు అవగాహన

నందికొట్కూరు అక్టోబర్ 24 ( నంది పత్రిక ) పగిడ్యాల మండల పరిధిలోని పాతకోట గ్రామంలో ఉద్యాన శాఖ మరియు పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఆయిల్ ఫామ్ పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆయిల్ ఫామ్ సాగుపై మండల ఉద్యానవన శాఖ అధికారిని తేజస్విని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట సాగు చేసుకునే రైతులకు ఎకరాకు 57 మొక్కలు చొప్పున సంవత్సరం వయసు గల మొక్కలను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఒక హెక్టార్ పొలంలో అంతర్ పంట సాగు కొరకు 10,500 చొప్పున ఎరుకయ్య ఖర్చును ప్రభుత్వమే రైతులకు ప్రోత్సాహకరంగా అందజేస్తుందన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలను సాగు చేసుకున్న రైతన్నలకు నాలుగో సంవత్సరం నుండి దిగుబడినిస్తూ లక్ష 50 వేల చొప్పున ఆదాయం, ఈ పంట 25 సంవత్సరాల వరకు ఒక ఎకరానికి ఆదాయం పొందవచ్చునని ఆమె రైతులకు అవగాహన కల్పించారు. పొలాలకు నీటి వసతి కలిగి ఉండి ఆయిల్ పంట సాగుపై ఆసక్తి కలిగిన రైతన్నలు రైతు సేవ కేంద్రాలను సంప్రదిస్తే పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ ద్వారా ఉద్యానవన శాఖ అధికారుల ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కె వి కే సైంటిస్ట్ ఆదినారాయణ, పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ జిల్లా మేనేజర్ రమణారెడ్డి మరియు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.




# చికిత్స పొందుతూ బిల్డింగ్ కార్మికుడు మృతి.

## -సంతాపం తెలిపి 70 వేల రూపాయలు కుటుంబానికి అందజేసిన సిఐటియు నాయకులు.

బేతంచెర్ల అక్టోబర్ 24( నందిపత్రిక ). బేతంచర్ల మండల కేంద్రం లోని హనుమాన్ నగర్ కాలనీ వాసి అయిన దూదేకుల కమాల్ (30), కడుపు నొప్పితో చికిత్స పొందుతూ మ ృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు హనుమాన్ నగర్ అల్లబకాష్, మస్తాన్ బీల కుమారుడు దూదేకుల కమల్ గత 10 సంవత్సరాలుగా బిల్డింగ్ (సెంట్రింగ్) కార్మికుడిగా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. అయితే మంగళవారం నాడు పనికి పోయి వచ్చిన తర్వాత రాత్రి కడుపునొప్పి తో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తీసుకొని వెళ్లగా వట్టి(కడుపులో పెద్దప్రేగు మడత పడడం)పడిందని వెంటనే ఆపరేషన్ చేయాలని వైద్యులు తెలపడంతో కర్నూలుకు తీసుకెళ్లగా గురువారం నాడు రాత్రి చికిత్స పొందుతూ మ ృతి చెందాడు. విషయం తెలుసుకున్న తోటి బిల్డింగ్ కార్మికులు సిఐటియు నాయకులు మ ృతుడి ఇంటి వద్దకు వెళ్లి డి కమల్ మ ృతదేహానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపి దహన సంస్కారాల నిమిత్తం పదివేల రూపాయలు ఇచ్చి, కుటుంబ పోషణ కొరకు 60,000/- రూపాయలను మొత్తంగా 70 వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. మ ృతుడికి భార్య హసీనా, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ సందర్భంగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎస్ కే భాష, మాట్లాడుతూ బిల్డింగ్ కార్మికులు అనునిత్యం మ ృత్యువుతో సహవాసం చేస్తూనే బిల్డింగ్ పనులు చేస్తారు అయితే ప్రమాదవశాత్తు లేదా అనారోగ్యంతో బిల్డింగ్ కార్మికుడు మరణిస్తే ఆ కుటుంబం పోషించే యజమానిని పోగొట్టుకొని కుటుంబం రోడ్డు పాలయ్యే పరిస్థితి ఉందని ఇది చాలా దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్పందించి బిల్డింగ్ కార్మికులకు బీమా సౌకర్యం తోపాటు మరణించిన బిల్డింగ్ కార్మిక కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో భారత్ గ్యాస్ యజమాని రమణారెడ్డి, ఎస్ నూర్ అహ్మద్, రషీద్, ఆర్ శేషు, మద్దిలేటి, రమేష్, తెనాలి భాష, అజ్మతుల్లా, రహమాన్, డోన్ షేక్షావలి, దాదా పీరా, పీర్ భాష, ఫక్రుద్దీన్, షాషావలి, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.



# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం...

## మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరు డ్రైవర్ లకు జైలు శిక్ష. రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించండి... సురక్షితంగా గమ్యం చేరండి... ఆళ్లగడ్డ పట్టణ సీఐ యుగంధర్

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 24 నంది పత్రిక రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు మరియు ప్రజల భద్రతను పెంపొందించేందుకు, నంద్యాల జిల్లా యస్పీ సునీల్ షెరాన్, ఆదేశాలమేరకు, ఆళ్లగడ్డ డీఎస్పీ కె ప్రమోద్ సూచనలతో, ఆళ్లగడ్డ పట్టణ సీఐ యుగంధర్ ఆధ్వర్యంలో, ఆళ్లగడ్డ పట్టణ ఎస్సై లు మరియు సిబ్బంది గత కొద్ది రోజులుగా ఆళ్లగడ్డ పట్టణం లో డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, అతి వేగంగా వాహనాలు నడిపే వాహనదారులపై విస్త ృతంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆళ్లగడ్డ పట్టణ పరిధిలో మద్యం సేవించి వాహనం నడిపిన ఒక ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ రామిశెట్టి.వీరభద్రుడు మరియు ఆటో డ్రైవర్ గాలిపోతుల.సుధాకర్ లను శుక్రవారం ఆళ్లగడ్డ, జుడిషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు నందు హాజరు పరచగా మెజిస్ట్రేట్ టీ.భాస్కర్ స్కూల్ బస్సు డ్రైవర్ రామిశెట్టి వీరభద్రుడు కు 14 రోజులులి మరియు లిఆటో డ్రైవర్ గాలిపోతుల సుధాకర్ కు 10 రోజులు జైలు శిక్ష విధించారు . ఈ సందర్భంగా ఆళ్లగడ్డ పట్టణ సీఐ యుగంధర్ మాట్లాడుతూ మోటారు వాహన చట్టాలు ప్రస్తుతం చాలా కఠినంగా ఉన్నాయని, నిభందనలు అతిక్రమించి వాహనం నడిపి పట్టుబడిన వారిపై వారి నేరానికి తగినట్లు జైలు శిక్ష, భారీ జరిమానాలు, వాహనం సీజ్, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు మొదలైన కఠిన చర్యలు తీసుకోబడతాయని, తల్లితండ్రులు కూడా మైనర్ డ్రైవింగ్ వంటివి ప్రోత్సహించవద్దని, మైనర్ డ్రైవింగ్ వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే వాహన యజమాని మరియు తల్లితండ్రులు కూడా భాధ్యులు అవుతారని హెచ్చరించారు.



# మెడికల్ కాలేజిల ప్రవేటికరణ తో పేద విద్యార్థులు వైద్యులు కాలేరు... మాజీ ఎమ్మెల్యే కాటసాని

బనగానపల్లె అక్టోబరు 24 నందిపత్రిక కూటమి ప్రభుత్వం చేస్తున్న మెడికల్ కాలేజిల ప్రవేటికరనతో వైద్యులు కావాలన్న పేద విద్యార్థుల కళలు కళలు గానే మిగిలిపోతాయని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. శుక్రవారం అవుకు లో ని మండపం వీధిలో కోటిసంతకాల సేకరణ కార్యక్రమం రచ్చబండ ను నిర్వహించారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థులు వైద్యులు కావాలనే మంచి సంకల్పంతో నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాష్టంలో 17 మెడికల్ కాలేజీ లను తీసుకువచ్చారేని అయితే అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేద విద్యార్థుల ఆశల పై నీళ్లు చల్లి ఆ కాలేజీలను ప్రవేటు వాళ్లకు అప్పగిస్తున్నారని దీనివల్ల వైద్యులు కావాలన్న పేద విద్యార్థుల కలలు కళగానే మిగిలిపోతాయని అన్నారు. కాబట్టే కూటమి ప్రభుత్వం ఆ కాలేజిలను ప్రవేటు వాళ్లకు అప్పగించ వద్దని మీ నుండి కోటి సంతకాలను సేకరించి గవర్నర్ కు సమర్పించాలని పార్టీ నిర?యించిందని తెలిపారు.కాబట్టి మీ పిల్లలు వైద్యులు కావాలంటే మాకు మద్దతుగా సంతకాలు చేయాలని ప్రజలతో అన్నారు. కార్యక్రమమంలోబనగానపల్లె నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు భూమా కిషోర్ కుమార్ రెడ్డి వైఎస్సార్ పార్టీ రాష్ట్ర యస్ ఈ సి మెంబర్ చల్లా విఘ్నేశ్వర రెడ్డి ,అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాలు రెడ్డి, జిల్లా పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్ మోహన్ రెడ్డి, వైయస్సార్ పార్టీ స్టేట్ పబ్లిసిటీ వింగ్ రామన్న, వైస్ ఎంపీపీ తెలుగు రామప్ప, నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ సుబ్బు తల్లం, వాయినంద గౌడ్,చౌడయ్య,శేషు,శేషు వెంకటేశ్వర్లు,మామిళ్ళ సుబ్బన్న,మేకల వెంకటేశ్వర రెడ్డి, విరూపాక్షి రెడ్డి,మంచాల నాగేశ్వర్ రెడ్డి,రామారావు,రామసుబ్బారెడ్డి,వెంకట సుబ్బారెడ్డి,పురుషోత్తం నాయుడు,అన్నవరం సర్పంచ్ సాయి నాథ్ రెడ్డి,చెన్నప్ప,అంజి, వైఎస్సార్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# అర్హులైన వారందరికీ ఇళ్లు,ఇళ్ల స్థలాలు ఇస్తాము

## రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధ

అమరావతి, చీఫ్ బ్యూరో అక్టోబరు 24: నంది పత్రిక రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలు అందరికీ ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర గ ృహ నిర్మాణ %౮% సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన మంత్రి వర్గ ఉప సంఘం సమావేశం అనంతరం మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ గత ప్రభుత్వం సెంటు, సెంటున్నర స్థలాలని నివాస యోగ్యం కాని, నిర్మాణాలకు అనువుకాని ప్రాంతాల్లో స్థలాలను ఇచ్చి ప్రజలకు గుదిబండల్లా మార్చడం జరిగిందన్నారు. ఎక్కడైతే నిర్మాణాలు జరుగలేదో అటు వంటి లేఅవుట్లలో లబ్దిదారులను ఒప్పించి చట్టపరంగా వాటిని రద్దుచేసి వారికి మళ్లీ రెండు, మూడు సెంట్లు ఇచ్చే అవకాశాన్ని నేటి సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు. చాలా చోట్ల ఈ లేఅవుట్ల నిర్మాణాలకై ప్రైవేటు భూములను సేకరించి, భూ యజమానులకు సొమ్మును చెల్లించడ పోవడం వల్ల లబ్దిదారులకు పట్టాలను కూడా అందజేయడం జరుగలేదన్నారు. అదే విధంగా భూ యజమానులకు డబ్బులు కూడా అందక పలు ఇబ్బందులకు గురవ్వడమే కాకుండా తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. ఈ సమస్యను పరిష్కరించి ఏ విధంగా లబ్దిదారులకు న్యాయం చేయాలనే కోణంలో మంత్రి వర్గ ఉప సంఘం సమావేశంలో సుదీరంగా చర్చించడం జరిగిందన్నారు. ఈ అంశంపై అధికారుల స్థాయిలో కూడా మరోకసారి సమావేశాన్ని నిర్వహించిన తదుపరి మంత్రి వర్గ ఉప సంఘం భవిష్యత్ కార్యాచరణ ప్రణాకపై తగు నిర?యం తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదే విధంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలనేది తమ ప్రభుత్వ విధానమని తెలిపారు. అయితే సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో లీగల్ గా ఉన్న అడ్డంకులను అధిగమించి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అవకాశాన్ని పరిశీలించేందుకు అడ్వకేట్ జనరల్ తో సంప్రదిస్తామని, వారి అభిప్రాయ తదుపరి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో చర్చించి తదుపరి సమావేశంలో తగు నిర?యాన్ని తీసుకుంటామన్నారు. జర్నలిస్టులకు ఇచ్చే స్థలాల్లో ఇళ్లు కూడా కట్టించే విధంగా తగు నిర?యం తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు.



# ప్రభుత్వం మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ 28న ధర్నా

నందికొట్కూరు అక్టోబర్ 24( నంది పత్రిక ) వైయస్సార్సీపి పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, వైసీపీ నియోజవర్గ సమన్వయకర్త డాక్టర్ సుధీర్ దారా ఆదేశాల మేరకు ఈనెల 28న ప్రభుత్వం మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని వైసిపి పట్టణ అధ్యక్షులు మన్సూర్ అహ్మద్ తెలిపారు. శుక్రవారం నందికొట్కూరు పట్టణంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరించే కూటమి ప్రభుత్వ ప్రయత్నాలను నిరసిస్తూ 28న చేపట్టబోయే ధర్నా కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను వైసిపి పట్టణ నాయకులు విడుదల చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యను పేద మధ్యతరగతి విద్యార్థులకు దూరం చేయడానికి చేసే కుటిలా ప్రయత్నమే ప్రైవేటీకరణ అని ఈ నిర?యాని కూటమి ప్రభుత్వం నిర్మించుకోవాలని పట్టణ అధ్యక్షులు మన్సూర్ అహ్మద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా నందికొట్కూరు పట్టణంలో 28న చేపట్టే ధర్నా కార్యక్రమానికి కార్యకర్తలు విద్యార్థులు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ అల్లూరి క ృష?, వైసీపీ మైనార్టీ రాష్ట్ర నాయకులు జబ్బార్, ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు మార్కెట్ రాజు, విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు మాధురి గౌడ్, యువత నాయకులు లడ్డు, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు అబూబుకర్, ఉపేంద్ర రెడ్డి, భార్గవ్, గోవిందరెడ్డి, మధు రెడ్డి, బోయ వెంకటేశ్వర్లు, రవి, సతీష్, ఆశమ్,రైతు సంఘం నాయకులు బాబు, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిరంతరాయంగా తాగునీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలి

## రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

అనంతపురం,చీఫ్ బ్యూరో అక్టోబర్ 24 నంది పత్రిక: జిల్లా అంతటా నిరంతరాయంగా తాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిపయ్యావుల కేశవ్ ఆదేశించారు. గురువారం రాత్రి అనంతపురం నగరంలోని రాంనగర్ లో ఉన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో మంత్రి పయ్యావుల కేశవ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ జిల్లా అంతటా సిపిడబ్ల్యుఎస్ పథకాలలో మెరుగుదల కనిపించాలని, ప్రజలకు రోజు తాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలకు తాగునీరు అందించేందుకు అవసరమైన ప్రాజెక్ట్ కు సంబంధించిన ప్రతిపాదనలపై మంత్రి అధికారులతో చర్చించారు. నీటి అంతరాయం కలగకుండా పంపుసెట్లను భర్తీ చేయడం, ఎస్ఎస్ ట్యాంకులను నింపడం చేయాలని, కొనకొండ్ల ఎస్ఎస్ ట్యాంకులో కూడా మెరుగుదల కనిపించేలా చూడాలన్నారు. ఎక్కడా తాగునీటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, ఆర్డబ్ల్యూఎస్ డిఈలు, పాల్గొన్నారు.



# మొక్కజొన్న రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి

ఆళ్లగడ్డ ప్రతినిధిఅక్టోబర్ 24 నంది పత్రిక ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ప్రస్తుతం కురుస్తున్న అకాల భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న మొక్క జొన్న రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వైఎస్ఆర్సీపీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం తమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న సాగు చేసిన రైతులు రోడ్లపై ధాన్యాన్ని ఆరబెట్టుకోగా వర్షాలకు తడిసిపోయి మొలకలు రావడం జరిగిందన్నారు. భారీ వర్షాలవల్ల రైతులకు లక్షలాది రూపాయలు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తడిసిన ధాన్యానికి మద్దతు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. అలాగే కర్నూల్ దగ్గర ప్రైవేట్ బస్సు ప్రమాదం లో చాలా మంది మరణించడం చాలా బాధాకరం అన్నారు. మరణించిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా నన్నారు. రెండు రాష్ట్రాలు బాధిత కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కోరారు.




# రంజాన్ పై ఇక్బాల్ అనే వ్యక్తి చికెన్ కత్తితో దాడి

## రంజన్ చెవి తెగి గాయాలు - కర్నూల్ కు తరలించిన బంధువులు

## కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెద్ద తుమ్మలం పోలీసులు వెల్లడి

ఆదోని ప్రతినిధి, అక్టోబర్ 24, నంది న్యూస్: ఆదోని మండల పరిధిలోని హనువాలు గ్రామానికి చెందిన రంజాన్ అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన ఇక్బాల్ అనే వ్యక్తి చికెన్ కత్తితో దాడి చేయడంతో చెవి తెగి రక్తం గాయాలు అయినా సంఘటన హనువలు గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రంజాన్ కు,ఇక్బాల్ అనే వ్యక్తికి గతంలో చిన్న చిన్న మనస్పర్తాలు ఉండేవని అవి కాస్త శుక్రవారం ఒకరు ఒకరిని దూషించుకుని గొడవకు దారితీసాయని తెలిపారు. దీంతో చికెన్ షాప్ లో ఉన్న కత్తిని తీసుకొని ఇక్బాల్ రంజాన్ పై ఒక్కసారిగా దాడి చేయడంతో రంజాన్ చెవి తెగి పడడంతో రక్తపు గాయాల మధ్య బంధువులు కర్నూల్ ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని,విచారణ చేసి చర్యలు తీసుకుంటామని పెద్ద తుంబలం ఎస్సై మహేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మహేష్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా అల్లర్లకు పాల్పడితే అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏవైనా సమస్యలుంటే గ్రామాలలో ప్రజలు నేరుగా పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు. ఇలాంటి ఘటనల వల్ల జరగరానిది జరిగితే ఎవరు నష్టపోతారు ప్రజలు తెలుసుకోవాలన్నారు.



# శ్రీశైలం దేవస్థానంలో ధర్మకర్తల మండలి సమావేశం




**శ్రీశైలం ప్రతినిధి అక్టోబర్ 24(నంది పత్రిక)** ( 24.10.2025) ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించబడింది ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్‌నాయుడుగారి అధ్యక్షన జరిగిన ఈ సమావేశంలో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, శ్రీ ఎ.వి.రమణ, శ్రీమతి బి. రవణమ్మ, శ్రీమతి జి. లక్ష్మీశ్వరి, శ్రీమతి కె.కాంతివర్ధిని, శ్రీశంకరశెట్టిపిచ్చయ్య, శ్రీజె.రేఖాగౌడ్, శ్రీ ఎ.అనిల్‌కుమార్, శ్రీ డి. వెంకటేశ్వర్లు, శ్రీ బి. వెంకటసుబ్బారావు, శ్రీ సిహెచ్ కాశీనాథ్, శ్రీ యం.మురళీధర్, శ్రీమతి సుబ్బలక్ష్మి, శ్రీ పి.యు. శివమ్మ, శ్రీమతి జి. శ్రీదేవి మరియు ప్రత్యేక ఆహ్వానితులు శ్రీ కె.నాగమల్లేశ్వరరావు, శ్రీ వి. కోటారెడ్డి, శ్రీ బి.చంద్రమౌళీశ్వరరెడ్డి, శ్రీ కె. సుధాకరరెడ్డి, శ్రీ వి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందరరేగా కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు మాట్లాడుతూ గౌరవ భారత ప్రధాన మంత్రివర్యుల క్షేత్ర పర్యటన, అన్నప్రసాదవితరణ, ఆలయ ఆదాయవ్యయాలను వివరించారు. అలాగే దేవస్థానం భక్తులకు ఏర్పాటు చేస్తున్న దర్శన,వసతి సదుపాయాలు, మాస్టర్ ప్లాన్ అభివ ృద్ధి పనులు తదితర అంశాలను వివరించారు. అనంతరం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్‌నాయుడుగారు మాట్లాడుతూ కార్తికమాసంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. అలాగే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు, పార్కింగ్ ప్రదేశాలు తదితర అంశాలపై చర్చించారు. సామాన్య భక్తులకు మెరుగైన దర్శన వసతి సదుపాయాలను అందించడంలో సహాయ సహకారాలను అందించాలన్నారు. నూతనంగా ప్రవేశపెట్టబడిన , అక్టోబరు 31వ తేదీన జరిగే క ృష? మ్మహారతి, నవంబరు 14న జరిగే కోటి దీపోత్సవం, నవంబరు 18వ తేదీన జరిగే తెప్పోత్సవం ఏర్పాట్లను కూడా పకడ్బందీగా చేయాలన్నారు. ఈ కార్యక్రమములో పలు విభాగాధిపతులు, పర్యవేక్షకులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.






## వర్షపు నీటి నిలువలు డ్రైనేజీ అడ్డంకులు తొలగిస్తూ
## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు.



**శిరివెళ్ల :(నంది పత్రిక)** సిరివెళ్ల మండల కేంద్రంలోని పలు కాలనీలలో శుక్రవారం :వర్షపు నీటి నిలువలను డ్రైనేజీ సరఫరాకు అడ్డంకిగా మారిన వ్యర్థాలను తొలగించినట్లు శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీ ఈవో అశ్విని కుమార్ తెలిపారు. అధిక వర్షాల కారణంగా డ్రైనేజీ నీరు వర్షపు నీరు కలిసి ఏకమై కాలువలు పొంగిపొర్లుతుండగా సర్పంచ్ లక్కాకుల చంద్ర, మరియు టిడిపి నేత బిసి ఫీదా హుస్సేన్ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో మురికి నీటి సరఫరాకు అంతరాయం లేకుండా చేసినట్లు పేర్కొన్నారు. డ్రైనేజీ కాలువలలో పేరుకుపోయిన కాలుష్యాన్ని తొలగిస్తూ పలు వార్డులలో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని జెసిబి యంత్రం వెళ్లలేని చోట పదిమంది పారిశుద్ధ్య కార్మికులతో పనులు చేపడుతున్నామని ఈ సందరరేగా ఈవో అశ్విని కుమార్ పేర్కొన్నారు. డ్రైనేజీ కాలువల్లో చెత్తాచెదారం వేయకుండా నివాస ప్రాంత ప్రజలు సహకరించాలని కోరారు. డ్రైనేజీ కాలువల్లో ఆటంకం లేకుంటే మురికి నీటి నిలువ ఉండదని దుర్వాసన లేకుండా దోమలు ఉత్పత్తి జరగకుండా అరికట్టవచ్చని తెలియజేశారు. గ్రామ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తమ లక్ష్యమని పరిసరాల పరిశుభ్రతకు వ్యక్తిగత శుభ్రతకు ప్రతి కుటుంబం కట్టుబడి ఉండాలని వర్షాకాలంలో అంటూ వ్యాధులకు గురి కాకుండా గ్రామ ప్రజలు సురక్షితమైన నీరు శుభ్రమైన ఆహారం తీసుకుంటూ దోమతెరలు వాడుతూ ఆరోగ్య మేలుకువలు పాటించాలని ఈవో అశ్విని కుమార్ సూచించారు.

## రహదారి సమస్యను పరిష్కరించండి



**శిరివెళ్ల (నంది పత్రిక) సిరివెళ్ల:** మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామంలో తమ నివాసాలకు ఎదురుగా ఉన్న ప్రధాన రహదారి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు అధికారులను కోరారు. గ్రామానికి చెందిన ఒక వ్యక్తి ప్రధాన రహదారిలో మట్టి తోలి ఆక్రమణకు గురి చేసే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు మరియు వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తే ఆస్కారం ఉందని అధికారులను కోరారు. గ్రామంలో పూర్వం నుండి ఉన్న రహదారి విస్తీర?ం ఎంత ఉందో అంతవరకు ఆక్రమణకు గురి కాకుండా చట్టపరమైన చర్యలు తీసుకొని పబ్లిక్ మరియు నివాస ప్రాంత ప్రజలు అసౌకర్యానికి గురి కాకుండా చూడాల్సిన బాధ్యత గ్రామపంచాయతీ అధికారులపై ఉందని వారు విజ్ఞప్తి చేశారు.

## వైఎస్సార్ సిపి ప్రజా ఉద్యమం పోస్టర్ ఆవిష్కరణ



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 24, నంది పత్రిక** కర్నూల్ పార్లమెంట్ పరిశీలకులు, మాజీ శాసనమండలి సభ్యులు గంగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు గంగుల బ్రిజేంద్రరెడ్డి ల ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక వై సిపి కార్యాలయం లో వై ఎస్ ఆర్ సి పి నాయకులు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా "వైఎస్ఆర్‌సిపి ప్రజా ఉద్యమం" పోస్టర్ ఆవిస్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్ళగడ్డ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు గజ్జల రాఘవేంద్ర రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కసెట్టి నాగేశ్వర రావు, మున్సిపల్ కౌన్సిలర్ గోట్లూరు సుధాకర్ రెడ్డి, వరప్రసాద్ రెడ్డి, ఇంటలెక్షువల్స్ ఫోరమ్ విభాగ అధ్యక్షులు డాక్టర్ శీలం సురేంద్రనాథ్ రెడ్డి, బూత్ కమిటీ విభాగ అధ్యక్షులు గూబగుండం వెంకటసుబ్బ రెడ్డి, , వైఎస్ఆర్‌సిపి నాయకులు యాదవాడ నరసింహ రెడ్డి, చింతకుంట రాజా రెడ్డి, మాదం చెన్నయ్య, మాదం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన మొక్కజొన్నను పరిశీలించిన స్టేట్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి.



**శిరివెళ్ల : (నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని పలు గ్రామాలలో ఎడతెరిపి లేని వర్షాల కారణంగా పంటలు సాగు చేసి నష్టాలను చవిచూసిన అన్నదాతల కష్టాలను రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. మహదేవపురం గ్రామంలో గాలి వాన బిబస్తానికి నేలకు ఒరిగి నీట మునిగి తడిసిన మొక్కజొన్న పంట పొలాలను ధాన్యాన్ని పరిశీలించి రైతులను ఓదార్చారు. ఈ సందరరేగా స్టేట్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సుమారు 5వేల ఎకరాలలో పంట నష్టం జరిగి ఉంటుందని రైతులు సూచనప్రాయంగా తెలియజేసినట్లు కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. జరిగిన నష్టాన్ని స్థానిక శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గారి ద ృష్టికి తీసుకువెళతనని హామీ ఇచ్చారు. ఆరుగాలం కష్టపడి పెట్టుబడి పెట్టి చేతికి అందే దశలో ఎడతెరిపిలేని వర్షాలకు నీటిపాలు కావడం పట్ల శ్రీకాంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన ప్రతి రైతును గుర్తించి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి ఆధ్వర్యంలో ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని భారీ వర్షాల నేపథ్యంలో ప్రతి రైతులు తగిన జాగ్రత్తలు తీసుకొని ధాన్యం వర్షానికి తడవకుండా అప్రమత్తంగా ఉండాలని కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన వెంట మహదేవపురం టిడిపి నేత వెలుగోడు మహేష్, పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మద్యం వ్యాపారంలో అవినీతికి పాల్పడిన గత ప్రభుత్వ పాలకులు
## కల్తీ మద్యాన్ని ప్రోత్సహించింది వైసీపీ ప్రభుత్వం
### ఏపీ ఎక్స్చేంజ్ సురక్ష యాప్ పై మద్యం ప్రియులకు
### అవగాహన కల్పిస్తున్న టిడిపి నాయకులు:- చంద్రశేఖర్,వెంకటేష్



**ఎమ్మిగనూరు అక్టోబర్ 24,(నంది పత్రిక)** ఎమ్మిగనూరు లోని హేమంత్ వైన్ షాప్ దగ్గర ఏపీ ఎక్స్చేంజ్ సురక్ష యాప్ పై మద్యం ప్రియులకు అవగాహన కల్పిస్తున్న ఎమ్మిగనూరు టిడిపి సీనియర్ నాయకులు చంద్రశేఖర్,ఎమ్మిగనూరు మండల అధ్యక్షుడు వెంకటేష్,ఇతర నాయకులు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో వైన్ షాపులు దగ్గర డిజిటల్ క్యాష్ ను అనుమతించకుండా నగదు లావాదేవీలు జరిపి అవినీతికి పాల్పడి ప్రజలను దోపిడికి గురిచేసి కల్తీ మద్యమును అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన గత ప్రభుత్వం ఇప్పుడు కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు ఇది హాస్యాస్పదంగా ఉందని అన్నారు.కల్తీ మద్యాన్ని అడ్డుకట్టు వేయడానికి కూటమి ప్రభుత్వం ఏపీ ఎక్స్చేంజ్ సురక్ష యాప్ను తీసుకువచ్చిందని దీని ద్వారా మద్యం కొన్నవారు వెంటనే మద్యం నకిలీదా మంచిదా అని తెలుసుకోవడానికి చాలా సులువుగా ఉంటుందని అన్నారు. క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసిన వెంటనే మద్యం ఎప్పుడూ ఎక్కడ తయారయింది ఎక్స్పైరీ డేట్ సహా మొత్తం వివరాలు ప్రతి ఒక్కరికి తెలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఎక్స్చేంజ్ అధికారులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు చేస్తే చర్యలు తప్పవు : ఎస్సై చిన్న పీరయ్య యాదవ్.



**శిరివెళ్ల అక్టోబర్ 24 :-(నంది పత్రిక)** సోషల్ మీడియాలో వ్యక్తుల యొక్క పరువు ప్రతిష్టలకు మనోభావాలకు భంగం కలిగించేలా, దురుద్దేశాలను ఆపాదిస్తూ, అసత్యాలను ప్రచారం చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టించేలా, అనుచిత, విద్వేషపూరిత పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని శిరివెళ్ల ఎస్ఐ చిన్న పీరయ్య యాదవ్ హెచ్చరించారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో శాంతి భద్రతలకు భంగం కలిగించేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ వాస్తవ విరుద్ధమైన ప్రకటనలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని అన్నారు.సోషల్ మీడియాలో కులమత వర్గాల పరంగా రెచ్చగొట్టే విధంగా పోస్టులు, వీడియోలు లేదా వ్యాఖ్యలు చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని అటువంటి పోస్టులు పెట్టిన వారిని గుర్తించి కఠినంగా వ్యవహరిఇస్తామని అన్నారు. తప్పుడు వార్తలు దుష్ప్రచారం చేసినా సోషల్ మీడియా పోస్టుల ద్వారా సమాజంలో ఉద్రిక్తతలు గొడవలు కచ్చలు కార్పన్యాలు చెలరేగే విధంగా ప్రయత్నం చేసే వారిపై పలు సెక్షన్ల క్రింద క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్సై చిన్న పీరయ్య యాదవ్ హెచ్చరించారు. చట్టం ముందు అందరూ సమానులేనని, ఎవరూ మినహాయింపు కాదని ఆయన స్పష్టం చేశారు.విభేదాలు స ృష్టించేలా పోస్టులు పెడితే బిఎన్ఎస్ 353 (2) (3) సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేస్తామని ఎస్సై చిన్న చిన్న పీరయ్య యాదవ్ హెచ్చరించారు సోషల్ మీడియాలో బాధ్యతారాహిత్య వ్యాఖ్యలు, తప్పుడు ప్రచారాల వివాదాలు, ఘర్షణలకు దారి తీసే సున్నితమైన అంశాలతో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సహాయంతో ఫేక్ కంటెంట్ క్రియేట్ చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. సామాజిక మాధ్యమాలు నిర్మాణాత్మకమైన, నిజాయితీతో కూడిన సమాచార మార్పిడికి వేదికగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్సై విజ్ఞప్తి చేసారు.

## అమ్మవారికి పల్లకి సేవ



**బనగానపల్లె అక్టోబరు 24 నందిపత్రిక** శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం ,నందవరం లో శుక్రవారం సందరరేగా అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు కార్యక్రమం లో ఆలయ సిబ్బంది, పూజారులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి మృతి కి సంతాపం



**బనగానపల్లె అక్టోబరు 24 నందిపత్రిక** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇల్లూరు కొత్తపేటలో పని చేయుచున్న పి.శ్రావణ్ కుమార్ ( 51 ) స్కూల్ అసిస్టెంట్ (బయాలజీ టీచర్)కు నంద్యాల పట్టణములో నిన్న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కాగా బంధువులు కర్నూలులోని కిమ్స్ హాస్పిటల్ చేర్పించారు. కోలుకోలేక ఆయన ఈరోజు ఉదయం మరణించారని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. వీరికి ఒక కుమారుడు మరియు కుమార్తె కలరు.వారి మ ృతికి సంతాప సూచంగా మధ్యాహ్నము నుంచి పాఠశాలకు సెలవు ప్రకటించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమశేఖర్ రెడ్డి , ఉపాధ్యాయులు రామసుబ్బారెడ్డి, సుధాకర్, క ృష?య్య, సుబ్బరాయుడు మొదలగు టీచర్లు సంతాపము వెలుబుచ్చారు.

## బస్సు అగ్నిప్రబాదం తీవ్ర దిగ్భ్రాంతిని గురిచేసింది
### -ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ




**మడకశిర నంది పత్రిక న్యూస్ అక్టోబర్ 24:** కర్నూలు జిల్లాలో చిన్నటేకూరు ఎన్హెచ్ 44 జాతీయ రహదారిపై జరిగిన ఘోర అగ్ని ప్రమాద బస్సు కాలిపోవడం ఘటనలో 22 మంది మ ృతి చెందారనె వార్త నన్ను తీవ్రంగా దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఒక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ అన్నారు. ఆయన మాట్లాడుతూ చనిపోయిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. అలానే శుక్రవారం ప్రమాదవశాత్తు కాలిపోయిన బస్సును తరలించే కార్యక్రమంలో భాగంగా ట్రైన్ కూడా ప్రమాదం జరగడం ట్రైన్ డ్రైవర్ కు గాయాలు పాలు కావడం నన్ను తీవ్రంగా దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన వారి కుటుంబాల సభ్యులకు అలానే గాయపడిన వారికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్కలిగా చైర్మన్ లక్ష్మీనారాయణ తెలిపారు.

## బస్సు అగ్నిప్రబాదం తీవ్ర దిగ్భ్రాంతిని గురిచేసింది.
### అఖిలభారత రజక సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు



**సిరివెళ్ల(నంది పత్రిక)** కర్నూలు జిల్లా చిన్నటేకూరు ఎన్ హెచ్ 44 జాతీయ రహదారిపై జరిగిన ఘోర అగ్ని ప్రమాద సంఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అఖిలభారతరజక సంఘం ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సు దగ్ధమైన ఘటనలో 22 మంది ప్రయాణికులు మ ృతి చెందారనె వార్త తనను కలచి వేసిందని తీవ్రంగా దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అఖిలభారత రజక సంఘం ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం బరువెక్కిన హ ృదయంతో ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందరరేగా చనిపోయిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. అలానే చనిపోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఇటువంటి ఘోరాతి ఘోర సంఘటనలు తిరిగి పునరావ ృతం కాకుండా ప్రభుత్వం కటిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి

**ఆళ్లగడ్డ ప్రతినిధిఅక్టోబర్ 24, నంది పత్రిక** మండల పరిధిలోని అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, సమావేశానికి హాజరుకాని అధికారులపై ఉన్నతాధికారులకు పిర్యాదు చేయాలని ఆళ్లగడ్డ ఎంపీపి గజ్జల రాఘవేంద్రారెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో ఎంపిడిఓ నూర్జహాన్ ఆధ్వర్యం లో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో మండలంలో జరుగుతున్న పలు అభివ ృద్ధి పనులపై ఆయాశాఖల అధికారులు వివరించారు. అనంతరం ఎంపిడిఓ నూర్జహాన్ మాట్లాడుతూ ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్నాయి కాబట్టి గ్రామాలలో రెవెన్యూ, పంచాయితీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండి పరిస్థితులను సమీక్షించాలని తెలిపారు. అనంతరం ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో మౌలిక వసతులు సరిగాలేకపోవడంతో నల్లగట్ల గ్రామంలో స్కూల్ లోకి నిరురావడంతో స్కూల్ క్లోజ్ చేయడం జరిగిందన్నారు. ఆయా శాఖలలో పూర్తి స్థాయి అధికారులు లేకపోవడంతో ఇంచార్జి అధికారులు ప్రభుత్వం అందించే పథకాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడంలో వైఫల్యం చెందుతున్నా రన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పి4 విధానంపై ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. అయితే అధికారులు పి4 విధానం ను ప్రజలలోకి తీసుకెళ్లడంలో విఫలమవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పి4 పై సంబంధిత అధికారులు ప్రజలలో పూర్తిగా అవగాహన కల్పించి, బంగారు కుటుంబాలను వెలికి తీసేవిధంగా చర్యలు తీసుకోవాలని మండల అభివ ృద్ధి అధికారిని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు గ్రామాలలోని సమస్యలను, అభివ ృద్ధిని సమావేశం లో వివరించేవిధంగా తప్పనిసరిగా సమావేశానికి హాజరు కావాలన్నారు. సమావేశానికి హాజరుకాని అధికారులపై కలెక్టర్ కు ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. సమావేశానికి ముందు శుక్రవారం నాడు తెల్లవారుజామున కర్నూలు సమీపంలోని కల్లూరు మండలం చిన్నటేకూరు దగ్గర జరిగిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు ప్రమాదంలో 20 మంది మ ృతి చెందడం పలువురికి గాయాలు కావడం పట్ల ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి దిగ్గ్రారేతిని సంతాపం తెలిపారు.ఈ సందరరేగా ఎంపీడీవో నూర్జాన్ బేగం రెండు నిమిషాలు మౌనం పాటించవలసిందిగా తెలపడంతో సభ్యులందరూ రెండు నిమిషాలు మౌనం పాటించి మ ృతులందరికీ సంతాపం తెలిపారు. ఈ సమావేశం లో వైస్ ఎంపీపీ నా సారి లక్ష్మి నరసింహ ప్రసాద్, బాషా, ఆయా శాఖల అధికారులు, ఇంచార్జి అధికారులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.




## ప్రైవేట్ బస్సు దగ్ధమైన ఘటనపై దిగ్భ్రాంతి ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 24,నంది పత్రిక** కర్నూలు జిల్లా ఉలిందకొండ వద్ద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధమైన ఘటనపై ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దిగ్గ్రారేతి వ్యక్తం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కావేరి ట్రావెల్స్ బస్సు దురెటనలో ప్రయాణికులు సజీవ దహనం కావడం అత్యంత దురద ృష్టకరం, బాధాకరం అన్నారు. మ ృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నానని ఆమె తెలిపారు.

## వెంకటాపురం ఏజెన్సీలో బంద్ పాక్షికం ప్రశాంతం.



**ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 24(నంది పత్రిక )** పావోయిస్టుల బంద్ పిలుపు మేరకు ములుగు జిల్లా వెంకటాపురం ఏజెన్సీలో శుక్రవారం బంద్ కచ్చితంగా ప్రశాంతంగా జరిగింది. వర్తక వాణిజ్య సంస్థలు , పెట్రోల్ బంకులు, సినిమా హాళ్ళు మూసివేశారు. భద్రాచలం, హనుమకొండ, వరంగల్ రెండు, ఇతర డిపోలుకు చెందిన ఆర్టీసీ బస్సులు పాక్షికంగా సర్వీసులు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటల వరకు బంద్ పాటించి, అనంతరం దుకాణాలన్నీ తెరిచారు. దీంతో ఒకసారిగా ప్రజలు నిత్యవసర వస్తువులు కొనుగోళ్లకు దుకాణాల ముందు బారులు తీరారు. మావోయిస్టులు బంద్ సందరరేగా ఆర్టీసీ బస్సులు పూర్తిస్థాయిలో, లేకపోవడంతో, ప్రయాణికులు ప్రైవేటు వాహనాలు ను ఆశ్రయించారు. మావోయిస్టుల బంద్ పిలుపులో భాగంగా, అదనపు బలగాలను మోహరింప జేసి, సరిహద్దు అటవీ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్ నిర్వహించారు.మావోయిస్టు టార్గెట్ లో ఉన్న నాయకులను అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు వహించాలని పోలీస్ శాఖ హెచ్చరికలు జారీ చేశారు.

# ఎన్టీఆర్ బాటలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం..







## ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**తెలుగుదేశం పార్టీ రికార్డు ప్రపంచంలోనే మరే పార్టీకి లేదు.**

**ఎన్టీఆర్ పార్టీ పెట్టిన ముహూర్త బలం గొప్పది.**

**సూపర్ సిక్స్ సహా హామీలన్నీ అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలి.**

ఏలూరు, చీఫ్ బ్యూరో అక్టోబర్ 24:నంది పత్రిక సూపర్ సిక్స్ సహా ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ?శుక్రవారం సాయంత్రం నూజివీడు మండలం మర్రిబంధం గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. విగ్రహావిష్కరణ అనంతరం జరిగిన సభలో మాట్లాడిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.. ఎన్టీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు, ఒక శక్తి అన్నారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టిన ముహూర్తం గొప్పదని, ఆ ముహూర్త బలంతో 43 ఏళ్ళుగా ప్రతీ తెలుగువాడు గర్వంగా కాలర్ ఎగరేసుకునే విధంగా తెలుగుదేశం పార్టీ తిరుగులేనివిధంగా దూసుకువెళుతోందన్నారు. ఆయన ఆశీర్వాద బలంతో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తనలాంటి ఎంతోమంది రాజకీయాల్లోకి వచ్చి, ఆయన ఆశయాల సాధనకోసం నిరంతరం పనిచేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , యువనేత నారా లోకేష్ , పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు నిరంతరం కష్టపడుతున్నారని, అనేక కొత్త పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రతి క్షణం కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు తెచ్చి యువతకు విద్యా ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువనేత నారా లోకేష్ దీపావళి పండుగ రోజు కూడా దుబాయ్, ఆస్ట్రేలియా దేశాల్లో పర్యటిస్తూ కష్టపడుతున్న విషయాన్ని మనం గుర్తుపెట్టుకోవాలన్నారు. అభివృద్ధితో పాటు, సంక్షేమంలో కూడా వెనుకడుగు వేయకుండా, సూపర్ సిక్స్ సహా అన్ని హామీలు అమలు చేస్తూ పేద ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. వైసీపీ నేతల మాయ మాటలు నమ్మినందుకు ఒకసారి రాష్ట్రం సర్వనాశనం అయ్యిందని, కాబట్టి మరోసారి అటువంటి మోసపు పార్టీ నాయకుల మాటలు ఎవ్వరూ నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్ధ సారధి, టిడిపి జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, మండల టీడీపీ నేతలు పాల్గొన్నారు.?





# విద్యార్థికి చేయి విరిగిన పట్టించుకోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల హెడ్ మాస్టర్ .

## కుమారునికిప్రైవేటు వైద్యశాలలో తల్లిదండ్రుల చికిత్స.



ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 24 ( నంది పత్రిక) ములుగు జిల్లా వెంకటాపురం నూగూరు మండలం మరికాల పంచాయతీ లక్ష్మీనగరం ప్రభుత్వ గిరిజన ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల లో, ఏడవ తరగతి చదువుతున్న సోడి కార్తీక్ పాఠశాల ఆవరణలో వాలీబాల్ ఆడుతుండగా కుడి చెయ్యి కి బాల్ బలంగా తగలటంతో చెయ్యి వాపు వచ్చింది. వాపు కారణంగా భోజనం చేసే పరిస్థితి కూడా లేకపోవడంతో బాలుడు ఇబ్బంది పడ్డారు. అయితే సోమవారం చేతివాపు కు గురైన విద్యార్థి కార్తీక్ ను వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలలో తాత్కాలిక చికిత్స నిర్వహించారు. చెయ్యి లోపటి భాగంలో చేతి వెముక విరిగి ఉంటుందని ఎక్స రేలు తీయించాలని, డాక్టర్ సలహా ఇచ్చారు. ఇంత జరుగుతున్న తల్లిదండ్రులకు మాత్రం పాఠశాల హెచ్ఎం, వార్డెన్ సమాచారం ఇవ్వలేదని, మూడు రోజుల తర్వాత బుధవారం మండల పరిధిలోని భోధాపురంలో నివాసం ఉంటున్న తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. హుటా హుటిన పాఠశాలకు వచ్చి సిక్ రూములో ఉన్న తమ కుమారుడు కార్తీక్ దీన స్థితిని చూసి తల్లిదండ్రులు చూసికన్నీటిపర్యంతమయ్యారు. వెంటనే హుటీ హుటిన భద్రాచలం లోని ఆర్థోపెడిక్ డాక్టర్ దేవరాజ్ ఆస్పిటల్ కు విద్యార్థి కార్తీక్ ను తీసుకువెళ్లి వైద్యం చేయించారు. ఎక్స్ రేలలో చేతి వెముక చిట్లి పోయిందని, రిపోర్టు రావడంతో, ఆర్థోపెడిక్ స్పెషలిస్ట్ సిమెంట్ కట్టు వేసి, వైద్యం నిర్వహించారు. ప్రైవేటు వైద్యశాలలోపది వేల రూపాయలు పైగా వైద్య ఖర్చులు అయ్యాయనిఆవేదన వ్యక్తం చేశారు.తమ కుమారుడి చేయి విరిగిన సమాచారం ను పాఠశాల ఉపాధ్యాయులు తెలపలేదని, వైద్యం కూడా చేయించలేదని, విద్యార్థి తల్లిదండ్రులు సోడి నాగ శేషు, సావిత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఏడవ తరగతి చదువుతున్న తమ కుమారుడు కార్తీక్ చేయి విరిగిన పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయులపై, చర్యలు తీసుకోవాలని, ఐటీడీఏ నుండి వైద్య ఖర్చులు మంజూరు చేయాలని, విద్యార్థి తల్లిదండ్రులుపత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు.

# భారీ వర్షంతో రైతులు ఇబ్బందులు...



ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 24 ( నంది పత్రిక ) ములుగులో భారీ వర్షం కురుస్తుండట%శీ%తో సాయంత్రం విధులు ముగించుకొని కార్యాలయం బయటకు వచ్చిన ఉద్యోగులు, పని పూర్తి చేసుకున్న కార్మికులు, బడి నుంచి ఇంటిబాట పట్టిన విద్యార్థులు అకస్మాత్తుగా కురుస్తున్న వర్షంతో ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ రైతులు మిర్చికి వెయ్యిల డబ్బులు పెట్టుకొని కొన్న మందులు పిచికారి చేసి ఇంటికి వచ్చిన వెంటనే భారీ వర్షం పడడంతో రైతులు నిరాశకు గురైనారు. పగిలిన పత్తి ఎరడానికి ఈ వర్షం కారణంగా రైతులు ఇబ్బంది పడుతున్నారు. దట్టమైన మేఘాలు కమ్మేయడంతో ముందే చీకట్లు అలుముకున్నాయి. ఈ వానతో పత్తి, వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణలో జాయింట్ కలెక్టర్ పదవి రద్దు..

హైదరాబాద్ న్యూస్ టుడే:( నంది పత్రిక ) అక్టోబర్ 24: రాష్ట్రప్రభుత్వంబితెలంగాణలో జాయింట్ కలెక్టర్ పదవిని రద్దు చేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర?యం తీసుకుంది. అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లను ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లుగా నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ క్రమంలో అడవి భూ సర్వే, హక్కుల నిర్ధారణ, సెటిల్‌మెంట్ పనులు వీరి పరిధిలోకి వస్తాయి. 1967 ఫారెస్ట్ యాక్ట్ కింద ఉత్తర్వులు జారీ చేసింది సర్కార్. ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ పర్యవేక్షణలో దీనిని అమలు చేయనుంది. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది.బి

**ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లే పనులు ..** ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లు.. అటవీ భూముల హక్కులు, అటవీ ప్రాంతాల నిర్ధారణ చేపడతారు. వీరిని 1927 చట్టం ప్రకారం నియమిస్తారు. వీళ్లు భూముల వివరాలను పరిశీలించడం, అవకతవకలు ఉన్నవాటిపై విచారణ నిర్వహించడం, అటవీ భూములకు సంబంధించిన ప్రకటనలు జారీ చేయడం వంటివి చేస్తారు. అటవీ ప్రాంతంలోకి ప్రవేశించే అధికారం వీరికి ఉంటుందని తెలిపారు

**అదనపు కలెక్టర్ విధులు ఇవే..** అదనపు కలెక్టర్ పదవిలో ఉన్న అధికారులు కలెక్టర్‌కు సహాయంగా రెవెన్యూ కార్యకలాపాలు, భూముల కేటాయింపులు, పౌరసరఫరాలు, భూభారతి వంటి అంశాలనపర్యవేక్షిస్తారు. అదే విధంగా గ్రామ పంచాయతీలు, పురపాలక సంఘాల స్థానిక సంస్థల అభివృద్ధి ప్రణాళికలనుచూసుకుంటారు. పరిశుభ్రత, పచ్చదనం వంటి ప్రత్యేక కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు, వాటిని సమర్థవంతంగా నిర్వహించడానికి అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తారు. వివిధ ప్రభుత్వ పథకాల అమలును పర్యవేక్షిస్తారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తారు.

# ములుగు జిల్లా స్థాయిలో యువజన పోటీల నిర్వహణ

## యం.సర్దార్ సింగ్, జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి,



ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 24( నంది పత్రిక ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశముల ప్రకారం, జిల్లా కలెక్టర్/ఛైర్మన్, డి ఎస్ ఏ, ములుగు జిల్లా ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము గ్రామీణ మారుమూల ప్రాంతాలలోని 15సం,, నుండి 29 సం,,ల మధ్య వయస్సు కలిగిన యువతలోని కళా నైపుణ్యాలను, సాహిత్య పాటలను వెలికి తీసి ప్రోత్సహించుటకు జిల్లా స్థాయిలో యువతి యువకులకు పోటీలను నిర్వహించి, ఇట్టి పోటీలలో ప్రథమ విజేతలుగా నిలచిన అభ్యర్థులను రాష్ట్ర స్థాయి పోటీలను, రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలచిన వారిని జాతీయ స్థాయి యువజన ఉత్సవాలకు ఎంపిక చేసి పంపించడం జరుగుతుందని తెలిపారు.

**రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయబడు అంశాలు**

**పోటీ అంశాలు:** 1. ఇన్నోవేషన్ (సైన్స్ మేళా ప్రదర్శన)" అనే థీమ్‌తో నేపథ్య పోటీలు.( ఎక్సిబిషన్ అఫ్ సైన్స్ మేళా)

**2. సంస్కృతి భాగం:-** 1) జానపద నృత్యం (సమూహం) ఫోక్ డాన్స్ (గ్రూప్) 2) జానపద గీతం (సమూహం)ఫోక్ సాంగ్ (గ్రూప్) (గరిష్టంగా 10 మంది సభ్యులు బాలురు బాలికలు, ముందే రికార్డ్ చేయబడిన సంగీతం (టేప్, క్యాసెట్ మొదలైనవి) అనుమతించబడవు).

**3. జీవన నైపుణ్యాల భాగం:-** 1.కవిత్వ రచన, 2.కథా రచన , 3.పెయింటింగ్, 4. ప్రకటన- డిక్లేమేషన్ (హిందీ లేదా ఇంగ్లీష్) కావున ములుగు జిల్లా పరిధిలో, ఆసక్తి గల కళాకారులు, యువతి, యువకులు పై పోటీలలో పాల్గొనవలసినదిగా యం.సర్దార్ సింగ్, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కోరారు. జిల్లా స్థాయి యువజన పోటీలను తేదీ28-10-2025న ఉదయం 9.00 గంటలకు గిరిజనభవనం,ములుగు నందునిర్వహించుచున్నాము. **పూర్తి వివరాలు:** 2 పాస్ ఫోటోలు, వయస్సు ధృవీకరణ పత్రము, ఎస్ఎస్సి మేమో, ఆధార కార్డ్ జిరాక్స్ లను తీసుకొని రాగలరు. ఇతర వివరములకు జిల్లా యువజన కార్యాలయము ములుగు జిల్లా సెల్: 7330326241 ను సంప్రదించ గలరని జిల్లా అధికారి కోరారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సీలింగ్ ఫ్యాన్ల బహూకరణ.



కేసముద్రం, అక్టోబర్ 24(నంది పత్రిక): కేసముద్రం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పట్టణానికి చెందిన లక్ష్మి ఐరన్ షాప్ యజమాని కరివేదుల కృషా?రెడ్డి రూ.20 వేల విలువైన 8 ఫ్యాన్ లను శుక్రవారం ప్రిన్సిపల్ డాక్టర్ డి రాజు సమక్షంలో అందజేశారు. ఈ సందరరేగా కృషా?రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ప్రిన్సిపాల్ డా.డి.రాజు మాట్లాడుతూ కళాశాలకు విలువైన ఫ్యాన్లు అందజేసిన వ్యాపారావేత్త కృషా? రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ స్థానికులు కూడా ఆదర్శంగా తీసుకొని కళాశాలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ పరామర్శ.



కేసముద్రం, అక్టోబర్ 24(నంది పత్రిక): కేసముద్రం మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముదిరెడ్డి వెంకట్ రెడ్డి తల్లి, రాష్ట్ర యువ నాయకులు ముదిరెడ్డి శ్రావణ్ నానమ్మ ముదిరెడ్డి నర్సమ్మ ఇటీవల అకాల మరణం చెందగా శుక్రవారం భారాస జిల్లా అధ్యక్షులు, మహబూబాబాద్ మాజీ పార్లమెంటు సభ్యులు మాలోత్ కవిత నర్సమ్మ చిత్ర పటానికి పూలు సమర్పించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాజీ ఎంపీ కవితతో పాటు బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, నాయకులు కముటం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్షుడిని పరామర్శించిన హుస్సేన్ నాయక్



కేసముద్రం, అక్టోబర్ 24(నంది పత్రిక): కేసముద్రం టౌన్ కు చెందిన బిజేపి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు మాతృమూర్తి వల్లభు లక్ష్మి ఇటీవల మరణించగా శుక్రవారం జాతీయ ఎస్ టి కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ వల్లభు వెంకటేశ్వర్లు స్వగృహానికి వెళ్లి వారి తల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్, బిజెపి కేసముద్రం మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి బోగోజు నాగేశ్వర చారి, మండల ఉపాధ్యక్షురాలు నగరబోయిన చంద్రకళ, సీనియర్ నాయకులు మల్యాల రాములు, జాటోత్ నరేష్, జాతోత్ రమేష్, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## కిసాన్ కపాస్ యాప్ ద్వారానే రైతులు ప్రత్తిని విక్రయించాలి.



కేసముద్రం, అక్టోబర్ 24(నంది పత్రిక): రైతులు పండించిన ప్రత్తిని కిసాన్ కపాస్ యాప్ ద్వారానే సిసిఐ కు విక్రయించాలని మండల వ్యవసాయాధికారి బి.వెంకన్న అన్నారు. శుక్రవారం కేసముద్రం రైతు వేదికలో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల ఆధ్వర్యంలో కేసముద్రం మార్కెట్ కమిటీ కార్యదర్శి అమరలింగేశ్వరరావు, కేసముద్రం మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న ఆధ్వర్యంలో ప్రత్తిని కిసాన్ కపాస్ యాప్ తో రైతులు సీసీఐకి స్లాట్ బుకింగ్ విధానం ద్వారా పత్తి అమ్మే విధానం మీద, ఈ వాన కాలం 2025-26లో సాగుచేసిన పంట నమోదు విధానం మీద రైతులకు అవగాహన కల్పించారు. కాటన్ కిసాన్ కాపాస్ యాప్, 2025-26 సీజన్ కు వివిధ పంటల కనీసం మద్దతు ధరల యొక్క పోస్టర్లను రైతు వేదిక వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, మార్కెట్ సిబ్బంది, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాల సందర్శన.





కేసముద్రం, అక్టోబర్ 24(నంది పత్రిక): జాతీయ ఎస్టి కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ శుక్రవారం కేసముద్రం మండలం మహమూద్ పట్నం శివారులోని కస్తూర్బా బాలికల పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని బాలికల హాస్టల్, తరగతి గదులను పరిశీలించారు. పాఠశాలలో ఉన్న సమస్యలను ఎస్ఓ సోమలక్ష్మి అడిగి తెలుసుకుని, సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర విద్య శాఖ సంచాలకులు నవీన్ నికోలస్ ను ఫోన్ ద్వారా కోరారు. విద్యార్థులకు, పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఎస్ ఓ కు సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. హుస్సేన్ నాయకు వెంట మండల తహశీల్దార్ వివేక్, ఎంపీడీఓ క్రాంతి, బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్, సీనియర్ నాయకులు పొదిల నరసింహారెడ్డి, నాయకులు మధు తదితరులు పాల్గొన్నారు.

# జన సమూహాల నిర్వహణలో రైల్వే దక్షత

గుంపుల నిర్వహణ (క్రౌడ్ మేనేజ్‌మెంట్) అంటే మనుషుల్ని బలవంతంగా అదుపు చేయటమో, వారికి కాపలా కాయటమో కాదుబీ బహిరంగ ప్రదేశాల్లో గుమికూడిన మనుషుల ప్రవర్తన పట్ల శాస్త్రీయమైన అవగాహనతో వ్యవహరించటం. భారత్ వంటి దేశంలో గుంపుల నియంత్రణ ఎంతో ముఖ్యమైన అంశం. దేశ జనాభా పెరిగే కొద్దీ, ప్రజా సమూహాల కదలికని అదుపు చేయటం, ముఖ్యంగా ఇరుకు ప్రదేశాల్లోను, ఆవేశపూరితమైన వాతావరణంలోను మనుషుల్ని నియంత్రించటం చాలా కష్టంగా మారింది. దేశంలో నగరాలు విస్తరించేకొద్దీ, వలసలు పెరిగేకొద్దీ, గుంపుల నియంత్రణలో ఇప్పుడు సైకాలజీ, టెక్నాలజీల వినియోగమూ, ముందస్తు ప్రణాళికల అవసరమూ పెరిగింది. ఇటీవల తమిళనాడులోని కరూర్‌లో ఎన్నికల ప్రచారం సందరరేగా జరిగిన తొక్కిసలాట%--% గుంపుల నియంత్రణ ఎంత అవసరమో మరోమారు తెలియజెప్పింది. ఒక నటుడి రాజకీయ ప్రచారం సందరరేగా ఆ ప్రాంతంలో ముప్పై వేల మందికి పైగా జనాభా గుమికూడారు. భారతదేశంలో 2000%--%2022 సంవత్సరాల మధ్య జరిగిన ప్రమాద మరణాలూ, ఆత్మహత్యలపై ఎన్‌సీఆర్‌బీ ప్రకటించిన నివేదిక ప్రకారం తొక్కిసలాటల్లో 3,074 మంది ప్రాణాలు పోయాయి. గత మూడు దశాబ్దాలుగా నాలుగువేలకు పైగా తొక్కిసలాట ఘటనలు జరిగాయి. వీటిలో 2001%--%2014 మధ్య జరిగిన 79 శాతం తొక్కిసలాట ఘటనలు ప్రార్థనా స్థలాల్లోనే జరిగాయి. అది కుంభమేళా అయినా, రాజకీయ ప్రచార సభ అయినా%--% గుంపుల్లో మానవ స్వభావాన్ని అంచనా వేసి నియంత్రించగలగటం వల్ల చాలా ప్రమాదాలను నివారించగలం. ఒక సామూహిక కలయిక సక్రమంగా జరగటానికి బారికేడ్లు ఉంటే సరిపోవు. ఒకరి పరిస్థితిని మరొకరు అర్థం చేసుకోవటం, పరస్పర గౌరవాన్ని ఇవ్వటం, పౌర బాధ్యతను పాటించటం ముఖ్యం. ఎంతమంది హాజరవుతారన్న లెక్కలూ, అందుకు తగ్గ ఏర్పాట్లతోపాటు, మానవ స్వభావాన్ని అర్థం చేసుకోవటం కూడా గుంపులను నిర్వహించటంలో కీలకమైన అంశం. లక్షలాది మంది ఒకేచోట చేరినప్పుడు వారంతా సంయమనంతో కదిలారా, గందరగోళంతో చెల్లాచెదురయ్యారా అన్నది ముందస్తు ప్రణాళికని బట్టి ఉంటుంది. గుంపుల నిర్వహణలో చిన్న చిన్న లోపాలే తొక్కిసలాటలకు దారితీస్తాయి. కుంభమేళా సందరరేలో భారతీయ రైల్వే దానికి ?సిద్ధమైన తీరు నుంచి ఎన్నో మంచి పాఠాలను నేర్చుకోవచ్చు. ప్రయాగ్‌రాజ్‌లో 2025లో జరిగిన కుంభమేళాను భూమి మీదే అతిపెద్ద మానవ సమీకరణగా చెప్పవచ్చు. దీన్ని నిర్వహించిన తీరు గుంపుల నిర్వహణకు ఒక ఆదర్శంగా నిలుస్తుంది. పన్నెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ భారీ వేడుకలో భాగంగా త్రివేణీ సంగమ స్థలిలో పుణ్యస్నానం చేసేందుకు కోట్లాదిమంది ఒకచోటకు చేరతారు. ఈ ఏడాది 67 కోట్ల మంది ఈ ఉత్సవంలో పాల్గొన్నారని అంచనా. ఎక్కువ మంది హాజరైన రోజుగా చెప్తున్న జనవరి 29న ఏకంగా ఏడుకోట్ల అరవై లక్షల మంది పాల్గొన్నారు. ఇంతటి భారీ ఉత్సవం కోసం భారతీయ రైల్వే నెలల ముందు నుంచీ ప్లానింగ్‌తో సిద్ధంగా ఉంది. ఇందులో భాగంగా%--% టెంపరరీ స్టేషన్లు, శాటిలైట్ స్టేషన్లు తెరిచారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారంగా జన సాంద్రతను అంచనా వేస్తూ, డ్రోన్ సర్వేలెన్స్‌ను నిరంతరం వాడారు. రైల్వేలకు, పోలీసులకు, ఇతర పౌర సంబంధ అధికారులకు మధ్య సమన్వయాన్ని సాధించారు. ప్రజలతో వ్యవహరించే సిబ్బందికి స్పష్టంగా సామరస్యంగా ఎలా నడుచుకోవాలో శిక్షణ ఇప్పించారు. కచ్చితమైన గణాంకాలకు తోడుగా, టెక్నాలజీని, ఏఐను విస్త ృతంగా వాడారు. రైల్వే పరిసరాలను ఎప్పటికప్పుడు రీడిజైన్ చేస్తూ మాక్ డ్రిల్స్ నిర్వహించారు. ఈ సందరరేగా భారతీయ రైల్వే రికార్డు స్థాయిలో 17,152 రైళ్లను నడిపింది. ప్రయాగ్‌రాజ్‌తో పాటు ఆ దరిదాపుల్లో ఉన్న రైల్వే స్టేషన్లు అన్నింటికీ పెద్ద స్థాయిలో మార్పులు చేపట్టారు. 48 కొత్త ప్లాట్‌ఫామ్‌లూ, 21 ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలూ, 21 రోడ్‌ఓవర్ బ్రిడ్జిలూ, రోడ్ అండర్ బ్రిడ్జిలూ నిర్మించారు. ప్రయాగ్‌రాజ్, పఫామావ్, రాంబాగ్, ఝూసీ ప్రాంతాల్లో రైల్వే యార్డ్ రీమోడలింగ్ పనులను చేపట్టారు. గుంపుల ఉధ ృతి తీవ్రస్థాయికి చేరిన సమయాల్లో వాళ్లకి చోటు కల్పించేలా శాశ్వత నిర్మాణాలను చేపట్టారు. ప్రయాణికుల రాకడను నిత్యం కనిపెడుతూ ఉండటానికి వెయ్యికి పైగా సీసీ టీవీ సర్వేలెన్స్ కెమెరాలను వాడారు. అలాగే ప్రకటనలను వేర్వేరు భాషల్లో వినిపించటం వల్ల చాలావరకు గందరగోళాన్ని తగ్గించగలిగారు. కుంభమేళా సందరరేగా గుంపులను నియంత్రించేందుకు, నిర్వహించేందుకు భారతీయ రైల్వే తీసుకున్న చర్యలు ఇప్పుడు ఇలాంటి మరికొన్ని సందరాలే కోసం ఉపయోగపడుతున్నాయి. 2027లో నాసిక్‌లో జరగనున్న సింహస్థ కుంభమేళా, అదే ఏడాది రాజమండ్రిలో జరగనున్న పుష్కరాలు, 2028లో ఉజ్జయినిలో జరగనున్న కుంభమేళాల కోసం ఆయా స్టేషన్ల సామర్థ్యాన్ని పెంచటం కోసం భారీ స్థాయిలో అభివ ృద్ధి పనులు చేపడుతున్నారు. ప్రయాగ్‌రాజ్‌లో గుంపుల నిర్వహణ కోసం భారతీయ రైల్వే చేపట్టిన చర్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా అలాంటి సందరాలేకు ఆదర్శంగా మారాయి. పరిసర వ్యవస్థల అభివ ృద్ధితోపాటు, సిమ్యులేషన్, స్పష్టమైన సైన్‌లు, గుంపుల కదలికను అంచనా వేయటం... ఇవన్నీ సమర్థమైన గుంపుల నిర్వహణకు ఎంతో కీలకం. మన దేశంలో ప్రజా సమూహాలు పరిమాణంలో పెరుగుతూనే ఉంటాయి. ప్రజలు గుంపులుగా ఒకచోట గుమికూడటం ఆగదు. కానీ తెలివిగా వ్యవహరిస్తే%--% ఆ గుంపులు సామూహిక అయోమయంగా గాక, సామూహిక ఐక్యతకు ఉదాహరణగా నిలుస్తాయి. ఈ విషయంలో కుంభమేళా నేర్పిన పాఠం: "సమూహాన్ని నడపాలంటే ముందు దాని స్వభావాన్ని అర్థం చేసుకోవాలి".

## దేహదారుఢ్యం కోసం ప్రాణాంతక ఇంజెక్షన్ నిల్వలు.. జిమ్‌లలో ఆకస్మిక తనిఖీలు




హైదరాబాద్ నగరంలోని పలు జిమ్‌లలో ప్రాణాంతక ఇంజెక్షన్లను అక్రమంగా నిల్వ చేస్తున్నారనే సమాచారంతో తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. కండలు పెరుగుతాయని పలు జిమ్‌ల యజమానులు అనబాలిక్-ఆండ్రోజెనిక్ స్టెరాయిడ్స్, కార్డియాక్ అరెస్టులకు దారి తీసే మెఫెంటెర్మిన్ సలేఫేట్‌ను జిమ్‌కు వచ్చే వారికి సూచిస్తున్నారు. అయితే ఇవి ప్రాణాంతక ఇంజెక్షన్లని అధికారులు గుర్తించారు. అక్రమంగా నిల్వ చేసిన ఈ ప్రాణాంతక ఇంజెక్షన్ల కోసం నగరంలోని పలు జిమ్‌లలో అధికారులు సోదాలు నిర్వహించారు. దేహదారుఢ్యం కోసం అనబాలిక్-ఆండ్రోజెనిక్ స్టెరాయిడ్స్, మెఫెంటెర్మైన్ సలేఫేట్ ఇంజెక్షన్లు వంటివి ఉపయోగిస్తే హ ృదయ సంబంధిత రుగ్మతలకు దారి తీస్తుందని, కొన్నిసార్లు మరణానికి కూడా కారణం కావచ్చని డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ తెలిపింది. ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా, స్థానిక పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుని హైదరాబాద్ నగరంలోని 20 జిమ్‌లలో డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ) అకస్మిక తనిఖీలు నిర్వహించింది. సికింద్రాబాద్, మెహదీపట్నం, టోలీచౌకి, మలక్‌పేట, నార్సింగి, పంజాగుట్ట, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మాదాపూర్, కొత్తపేట, కూకట్‌పల్లి, సూరారంలలోని జిమ్‌లలో తనిఖీలు నిర్వహించినట్లు డీసీఏ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం తెలిపారు. గుండె సంబంధిత శస్త్ర చికిత్స చేసే సమయంలో అనస్థిషియా ఇవ్వడం వల్ల రోగులకు రక్తపోటు తగ్గుతుంది. ఆ సమయంలో బీపీని పెంచడానికి మెఫెంటెర్మైన్ సలేఫేట్‌ను వినియోగిస్తారు. ఈ ఔషధం ఎంత మోతాదులో ఉండాలనేది కేవలం వైద్యుడు మాత్రమే నిర?యించాలి. అయితే జిమ్ నిర్వాహకులు దీనిని దుర్వినియోగం చేస్తూ, అక్కడకు వచ్చే వారికి సూచిస్తున్నారు. జిమ్ నిర్వాహకులు ఇలాంటి మందులను నిల్వ చేయడం లేదా అమ్మడం చట్టవిరుద్ధం. డ్రగ్ అండ్ కాస్మెటిక్స్ చట్టం, 1940 ప్రకారం చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటారు. డీసీఏ ప్రకారం, అనబాలిక్-ఆండ్రోజెనిక్ స్టెరాయిడ్లను దుర్వినియోగం చేస్తే ఆరోగ్యానికి హాని కలుగుతుంది. కండరాల పెరుగుదలకు దీనిని వినియోగిస్తే ఆ తర్వాత హ ృదయ సంబంధ సమస్యలు, కాలేయం దెబ్బతినడం, మానసిక స్థితిలో హెచ్చుతగ్గులు, హార్మోన్ల అసమతుల్యత వంటి ప్రతికూల ప్రభావాలకు దారి తీయవచ్చు. ఇలాంటి అక్రమ నిల్వలు ఉండరాదని జిమ్ నిర్వాహకులు, సిబ్బందికి డీసీఏ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష పడుతుందని షాన్‌వాజ్ ఖాసీం తెలిపారు.

# భూభారతి దరఖాస్తుల పరిశీలనలో జాప్యం చేయవద్దు



భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి జాప్యం చేయవద్దని కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు ఎన్ని పరిష్కరించారు.. ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయని అధికారులను అడిగి తెలసుకున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారా అని ప్రశ్నించారు. నిరీ?త గడువులోగా దరఖాస్తులను పరిష్కరించాలని లేకపోతే తిరస్కరణకు గల కారణాలను మాడ్యూల్‌లో పేర్కొనాలని సూచించారు. మీసేవలో ధ్రువీకరణ పత్రాలు పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు సర్టిఫికేట్లు జారీ చేయాలని అన్నారు. అనంతరం దుంపెట, కథలాపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి లబ్ధిదారులతో పలు విషయాలపై చర్చించారు. ఇళ్ల నిర్మాణాలు నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేసి బిల్లులు పొందాలని చెప్పారు. నిరుపేదలైన లబ్ధిదారులకు అవసరమైతే మహిళా సంఘాల ద్వారా రుణాలు అందించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా అందిస్తోందని కూలీల, రవాణా ఖర్చులు లబ్ధిదారులే భరించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వారం వారం ఇళ్ల నిర్మాణ ప్రగతిని తెలుసుకుంటూ వారికి బిల్లులు సకాలంలో అందేలా చూడాలని ఎంపీడీవోను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన అమలు తీరును పరిశీలించారు. తరగతి గదుల్లో విద్యార్థులను పలు పాఠ్యాంశాలపై ఎంతమేర అవగాహన ఉందో పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాలలో టాయ్‌లెట్స్ అవసరం ఉందని ఉపాధ్యాయులు, విద్యార్థులు కలెక్టర్ ద ృష్టికి తెచ్చారు. ఆయన వెంట కోరుట్ల ఆర్డీవో జివాకర్‌రెడ్డి, తహసీల్దార్ వినోద్, ఎంపీడీవో శంకర్‌నాయక్, పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు ఉన్నారు.

## జగిత్యాల బాలికల జూనియర్ కళాశాలలో హాజరు నమోదు చేస్తున్న అధ్యాపకురాలు

**- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫలితమిస్తున్న ఎఫ్ఆర్‌సీ**

**- గైర్హాజరైతే తల్లిదండ్రులకు సమాచారం**

**- జిల్లాలో 16 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు...ఐదు వేల మంది విద్యార్థులు**

ఇంటర్మీడియట్ స్థాయిలో ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా ఇప్పటికే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి జిల్లాస్థాయి అధికారులతో పాటు ఇంటర్మీడియట్ బోర్డు పర్యవేక్షిస్తోంది. అధ్యాపకులతో పాటు సిబ్బందికి రోజుకు రెండుసార్లు ముఖగుర్తింపుతో హాజరు అమలు చేస్తోంది. దీంతో పాటు ప్రతినెలా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహిస్తుండటం సతాలీతాలను ఇస్తోంది.

**పెరిగిన హాజరు...** ముఖ గుర్తింపు హాజరు కోసం ఇంటర్ బోర్డు అధికారులు టీజీబీఐఈ ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను తీసుకొచ్చారు. దీని ద్వారా ప్రస్తుతం ప్రతీరోజు విద్యార్థులకు హాజరు తీసుకుంటున్నారు. ఈ విధానం వల్ల గతంలో కంటే 10 నుంచి 15 శాతం విద్యార్థుల హాజరు శాతం పెరిగినట్లు అధికారులు అంటున్నారు. ఇంటర్‌బోర్డు వెబ్‌సైట్‌కు అనుసంధానం చేస్తూ ముఖ గుర్తింపు హాజరును రూపొందించారు. విద్యార్థుల వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరిచారు.

**సెల్‌ఫోన్లకు సంక్షిప్త సందేశం...** ముఖ గుర్తింపు హాజరు ద్వారా ఏ విద్యార్థి అయినా కళాశాలకు హాజరు కాకుంటే తల్లిదండ్రుల సెల్‌ఫోన్లకు సంక్షిప్త సందేశం వెళ్తోంది. ఈ హాజరును కళాశాల ప్రిన్సిపాల్, డీఐఈవో, రాష్ట్ర అధికారులు పర్యవేక్షిస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు సంక్షిప్త సందేశం వెళ్లిన తర్వాత వారి తల్లిదండ్రుల నుంచి సంబంధిత కళాశాల అధ్యాపకులకు ఫోన్ రాకపోతే, కళాశాల అధ్యాపకులే వారితో ఫోన్‌లో మాట్లాడి కారణాలను తెలుసుకుంటున్నారు. ఇలా చాలారోజులు కళాశాలకు రాని విద్యార్థుల ఇళ్లకు అధ్యాపకులు వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడి చదువు విశిష్టతను తెలిపి కళాశాలకు పంపేలా చేస్తున్నారు. ప్రస్తుతం ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు నిర్వహిస్తున్నారు.



## గోవధ నిషేధ చట్టాన్ని పకడ్బందీగా అమలుచేయాలి

**- బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకుడు సత్యనారాయణరావు**

రాష్ట్రంలో గోవధ నిషేధ చట్టాన్ని పకడ్బందీగా అమలుచేయాలని బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకుడు, జిల్లా మాజీ అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణరావు అన్నారు. గోరక్షకుడు సోనూసింగ్ అలియాస్ ప్రశాంత్‌పై తుపాకీతో కాల్చిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాస్తూ కలెక్ట ర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రాజగౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందరరే గా సత్యనారాయణరావు మాట్లాడుతూ హైదరా బాద్‌లోని ఘట్‌కేస్కర్ వద్ద గోవులను అక్రమం గా తరలిస్తున్నారనే సమాచా రంతో లారీలను ఆపి, గోవులను రక్షించే ప్రయత్నం చేసిన సోనూపై ఇబ్రహీం అనే వ్యక్తి తుపాకీతో కాల్చ డం దుర్మార్గం అన్నారు. ఇంతటి దారుణానికి ఒడిగట్టిన సదరు నిందితుడిని పట్టుకోవడంలో పోలీసుశాఖ వైఫల్యం కొట్టొచ్చినట్లు కనబడుతోందని సత్యనారాయణరావు విమర్శిం చారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా వివిధ హోదాల బాధ్యులు యాదగిరిబాబు, నలువాల తిరుపతి, వద్దేపల్లి శ్రీనివాస్, పిల్లి శ్రీనివాస్, జుంబర్తి దివాకర్, ఆముద రాజు, కాయితి శంకర్, నరేందర్‌రెడ్డి, ఓరుగంటి చంద్రశేఖర్, సాంబారి కళావతి, జుంబర్తి దివాకర్, తుకారం గౌడ్, ఇట్నేని రమేష్, మ్రరిపెల్లి సత్యం, రాజేందర్ పాల్గొన్నారు.

**- నాయకుల నిరసన..** - విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ గోరక్షక విభాగం రాష్ట్రశాఖ పిలుపు మేరకు జగిత్యాల జిల్లా కేం ద్రంలోని స్థానిక తహసీల్ చౌర స్తా వద్ద భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నాయకులు నిరసన తెలియజేశారు. ఈ సందరరేగా గోరక్ష ప్రముఖ్ ఆడెపు నరేష్ మాట్లాడుతూ గోరక్షకు డు సోనూపై జరిగిన కాల్పుల ఘటన విచారక రమని, ఇది ఆటవిక పాలనకు నిదర్శనంగా భావిస్తున్నామన్నారు. వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ నాయకులు రాజన్న, రాములు, సంతోష్, అరుణ్, మహేందర్, బీజేపీ నాయకులు ఏసీఎస్ రాజు, అరవ లక్ష్మి, లింగంపేట శ్రీనివాస్, సీపెల్లి రవీందర్, ఠాకూర్ కిషోర్‌సింగ్, చీటి చంద్రశేఖర్‌రావు, మెరుగు ఉమేష్, అనిల్ ఉన్నారు.



## బస్సు ప్రమాదంలో గుర్తుతెలియని మృతదేహం... తెలిస్తే సమాచారం అందించాలన్న కలెక్టర్



కర్నూలు జిల్లా శివారులో జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో మరణించిన వారిలో ఒకరి గుర్తింపు ఇంకా తెలియరాలేదు. ఈ నేపథ్యంలో, మ ృతుడి వివరాలు తెలిసిన వారు సమాచారం అందించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ సిరి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఘటనలో మొత్తం 19 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ప్రమాదంలో మరణించిన వారిలో ఒక వ్యక్తి వయసు సుమారు 50 ఏళ్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే, ఆయన పేరు బస్సు ప్రయాణికుల జాబితాలో నమోదు కాలేదు. దీంతో మ ృతుడిని గుర్తించడం పోలీసులకు, అధికారులకు సవాలుగా మారింది. ప్రస్తుతం ఈ మ ృతదేహాన్ని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీలో భద్రపరిచారు. ఈ వ్యక్తికి సంబంధించిన వివరాలు ఎవరికైనా తెలిస్తే, తక్షణమే కర్నూలు కంట్రోల్ రూమ్‌కు తెలియజేయాలని కలెక్టర్ తన ప్రకటనలో కోరారు. సమాచారం అందించాలనుకునే వారు 08518 277305 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. ప్రజల నుంచి అందే చిన్న సమాచారం కూడా మ ృతుడి కుటుంబ సభ్యులను కనుగొనడానికి ఎంతో సహాయపడుతుందని అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం తెల్లవారుజామున హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్‌కు చెందిన బస్సు, కర్నూలు సమీపంలో ఓ బైక్‌ను ఢీకొట్టింది. ఆ తర్వాత బస్సులో మంటలు చెలరేగడంతో ఈ పెను విషాదం చోటుచేసుకుంది. ప్రయాణికుల్లో చాలామంది హైదరాబాద్‌లోని ఆరాంఘర్ వద్ద బస్సు ఎక్కినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. ఈ దురెటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది.

## ఆ దిశగా మేం విజయం సాధించాం: హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్

ప్రజల్లో సరైన అవగాహన కల్పించినప్పుడే ఎలాంటి మార్పు అయినా సాధ్యమవుతుందని, ఆ దిశగా తాము విజయం సాధించామని హైడ్రా (హైదరాబాద్ అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ అండ్ రీజనరేషన్ ఏజెన్సీ) కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. ఒకప్పుడు హైడ్రా ఎందుకు ఏర్పాటైంది, దాని లక్ష్యాలు ఏమిటి అనే విషయాలపై స్పష్టత ఉండేది కాదని, కానీ ఇప్పుడు చిన్న పిల్లలకు కూడా చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల గురించి వివరించేంత చైతన్యం వచ్చిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ లక్ష్యాలను ప్రజలు అర్థం చేసుకున్నప్పుడే వ్యవస్థలు విజయవంతంగా పనిచేస్తాయని ఆయన స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇంటర్నేషనల్ కమిషన్ ఆఫ్ కల్చర్ అండ్ డిప్లమాటిక్ రిలేషన్స్ (%×జజణ=%) ఆధ్వర్యంలో శుక్రవారం గ్రీన్ పార్క్ హోటల్‌లో "మారుతున్న ప్రపంచ పరిస్థితుల్లో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణల అవసరం" అనే అంశంపై ఒక సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రంగనాథ్ మాట్లాడుతూ.. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన సుస్థిర అభివ ృద్ధి లక్ష్యాలకు అనుగుణంగానే హైడ్రా పనిచేస్తోందని తెలిపారు. సాంస్క ృతిక, పర్యావరణ పరిరక్షణకు ఐరాస ఎలా ప్రాధాన్యత ఇస్తుందో, అదే స్ఫూర్తితో నగరంలో మెరుగైన జీవన ప్రమాణాల కోసం చెరువులు, నాలాల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని వివరించారు.

**వరద నివారణ, భూముల పరిరక్షణే లక్ష్యం** ఈ ఏడాది భారీ వర్షాలు కురిసినా నగరాన్ని వరదల నుంచి కాపాడగలిగామని రంగనాథ్ తెలిపారు. చెరువులు, వాటిని అనుసంధానించే నాలాలను కాపాడుకోకపోతే నగరాలు నీట మునగడం ఖాయమని హెచ్చరించారు. ప్యాట్నీ నాలాను విస్తరించి, పూడిక తొలగించడం ద్వారా దాదాపు 7 కాలనీలకు వరద ముప్పు తప్పించామని గుర్తుచేశారు. ఒకప్పుడు ఆక్రమణలతో ఆనవాళ్లు కోల్పోయిన బతుకమ్మ కుంటను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని, త్వరలోనే మరో 5 చెరువులను పూర్తిస్థాయిలో అభివ ృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (%చీ=ూజ%) నివేదిక ప్రకారం నగరంలో ఇప్పటికే 61 శాతం చెరువులు కనుమరుగయ్యాయని, మిగిలిన 39 శాతాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GSTIN 37AMRPM5719R1ZX EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id:nandipatrika@gmail.com